కారు గుర్తు కే ఓటేద్దాం
జై తెలంగాణ! జై జై తెలంగాణ!

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com
గురువారం | 9 నవంబర్ 2023 | హైదరాబాద్
సంపుటి 17 | సంచిక 19
| పేజీలు 10+12 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

కారు గుర్తు కే ఓటేద్దాం
జై తెలంగాణ! జై జై తెలంగాణ!

తెలంగాణకు హరిత హారం | రైతుబంధు | రైతు బీమా | మిషన్ కాకతీయ
ధాన్యం కొనుగోలు | పంట రుణ మాఫీ | ఆసరా పెన్షన్లు | దళిత బంధు | డబుల్ బెడ్రూం ఇండ్లు | అమ్మ ఒడి | భరోసా కేంద్రాలు
ఆరు కిలోల సన్న బియ్యం | గొర్రెల పంపిణీ పథకం | చేప పిల్లల పంపిణీ | కేసీఆర్ న్యూట్రిషన్ కిట్లు | నేతన్న బీమా
బంజారా భవన్ | షీ టీమ్స్ | అన్నపూర్ణ కాంటీన్లు (రూ. 5 భోజనం) | కల్యాణ లక్ష్మి / షాదీ ముబారక్ | బతుకమ్మ చీరలు, రంజాన్ & క్రిస్మస్ కానుకలు
ఆదివాసీ భవన్ | వైకుంఠధామాలు | కంటి వెలుగు | బస్తీ దవాఖానలు | పల్లె దవాఖానలు | ఆరోగ్య లక్ష్మి
కేసీఆర్ కిట్లు | 36 ఎస్ఆర్డిపి ప్రాజెక్టులు | ప్రతి జిల్లాకు 1 ప్రభుత్వ మెడికల్ కాలేజీ | ధరణి | హైదరాబాద్ మెట్రో రైల్
మేడారం జాతర, బతుకమ్మ, బోనాలు - రాష్ట్ర పండుగలుగా గుర్తింపు | టీఎస్ఐపాస్ | మన ఊరు – మన బడి | రెసిడెన్షియల్ పాఠశాలలు
ముఖ్యమంత్రి అల్పాహార పథకం | తెలంగాణ విదేశీవిద్య స్కాలర్‌షిప్‌లు | పట్టణ ప్రగతి | పల్లె ప్రగతి | టీఎస్‌బీపాస్
పోడు భూములకు పట్టాలు | ఎస్టీ రిజర్వేషన్లు 10%కి పెంపు | గ్రామపంచాయతీలుగా తండాలు | టీ - ప్రైడ్
24x7 కరెంటు | అర్బన్ ఫారెస్ట్ పార్కులు | పాలమూరు రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్
కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ | తెలంగాణ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్
సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం | డా. బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం
మిషన్ భగీరథ | టీ - సాట్ | 34 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు | తెలంగాణ డయాగ్నొస్టిక్స్
125 అడుగుల అంబేద్కర్ విగ్రహం | మాతా శిశు ఆసుపత్రులు | ఎస్ఎన్‌డిపి
ప్రపంచ వ్యాక్సిన్ రాజధాని | సమీకృత వెజ్ మరియు నాన్ వెజ్ మార్కెట్లు
చేనేత మిత్ర | యాదాద్రి ఆలయ పునర్నిర్మాణం
దేశంలోనే అత్యుత్తమ పారిశ్రామిక విధానం | టీ హబ్ | టీ ఫైబర్
అమరవీరుల స్థూపం | ద్వితీయ శ్రేణి నగరాల్లో ఐటీ టవర్లు
హైదరాబాద్ ఫార్మా సిటీ | టీఎస్ఐసి | టీ వర్క్స్ | ఎస్‌టిపి లు
కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ | వీ హబ్ | రిచ్



తొమ్మిదేండ్లు ప్రగతిపథంలో ముందుకు నడిచినం..
వెనకడుగు వేయకుండా ఇప్పుడూ ముందుకే నడుద్దాం..
అభివృద్ధి, సంక్షేమ పాలన కొనసాగిద్దాం.

## నిజమైన సంక్షేమం కొరకు ఈ కృషిని కొనసాగనిద్దాం.

మెడికల్ డివైసెస్ పార్క్ | టాస్క్ | ఇమేజ్ టవర్ | పోలీస్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్
యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ | సీడ్ పార్క్, బండ మైలారం | హైదరాబాద్ - ఏఐపిహెచ్ వరల్డ్ గ్రీన్ సిటీ - 2022
భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్ | అపారెల్ పార్క్, సిరిసిల్ల | మెగా ఫుడ్ పార్క్, బుగ్గపాడు | భారతదేశపు టెక్నాలజీ, ఆవిష్కరణల రాజధాని | లాజిస్టిక్స్ పార్క్, బాటసింగారం
మడికొండ టెక్స్‌టైల్ పార్క్, వరంగల్ | ఫుడ్ ప్రాసెసింగ్ పార్క్స్ | ఏరోస్పేస్ పార్క్, ఆదిభట్ల | రైస్ బౌల్ ఆఫ్ ఇండియా | పచ్చదనం పెంపులో దేశంలోనే నెంబర్ 1
హైదరాబాద్ - ట్రీ సిటీ ఆఫ్ ది వరల్డ్ (ఆర్బర్ డే ఫౌండేషన్) | గ్రీన్ ఇండస్ట్రియల్ పార్క్, దండు మల్కాపూర్ | అత్యధిక తలసరి విద్యుత్ వినియోగం ఉన్న రాష్ట్రం
అత్యధిక GSDP వృద్ధి రేటు కలిగిన రాష్ట్రం | అత్యధిక తలసరి ఆదాయం కలిగిన రాష్ట్రం | ఐదు తెలంగాణ నిర్మాణాలకు గ్రీన్ ఆపిల్ అవార్డులు | EoDBలో 3వ స్థానంలో తెలంగాణ
టాయ్స్ పార్క్ | దేశ GDPకి అత్యధిక తలసరి సహకారం | దేశంలోనే 2వ అతిపెద్ద పునరుత్పాదక ఇంధన ఉత్పత్తిదారు
హైదరాబాద్ - దేశంలోనే అత్యంత నివాసయోగ్యమైన నగరం - మెర్సర్ సంస్థచే వరుసగా 5 సార్లు ఎంపిక
లైఫ్ సైన్సెస్ హబ్ ఆఫ్ ఇండియా | 100% ODF గ్రామాలు | భారతదేశంలో అత్యుత్తమ గ్రామీణ అభివృద్ధి నమూనా

## కారు గుర్తు కే ఓటెయ్యండి






# బాబు మాటలు ప్రజలు నమ్మే స్థితిలో లేరు

కాకినాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : చంద్రబాబు అవినీతి కేంద్ర సంస్థలే బయటపెట్టాయని మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే కురసాల కన్నబాబు మండిపడ్డారు. స్కీంల పేరుతో చంద్రబాబు అంతా దోచేశారని, ఆయన్ను కక్షపూరితంగా అరెస్ట్ చేయలేదని చెప్పారు. పక్కా ఆధారాలతోనే చంద్రబాబు జైలుకు వెళ్లారని పేర్కొన్నారు. బాబు మాటలు ప్రజలు నమ్మే స్థితిలో లేరని తెలిపారు. ఏపీ శ్రీలకంలా మారుతుందంటూ చంద్రబాబు తప్పుడు ప్రచారం చేశారు. చెప్పాడంటే చేస్తాడంతే అనే నమ్మకాన్ని సీఎం జగన్ నిలబెట్టుకున్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాలను సిఎం జగన్ కలుపుకుని వెళ్తున్నారు. గురువారం నుంచి ఆంధ్రప్రదేశ్‌కు జగన్ ఎందుకు కావాలి ప్రారంభమవుతుంది. చంద్రబాబు కోసం అబద్దాలు చెప్పి ఎల్లో మీడియా ప్రజల్ని భ్రమల్లోకి తీసుకువెళ్లాయి. ఆ భ్రమల్లో నుంచి ప్రజలు బయటకు వచ్చారు. జగనే ఎందుకు కావాలి అని చెప్పకపోతే అబద్దాల చంద్రబాబు నిజమని ప్రజలు నమ్ముతారు. చంద్రబాబును అరెస్ట్ చేస్తే భూకంపం వస్తుందని టీడీపీ బిల్డప్ ఇచ్చింది. బాబు అరెస్ట్ అయితే చిన్న ప్రకంపనం కూడా రాలేదే. చంద్రబాబుకే గ్యారంటీ లేదు, వచ్చి ఆయన ఎవరికి గ్యారంటీ ఇస్తారు. గవర్నర్‌కు కూడా అబద్దాలు చెబుతున్నారు. ఈఎస్ఐ స్కామ్‌లో వందల కోట్లు లాగేసినా అరెస్ట్ చేయ్యకుడదా?. తాగుబోతులకు మంచి బ్రాండ్‌లు దొరకడం లేదని టీడీపీ భాధపడుతుంది.

# 28 వరకు చంద్రబాబును అరెస్ట్ చేయం

- ఇసుక కేసులో ఏ2గా చంద్రబాబు
- ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేసిన చంద్రబాబు
- తదుపరి విచారణ 22 వరకు వాయిదా వేసిన హైకోర్టు



అమరావతి, సూర్య ప్రత్యేక ప్రతినిధి : ఇసుక కేసులో టీడీపీ అధినేత చంద్రబాబు పెట్టుకున్న ముందస్తు బెయిల్ పిటిషన్ పై ఏపీ హైకోర్టులో విచారణ జరిగింది. ఈ కేసులో చంద్రబాబును ఈ నెల 28వ తేదీ వరకు అరెస్ట్ చేయబోమని హైకోర్టుకు ప్రభుత్వం తెలిపింది. సీఐడీ తరవు న్యాయవాదుల స్టేట్మెంట్ ను రికార్డు చేసిన ధర్మాసనం తదుపరి విచారణను ఈ నెల 22కి వాయిదా వేసింది. ఆరోగ్య కారణాల వల్ల ఈ నెల 28వ తేదీ వరకు హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసిన సంగతి తెలిసిందే. ఇసుక కేసులో చంద్రబాబును ఏ2గా సీఐడీ పేర్కొంది. ఉచిత ఇసుక విధానం వల్ల రాష్ట్ర ఖజానాకు నష్టం వాటిల్లిందనే ఆరోపణతో సీఐడీ నమోదు చేసిన కేసులో ముందస్తు బెయిల్ కోరుతూ టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. తదుపరి విచారణను ఈ నెల 22కి వాయిదా వేసిన ఉన్నత న్యాయస్థానం కౌంటర్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. రాజకీయ కార్యకలాపాలకు తనను దూరంగా ఉంచాలని, న్యాయవిచారణ ప్రక్రియలో మునిగిపోయేలా చేయాలని, వేధించాలన్న ఏకైక ఉద్దేశంతో ఈ కేసు నమోదు చేశారని పిటిషన్‌లో చంద్రబాబు పేర్కొన్నారు. వైసీపీ పాలనలో ఇసుక అక్రమాలు, అవినీతిపై నేను, ఇతర ప్రతిపక్ష నేతలు గళమెత్తుతున్నాం. మా నోళ్లు మూయించాలనే కేసు పెట్టారు. మేం ప్రభుత్వ అక్రమాలపై గొంతెత్తుతున్న అంశాలను ముడిపెట్టి మాపైనే తప్పుడు కేసులు నమోదు చేశారు. ప్రభుత్వం ప్రతీకారానికి పాల్పడుతోందని పిటిషన్‌లో పేర్కొన్నారు.

# దిశ యాప్ పేరుతో ఏదో దందా నడుస్తోంది

- బలవంతంగా డౌన్‌లోడ్ చేయించడంపై సందేహాలు
- రాష్ట్రానికి వచ్చిన సైనికుడి ప్రాణాలకు రక్షణ లేని పరిస్థితి
- సైనికుడిపై పోలీసుల దాడి ఘటన వీడియో షేర్ చేసిన టీడీపీ నేత



గుంటూరు, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ లో దిశ యాప్ పేరుతో ఏదో దందా నడుస్తోందని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేశ్ సందేహం వ్యక్తం చేశారు. పురుషుల మొబైల్స్ లో ఆ యాప్ ను బలవంతంగా డౌన్ లోడ్ చేయించడం అనుమానాలకు తావిస్తోందని చెప్పారు. జగనాసుర పాలనలో రాష్ట్రంలో మహిళలపై అఘాయిత్యాలు జరుగుతూనే ఉన్నాయని అన్నారు. ప్రభుత్వం తెచ్చిన దిశ చట్టానికే దిక్కూ మొక్కు లేదు.. మహిళల భద్రత కోసమని తెచ్చిన దిశ యాప్ ను బలవంతంగా డౌన్ లోడ్ చేయించడమేంటని ప్రశ్నించారు.

దిశ యాప్ డౌన్ లోడ్ విషయంలో సైనికుడిపై పోలీసులు దాడి చేసిన ఘటనపై లోకేశ్ స్పందించారు. దేశ రక్షణ కోసం సరిహద్దుల్లో ప్రాణాలను పణంగా పెట్టే సైనికుడు రాష్ట్రానికి వస్తే ఆయన ప్రాణానికే రక్షణ లేకుండా పోయిందని తీవ్రంగా మండిపడ్డారు. యాప్ ను బలవంతంగా డౌన్ లోడ్ చేయించడమేంటని ప్రశ్నించినందుకు అనకాపల్లి జిల్లా రేగుపాలేనికి చెందిన సైనికుడు సయ్యద్ అలీముల్లాపై దాడి జరిగిందన్నారు. పోలీసులే గుండాల్లాగా సయ్యద్ పై దాడి చేశారని లోకేశ్ విమర్శించారు.

### కొంతమంది పోలీసులు మూల్యం చెల్లించుకోక తప్పదు

తప్పుడు కేసులు బనాయించడంలో కొంతమంది పోలీసులు గిన్నిస్ బుక్‌లో స్థానం కోసం పోటీ పడుతున్నట్లుగా కనిపిస్తోందని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ విమర్శించారు. పల్నాడు జిల్లా నరసరావుపేట నియోజకవర్గం రొంపిచర్లకు చెందిన తెలుగు యువత ప్రధాన కార్యదర్శి గంగిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డిని సోషల్ మీడియాలో పోస్టుల కేసు విచారణకంటూ తీసుకెళ్లి అక్రమ మద్యం కేసులో ఇరికించారని ఆరోపించారు. గత నాలుగున్నరేళ్లుగా టీడీపీ కార్యకర్తలు, నాయకులపై రాష్ట్రవ్యాప్తంగా 60వేల తప్పుడు కేసులు బనాయించారని లోకేశ్ మండిపడ్డారు. సైకో సీఎం కళ్లలో ఆనందం కోసం న్యాయదేవత కళ్లకు గంతలుకట్టి టీడీపీ కేడర్‌ను ఇబ్బందుల పాల్జేస్తున్న కొంతమంది పోలీసులు త్వరలో మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. గంగిరెడ్డి శ్రీనివాసరెడ్డికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని లోకేశ్ హామీ ఇచ్చారు.

# ప్రతిపక్ష నేతలపై అనుచిత పోస్టులు పెట్టినా చర్యలు తప్పవు




వెలగపూడి, సూర్య బ్యూరో ప్రతినిధి : సోషల్ మీడియాలో అనుచిత పోస్టుల వ్యవహారాన్నిసీఐడీ తీవ్రంగా పరిగణిస్తోంది. ఈ క్రమంలో ఎవరి మీద పోస్టులు చేసినా వదలబోమని తాజాగా హెచ్చరించింది. సోషల్ మీడియాలో అనుచిత పోస్టుల అంశంపై దృష్టి సారించామని, నిబంధనల్ని ఎవరు ఉల్లంఘించినా చర్యలు తప్పవని ఏపీ సీఐడీ చీఫ్ సంజయ్ హెచ్చరించారు. సీఎంపై, వారి కుటుంబసభ్యులపైనా అనుచిత పోస్టులు పెడుతున్నారు. మారుపేర్లతో పెడితే ఎవరికీ తెలీదని అనుకోవడం పొరపాటు. ఫేక్ అకౌంట్స్‌ను పట్టుకోలేమని అనుకోవడం సరికాదు. ఫేక్ అకౌంట్స్‌ను నడిపే వారిని పట్టుకుని చర్యలు తీసుకుంటాం. ఇలాంటి వారిని ప్రోత్సహించే వారిపైనా కఠిన చర్యలుంటాయి. హైకోర్టు జడ్జిలపైనా అనుచిత పోస్టులు పెడుతున్నారు. ఇటీవల మహిళా జడ్జిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన అంశంపైనా దృష్టిపెట్టామని ఏపీ సీఐడీ చీఫ్ సంజయ్ పేర్కొన్నారు.

బుధవారం ఏపీ సీఐడీ చీఫ్ సంజయ్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఈ మధ్య కాలంలో మంత్రులపైనా అనుచిత పోస్టులు పెడుతున్నారు. మహిళా నేతలపైనా అసభ్యకరంగా పోస్టులు పెడుతున్నారు. ఇలాంటి అనుచిత పోస్టులు పెట్టినవారిపై కచ్చితంగా చర్యలుంటాయి.

అలాగే ప్రతిపక్ష నేతలపైనా సోషల్ మీడియాలో పెడుతున్న పోస్టులను పరిశీలిస్తున్నాం. ఎవరి మీద అయినా సరే సోషల్ మీడియాలో అనుచిత పోస్టులు చేస్తే చూస్తూ ఊరుకోం. కఠిన చర్యలు మాత్రం తప్పవని స్పష్టం చేశారు.

# రూ.10 కోట్లతో 'పామిడి' నీటి పథకంతో 17 గ్రామాలకు తాగునీరు

- ప్యాపిలిలో పర్యటించిన ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్
- ప్యాపిలీ నుంచి హైదరాబాద్, నంద్యాలకు బస్ సర్వీస్‌లు ప్రారంభించిన మంత్రి బుగ్గన
- రూ. 30 లక్షలతో నిర్మిస్తున్న షాదిఖానా పనుల పురోగతి పరిశీలన
- ఇందిరా గాంధీ విశ్రాంతి తీసుకున్న అతిథి గృహానికి పున:వైభవం తెస్తున్నాం
- ఎస్.రంగాపురంలో బాలరంగయ్య అనే వైఎస్ఆర్సీపీ కార్యకర్తకు మంత్రి బుగ్గన పరామర్శ
- మంత్రి బుగ్గన సమక్షంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరిన 200 జలదుర్గం కుటుంబాలు



నంద్యాల జిల్లా, సూర్య బ్యూరో ప్రతినిధి : ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ప్యాపిలి మండలంలో పర్యటించారు. తొలుత ఎస్.రంగాపురం గ్రామానికి చెందిన బాలరంగయ్య అనే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తను మంత్రి బుగ్గన పరామర్శించారు. సయాటిక సమస్యతో ఇబ్బందిపడుతున్న బాలరంగయ్యకు మంత్రి బుగ్గన ధైర్యం చెప్పారు. ఎన్నాళ్లుగానో ఇబ్బందిపడుతున్న ప్యాపిలి వాసులకు హైదరాబాద్ కు బస్ సౌకర్యం కల్పిస్తూ బుధవారం కొత్త బస్ సర్వీస్ కు మంత్రి బుగ్గన పచ్చజెండా ఊపారు. ప్యాపిలి నుంచి హైదరాబాద్, నంద్యాలకు ప్రారంభమైన బస్ సేవలను మంత్రి బుగ్గన రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ప్యాపిలి పట్టణంలోని బస్ స్టాండ్ నిర్మాణ పనులను ఆర్థిక మంత్రి పరిశీలించారు. గతంలో కన్నా మెరుగుపడిన బస్ స్టేషన్ కు తుది మెరుగులు దిద్దాలని అధికారులను ఆదేశించారు. బస్ సర్వీసుల ప్రారంభోత్సవం సందర్భంగా బస్ స్టాండ్ నుంచి పట్టణంలో ఉన్న షాదిఖానా వరకు ప్రయాణం చేశారు. బస్ లో కూర్చుని ప్రయాణీకులు, ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. అనంతరం రూ.30 లక్షలతో ఆదునికీకరిస్తున్న షాదిఖానా పనులను పరిశీలించారు. తుది దశకు చేరిన షాదిఖానాలో మరుగుదొడ్లు సహా పలు మౌలిక సదుపాయాల పనులను కూడా పూర్తి చేయాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు. అనంతరం ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ చేరుకుని అక్కడ జరుగుతున్న పురోగతి పనులను ఆర్థిక మంత్రి పరిశీలించారు. మరుగుదొడ్లు, గెస్ట్ హౌస్ కు ఒక వైపు ఉన్న గేటు మార్చాలని ఆదేశించారు. పార్కులు, పచ్చని చెట్లు, చిన్నారులకు ఆడుకునే వసతులు, ఇందిరాగాంధీ కాలంలో బస చేసినట్లు చెప్పుకునే అతిథి గృహాన్ని అత్యాధునిక వసతులతో తీర్చిదిద్దుతున్నట్లు మంత్రి పేర్కొన్నారు. అనంతరం మంత్రి బుగ్గన సమక్షంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో జలదుర్గానికి చెందిన 200 కుటుంబాలు చేరాయి. ఒక్కొక్కరికి కండువా కప్పి మంత్రి బుగ్గన ఆహ్వానించారు. అనంతరం డోన్ లోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో రూ.లక్ష విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్ ను మహబూబ్ బాష మంత్రి బుగ్గన చేతుల మీదుగా అందుకున్నారు. లివర్ సంబంధిత అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి సహాయనిధి అందించిన మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. చివరిగా ప్యాపిలి ప్రజలతో మంత్రి బుగ్గన రాజేందన్రాథ్ మాట్లాడారు. రూ.253 కోట్లతో 77 చెరువులకు నీరు నింపే కార్యక్రమంలో భాగంగా కిలోమీటర్ల దూరం సాగునీటిని పైప్ లైన్ ద్వారా తీసుకువచ్చి అందిస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. ఇది చాలా ప్రత్యేకమైన ప్రాజెక్టుగా మంత్రి తెలిపారు. పీవీ నరసింహారావు ప్రధానిగా ఉన్న కాలంలో 'పామిడి నీటి పథకం' పేరుతో 14 గ్రామాలకు తాగునీరందించే ప్రాజెక్టును తిరిగి చేపట్టినట్లు మంత్రి బుగ్గన పేర్కొన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన నాటికి 2 గ్రామాలకే అప్పుడప్పుడు నీరిచ్చే దశకు దిగజారిన పరిస్థితిని రూ.10 కోట్లు ఖర్చు పెట్టి పున:వైభవంలోకి తీసుకువచ్చినట్లు ఆయన స్పష్టం చేశారు. ప్రాజెక్టు ఉద్దేశం కన్నా మరో 3 గ్రామాలు అధికంగా ప్యాపిలిలో 17 గ్రామాలకు తాగునీరిస్తున్నట్లు మంత్రి వివరించారు. ప్యాపిలిలో డబుల్ రోడ్లు, పల్లెపల్లెకు రహదారులు, బస్ స్టాండ్, బస్ సేవల పెంపు అభివృద్ధి ఏనాడైనా ఊహించారా అని ప్రజలను ప్రశ్నించారు. తాగునీటి కోసం ప్యాపిలిలో ఉన్న ఇబ్బందులను మారుమూల గ్రామాల్లో కూడా పరిష్కరించి రూ.350 కోట్ల వాటర్ గ్రిడ్ ప్రాజెక్ట్ ద్వారా ఇంటింటికి తాగునీరివ్వనున్న మంత్రి పునరుద్ఘాటించారు. రూ.వేల కోట్లతో ప్రజలకు శాశ్వతంగా ఉపయోగపడే ప్రాజెక్టులను తీసుకువచ్చి, పూర్తి చేస్తున్నా ప్రతిపక్షాలు అవగాహనరాహిత్యంతో మాట్లాడుతున్నాయని మంత్రి అన్నారు. పెళ్లైన నెలకే పిల్లలు కావాలన్న చందంగా కరవుపై ప్రతిపక్షాల వైఖరి ఉందని మంత్రి పేర్కొన్నారు. పరిస్థితులను విడతలవారీగా పరిశీలించి అధ్యయనం చేసి కరవును ప్రకటిస్తారన్న విషయం విపక్షాలకు తెలియదా అని ప్రశ్నించారు. రాజకీయాల్లో హుందాతనం, బాధ్యత, మాటమీద నిలబడే వ్యక్తిత్వం లేని వ్యక్తి టీడీపీ డోన్ ఇన్ ఛార్జ్ సుబ్బారెడ్డి అన్నారు. డోన్ నియోజకవర్గ ప్రజలకు సెంటున్నర స్థలంలో ఇళ్ల పట్టాలిస్తానని ఇంటింటికి తిరుగుతున్న విధానమే అందుకు నిదర్శనమన్నారు. ప్రజలను అమాయకులను చేసి తర్వాత నిలువునా ముంచాలనుకునే ఆచరణ సాధ్యం కాని హామీలు ప్రకటిస్తున్నారని అన్నారు. గెలిచినప్పుడు చూద్దాంలే అనే ధోరణితో ఇలా హామీలు ఇచ్చి మోసం చేయకపోతే టీడీపీ సీటు కూడా దక్కదనే ధర్మవరం సుబ్బారెడ్డి ఇలా వింత హామీలు ఇస్తున్నారని మండిపడ్డారు. ప్యాపిలి పట్టణానికే 7వేల మంది పేదలకు ప్లాట్లు ఇవ్వాలంటే 175 ఎకరాలు కావాలన్నారు. ప్యాపిలి చుట్టుపక్కల ఎకరానికి రూ.50 లక్షల చొప్పున రూ.87.5 కోట్లు పెట్టి టీడీపీ డోన్ ఇన్ఛార్జ్ సుబ్బారెడ్డి ఇళ్ల పట్టాలిస్తారా? టీడీపీ అధినేత చంద్రబాబు ఇస్తారా? ప్రజలకు జవాబు చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మీట్ కార్పొరేషన్ ఛైర్మన్ శ్రీరాములు, జెడ్పీటీసీ బోరెడ్డి శ్రీరామ్ రెడ్డి, మార్కెట్ యార్డు ఛైర్మన్ రాజనారాయణ మూర్తి, మండల వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ మెట్టు వెంకటేశ్వరెడ్డి, ఏపీఐఐసీ డైరెక్టర్ బోరెడ్డి పుల్లారెడ్డి, ప్యాపిలి, జలదుర్గం ప్రజలు పాల్గొన్నారు.



# జగన్‌కు తెలంగాణ హైకోర్టు నోటీసులు ఇవ్వడం శుభ పరిణామం



న్యూఢిల్లీ, సూర్య ప్రత్యేక ప్రతినిధి : టీడీపీ ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు పనితీరు అద్భుతమని, నిరంతరం ప్రజల కోసం పనిచేస్తున్నారని వైసీపీ ఎంపీ రఘురామకృష్ణరాజు అన్నారు. పాలకొల్లులో టిడ్కో ఇళ్లు ప్రజలకు ఇచ్చినట్టే ఇచ్చి వాటిపై ప్రభుత్వం లోన్ తీసుకుందన్నారు. ఈ విషయాన్ని నిమ్మల రామానాయుడు బయట పెట్టారని చెప్పారు. ఇదో పెద్ద స్కాం అని రఘురామ అన్నారు. భవిష్యత్‌లో ఏపీలో ఉన్న అందరి ఆస్తులను బ్యాంకుల్లో సీఎం జగన్ తాకట్టు పెట్టే అవకాశం ఉందన్నారు. రాష్ట్రంలో ఆర్థిక కుంభకోణాలపై కోర్టులో పిటిషన్ దాఖలు చేశాను. వేరే ధర్మాసనం ముందు త్వరలో పిటిషన్ విచారణకు రానుంది. వాలంటీర్లను అడ్డుపెట్టుకొని అన్ని కార్యక్రమాలు చేస్తున్నారు. జగన్ అక్రమాస్తులపై త్వరగా విచారణ జరపాలని మాజీ ఎంపీ హరిరామ జోగయ్య పిటిషన్ వేయడం, జగన్‌కి తెలంగాణ హైకోర్టు నోటీసులు ఇవ్వడం శుభ పరిణామం. సీఐడీ చీఫ్ సంజయ్, ఏఏజీ పొన్నవోలు సుధాకర్ రెడ్డి దేశమంతా తిరిగి ప్రెస్‌మీట్లు పెట్టవచ్చా? టీడీపీ అధినేత చంద్రబాబు మాత్రం కేసుపై మాట్లాడొద్దు అంటారా? ఢిల్లీలోని ఒక హోటల్‌లో సీఐడీ అధికారి సంజయ్, ఏఏజీ సుధాకర్ రెడ్డి పెట్టిన ప్రెస్‌మీట్‌కి ఎవరు డబ్బులు కట్టారు?బిల్లులు ఎలా చెల్లించారని రఘురామ ప్రశ్నించారు.

# ఐఐఐటీడీఎం ఏర్పాటుకు రాష్ట్ర సహకారం నిల్



కర్నూలు, సూర్య బ్యూరో ప్రతినిధి : రాష్ట్ర విభజన తర్వాత కర్నూలు శివారులో జగన్నాథ గట్టుపై ఐఐఐటీడీఎమ్ ఏర్పాటును కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని ఏపీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ ఐఐఐటీడీఎమ్‌లో రూ.300 కోట్లకు పైగా అభివృద్ధి పనులపై సమీక్షించినట్లు తెలిపారు. రాష్ట ప్రభుత్వం ఐఐఐటీడీఎమ్ నిర్మాణం, వసతి కల్పనకు సహకరించడం లేదని విమర్శించారు. ఇంత వరకూ కాంపౌండ్ వాల్, విద్యుత్ సౌకర్యం, అప్రోచ్ రోడ్డు, నీటి సదుపాయాలు రాష్ట్ర ప్రభుత్వం కల్పించకపోవడం విచారకరమని దగ్గుబాటి పురందేశ్వరి పేర్కొన్నారు.

# ఎన్నికల హామీల్లో ఉచితాలకు నేను వ్యతిరేకం



న్యూఢిల్లీ, సూర్య ప్రధాన ప్రతినిధి : ఎన్నికల హామీల్లో ఉచితాలకు తాను పూర్తి వ్యతిరేకమని మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ ఎన్నికలకు ఆరు నెలల ముందు ఆర్థిక పరిస్థితులు, భవిష్యత్‌లో ఇచ్చిన హామీలకు అనుగుణంగా ఆర్థిక వనరులు ఉంటాయా అని అంచనా వేయకుండా హామీలు ఇస్తుంటారని విమర్శించారు. పేదలకు ఉచిత ఆహార ధాన్యాలను పొడిగిస్తూ మోడీ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు తెలిపారు. ఎందుకంటే దేశంలో పేద, మధ్యతరగతి, మధ్యతరగతికి దిగువన అనేక మంది ప్రజలు ఉన్నారని మాజీ ఉపరాష్ట్రపతి అన్నారు.

**ఢిల్లీ కాలుష్యం జాతీయ సమస్య :** దేశ రాజధాని ఢిల్లీలో కాలుష్యంపై మాట్లాడుతూ ఢిల్లీ కాలుష్యం జాతీయ సమస్య అని చెప్పుకొచ్చారు. కాలుష్యం వల్ల ప్రజల ఆరోగ్యం పాడవుతోందన్నారు. కాలుష్య నియంత్రణ అనేది ఢిల్లీ ప్రభుత్వానిదే కాదు కేంద్రం, పక్క రాష్ట్ర ప్రభుత్వ బాధ్యత కూడా అని అన్నారు. ఢిల్లీలో దేశవ్యాప్తంగా ఉన్న అన్ని రాష్ట్రాల ప్రజలు జీవిస్తున్నారని తెలిపారు. రాష్ట్రాలతో సమన్వయం చేసుకుంటూ కేంద్ర ప్రభుత్వం కాలుష్య నియంత్రణకి చర్యలు తీసుకోవాలని కోరారు. ఇది చాలా కీలక సమయమని, మాజీ ఉపరాష్ట్రపతిగా ప్రజా జీవితంలో ఉన్న సమస్యలను పరిశీలిస్తున్నట్లు వెంకయ్యనాయుడు పేర్కొన్నారు.

# రోజా ఎలా అవినీతికి పాల్పడిందో డేటా మొత్తం ఉంది

చిత్తూరు, సూర్య బ్యూరో ప్రతినిధి : ఏపీ సీఎం జగన్ కళ్ళల్లో ఆనందం చూసేందుకు ప్రతిపక్ష నాయకులను వ్యక్తిగతంగా విమర్శలకు టార్గెట్ చేస్తున్నారని ఏపీ బీజేపీ అధికార ప్రతినిధి భాను ప్రకాష్ రెడ్డి తెలిపారు. విజయ్ సాయి రెడ్డి, రోజా పురందేశ్వరి పై చేసిన వ్యక్తిగత విమర్శలకు బహిరంగ క్షమాపణ చెప్పాలన్నారు. పురందేశ్వరి సంధిస్తున్న ప్రశ్నలకు జగన్‌కు, ఆ పార్టీ నేతలకు వెన్నులో వణుకు పుడుతోందన్నారు. భయంతో బ్యాలెన్స్ తప్పి నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారని భానుప్రకాష్ రెడ్డి పేర్కొన్నారు. ఈ నాలుగేళ్ల కాలంలో మంత్రి రోజా ఏవిధంగా అవినీతికి పాల్పడింది?. ఎన్ని కోట్లు సంపాదించి ఎక్కడెక్కడ దాచుకున్నారనే డేటా మొత్తం సీఎం జగన్మోహన్ రెడ్డి వద్ద, బీజేపీ వద్ద ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లో ఆమెకు టికెట్ వచ్చే ప్రసక్తే లేదని భానుప్రకాష్ రెడ్డి తెలిపారు. వచ్చినా గెలిచే పరిస్థితి లేదన్నారు. కచ్చితంగా ప్రభుత్వం మారబోతోందన్నారు. వైసీపీ అవినీతి అంతా కక్కి కక్కించడం ఖాయమన్నారు. దొంగ ఓట్లు కరెన్సీ నోట్లతో గెలవాలని వైసీపీ ప్రభుత్వం యోచిస్తోందన్నారు. ఓటుకు లక్ష రూపాయలు ఇచ్చిన వైసీపీ ప్రభుత్వం వచ్చే అవకాశమే లేదన్నారు.

# దోపిడీ చేస్తూ నీతులు చెబుతున్నారు



విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : వైసీపీ నాయకులు దోపిడీ చేస్తూ నీతులు చెబుతున్నారని బీజేపీ అధికార ప్రతినిధి సాధినేని యామినీశర్మ విమర్శించారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ విజయసాయిరెడ్డి గురివింద గింజ మాటలు మానుకోవాలని హితవుపలికారు. బీజేపీ అధ్యక్షురాలి గురించి మాట్లాడటానికి సిగ్గుండాలని మండిపడ్డారు. వైసీపీ నాయకులంటే డైవర్షన్ పాలిటిక్స్‌కు పెట్టింది పేరన్నారు. జగన్మోహన్ రెడ్డి అవినీతిని ప్రశ్నిస్తే బీజేపీ అధ్యక్షురాలిపై విమర్శలు చేస్తారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కల్తీ మద్యంతో పేదలు చనిపోయింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. మైనింగ్, ఇసుక ద్వారా కోట్లు దోచుకున్నది నిజం కాదా అని నిలదీశారు. కేంద్రం నిధులు ఇస్తే ఆ పథకాలకు తమ పేర్లు పెట్టుకున్నారని.. చెత్త నుంచి మరుగుదొడ్ల వరకు పన్నులు వసూళ్లు చేస్తున్నారని విమర్శించారు. విద్యుత్ బిల్లులతో పేద, మధ్య తరగతి ప్రజలు అల్లాడుతున్నారని తెలిపారు.

మా అధ్యక్షురాలిపై వ్యక్తిగత విమర్శలు చేస్తారా : మీ చేతకాని పాలనతో దేశంలోనే రాష్ట్రం పేరు చెడగొట్టారు. ఎన్నికలలో ఓట్ల కోసం నోటికొచ్చిన హామీలు ఇచ్చారు. మీ మాటలు నమ్మి ప్రజలు ఓట్లు వేసి గెలిపించారు. నాలుగున్నరేళ్లల్లో అభివృద్ధి ఎంత చేశారో చెప్పే ధైర్యం ఉందా. మీ అవినీతి గురించి పెద్ద చిట్టా చెబుతున్నాం. చర్చకు రండి. సమాధానం చెప్పలేక మా అధ్యక్షురాలి పై వ్యక్తిగత విమర్శలు చేస్తారా. విజయసాయి రెడ్డి, మంత్రులకు బుర్ర ఉండే మాట్లాడుతున్నారా. జగన్మోహన్ రెడ్డి వారితో మాట్లాడిస్తున్నారా. విజయసాయి రెడ్డి ఎవరో తెలియక ముందే పురంధరేశ్వరి ఎంపీ అయ్యారు. తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకుని కోట్లు దోచుకున్న చరిత్ర జగన్ ది, ఎన్టీఆర్ సీఎంగా ఉన్నా ఒక్క అవినీతి మచ్చ మా నాయకురాలి మీద లేదు. బీజేపీ అడిగిన వాటికి సమాధానం చెప్పే దమ్ము ఉందా. పైగా బెదిరించేలా మా మహిళా నేతపై వ్యాఖ్యలు చేస్తారా. మీకు చిత్తశుద్ధి ఉంటే అవినీతి చేయలేదని చెప్పండి. మీ నిజాయితీ నిరూపించుకునే ధైర్యం ఉందా. ఇంకోసారి నోరు పారేసుకుంటే మా మహిళలమే విజయసాయి రెడ్డికి తగిన బుద్ధి చెబుతామని సాధినేని యామినీశర్మ హెచ్చరించారు.

విశాఖ సముద్రంలో నీటిని మిగులుస్తారో? లేదో?: విశాఖలో కొండలను కొల్లగొట్టి ఆ ప్రాంత విధ్వంసానికి పాల్పడుతోన్న వైసీపీ నేతలు మున్ముందు అక్కడి సముద్రంలో నీటిని మిగులుస్తారో లేదో? అన్న అనుమానం కలుగుతోందని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సాధినేని యామినీ శర్మ విమర్శించారు. మహిళలపై గౌరవం ఉన్నట్లు నటిస్తోన్న ముఖ్యమంత్రి మొదలు వైవైసీపీ ప్రజాప్రతినిధులు తమ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలిపై ఎందుకు వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారని మండిపడ్డారు.






visit us @ http://epaper.suryaa.com

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com








గురువారం | 9 నవంబర్ 2023 | హైదరాబాద్

సంపుటి 17 | సంచిక 19

| పేజీలు 10+12 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi


అనుగ్రహం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం - శరత్ ఋతువు, అశ్వీయుజ మాసం బహుళ ఏకాదశి ఉ.9.31, ఉత్తర రా.9.51 వర్జ్యం. లేదు
రాహుకాలం మ.1.30 నుంచి 3.00 వరకు, దుర్ముహూర్తం ఉ.9.52 నుంచి 10.37 వరకు తిరిగి మ.2.21 నుంచి 3.06 వరకు


# ప్రపంచ 3వ ఆర్థిక వ్యవస్థగా

# మన భారత్

- ప్రధానిగా నా మూడో హయాంలో సాధ్యం చేస్తా
- మధ్య ప్రదేశ్ దామోహ్ ఎన్నికల సభలో ప్రకటన
- సిగ్గులేని వ్యాఖ్యలు చేశారు.. ఇంకా ఎంత దిగజారుతారు ?
- మహిళల గురించి ఆలోచించే పద్ధతి ఇదేనా ?
- అటువంటివారిని జనం గౌరవించాలా?
- నితీశ్ కుమార్‌పై ప్రధాని మోడీ ధ్వజం
- ప్రధాని మోడీ

ప్రధానిగా తన మూడవ హయాంలో దేశాన్ని ప్రపంచంలోని మూడు అగ్రశ్రేణి ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా చేస్తానని ప్రధాని నరేంద్ర మోడీ బుధవారం ప్రకటించారు. మధ్య ప్రదేశ్ శాసనసభకు ఈ నెల 17న ఎన్నికలు జరగనున్నాయి. మధ్య ప్రదేశ్‌లోని దామోహ్ పట్టణంలో ప్రధాని మోడీ ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూ, అవినీతిపై తన పోరును కొనసాగిస్తానని స్పష్టం చేశారు. ఛత్తీస్‌గఢ్. రాజస్థాన్ రాష్ట్రాలలో కాంగ్రెస్‌కు ప్రజలు అధికారం కట్టబెట్టారని, కాని అక్కడి ముఖ్యమంత్రులు 'సట్టా 'బెట్టింగ్'కు పాల్పడుతున్నారని, నల్ల ధనానికి ఆస్కారం కలిగిస్తున్నారని మోడీ ఆరోపించారు. 2014 తరువాత దేశ ఆర్థిక వ్యవస్థ పదవ స్థానం నుంచి ఐదవ స్థానానికి పురోగమించిందని, దేశాన్ని 200 ఏళ్లకు పైగా పాలించిన యునైటెడ్ కింగ్‌డమ్ (యుకె)ను ఆ క్రమంలో వెనుకకు నెట్టిందని మోడీ తెలిపారు.

వివరాలు-6లో



'2014లో మేము అధికారంలోకి వచ్చినప్పుడు దేశ ఆర్థిక వ్యవస్థ పదవ స్థానంలో ఉన్నది. అది క్రమంగా 9, 8, 7, 6 స్థానాలకు పురోగమించింది. కాని ఎవ్వరూ ఆ విషయం గురించి మాట్లాడడం లేదు. దేశ ఆర్థిక వ్యవస్థ ఐదవ స్థానం చేరుకుని, 200 ఏళ్లకు పైగా మన దేశాన్ని పాలించిన యుకెను వెనుకకు నెట్టినప్పుడు ప్రతి ఒక్కరూ విస్మితులై. భారతదేశం వైపు చూడసాగారు'


## లాభాల్లో స్టాక్ మార్కెట్లు



7లో

- 33 పాయింట్లు పెరిగిన సెన్సెక్స్
- 36 పాయింట్లు లాభపడ్డ నిఫ్టీ
- 2 శాతం వరకు పుంజుకున్న ఏషియన్ పెయింట్స్ షేరు విలువ

## పాలస్తీనా అధ్యక్షుడు కాన్వాయ్‌పై దాడి



6లో

- అబ్బాస్ అంగరక్షకుడి మృతి
- దాడికి బాధ్యత ప్రకటించిన సన్స్ ఆఫ్ జందాల్ గ్రూప్
- డెడ్‌లైన్ ముగిసిన వెంటనే ఎటాక్ చేసిన రెబల్ గ్రూప్

## ఇండోనేషియాలో భూకంపం



6లో

- రిక్టర్ స్కేల్‌పై 6.9గా నమోదు జారీ
- కాని సునామీ హెచ్చరికలు
- ప్రాణ, ఆస్తి నష్టంపై సమాచారం లేదు

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## సీఎం జగన్‌కు తెలంగాణ

# హైకోర్టు నోటీసులు

- అక్రమాస్తుల కేసు విచారణలో జాప్యంపై హరిరామజోగయ్య పిటిషన్
- ఎన్నికల్లోగా తీర్పులు వెలువరించాలని పిటిషన్‌లో విన్నపం
- జగన్, సీబీఐ, సీబీఐ కోర్టులకు తెలంగాణ హైకోర్టు ఆదేశం




5లో

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి. కేంద్ర నేర దర్యాప్తు సంస్థ (సీబీఐ)కి తెలంగాణ హై కోర్టు నోటీసులు జారీ చేసింది. జగన్‌పై సీబీఐ నమోదు చేసిన కేసులపై మాజీ ఎంపీ హరిరామ జోగయ్య వేసిన పిల్‌పైన బుధవారం హైకోర్టులో విచారణ జరిగింది.

## 28 వరకు చంద్రబాబును

# అరెస్ట్ చేయం



2లో

- ఇసుక కేసులో ఏ2గా చంద్రబాబు
- ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేసిన చంద్రబాబు
- తదుపరి విచారణ 22 వరకు వాయిదా వేసిన హైకోర్టు

## బీఆర్ఎస్ పుట్టిందే

# తెలంగాణ కోసం

- 2004 ముందు తెలంగాణ ఇస్తామని కాంగ్రెస్ మోసం చేసింది
- ధరణితో దళారి వ్యవస్థ మటుమాయం
- త్వరలో గిరిజనులకు పోడు భూముల పట్టాలు పంపిణీ
- తెలంగాణ రాష్ట్రంలోనే ఆసిఫాబాద్ జిల్లా ఏర్పాటు
- సీఎం కేసీఆర్



5లో

## అంతా ఇంతే!




ఏపీలో బాబును అరెస్ట్ చేసినట్టు తెలంగాణలో జగన్‌ను...

## దిశ యాప్ పేరుతో ఏదో

# దందా నడుస్తోంది

- బలవంతంగా డౌన్‌లోడ్ చేయించడంపై సందేహాలు
- రాష్ట్రానికి వచ్చిన సైనికుడి ప్రాణాలకు రక్షణ లేని పరిస్థితి
- సైనికుడిపై పోలీసుల దాడి ఘటన వీడియో షేర్ చేసిన టీడీపీ నేత



2లో

ఆంధ్రప్రదేశ్‌లో దిశ యాప్ పేరుతో ఏదో దందా నడుస్తోందని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేశ్ సందేహం వ్యక్తం చేశారు.

## కీర్తి రెడ్డి మన

# బిజెపి అభ్యర్థి



- కీర్తి రెడ్డికి ఓటు వేస్తే నాకు వేసినట్టే
- నేను దుఃఖమేంటో, ఆకలేంటో అనుభవించి వచ్చాను
- మాలాంటి వారికి అధికారమిస్తే దానికి పరిష్కారం చూపిస్తా
- ఈటెల రాజేందర్

వివరాలు-5లో

## దొరల తెలంగాణ... ప్రజల తెలంగాణ కావాలో

# ప్రజలే తేల్చుకోవాలి

- బీజేపీకి ఓటు వేస్తే బీఆర్ఎస్‌కు ఓటేసినట్లే అన్న రేవంత్
- నీళ్లు, నిధులు, నియామకాలు కేసీఆర్ ఇచ్చారా అని ప్రశ్న
- రాష్ట్రంలో కేసీఆర్ కుటుంబానికి తప్ప ఎవరికీ న్యాయం జరగలేదని వ్యాఖ్య
- బీసీ సీఎం అంటున్న బీజేపీ ముందు గుజరాత్‌లో బీసీని సీఎం చేయాలి
- టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి



5లో

దొరల తెలంగాణ కావాలా.. ప్రజల తెలంగాణ కావాలో తేల్చుకోవాలని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ లో కోట్లు ఉన్నోళ్లకే టికెట్లు ఇస్తారని బీఆరెస్ సన్నాసులు ప్రచారం చేస్తున్నారు.. డబ్బులు లేకపోయినా బొజ్జుకు కాంగ్రెస్ టికెట్ ఇచ్చింది కనిపించడంలేదా అని ప్రశ్నించారు.

# సంపాదకీయం

editpage@suryaa.com

భారతదేశ రాజ్యాంగంలో పొందుపరిచిన అధికరణం 14 మరియు 22ల ద్వారా చట్టం ముందు అందరూ సమానమని, అందరికీ న్యాయం పొందే ప్రాథమిక హక్కు ఉందని స్పష్టం చేసింది. ఆర్థిక అసమానతలు, కుల వివక్ష, పేదరికం, నిరక్షరాస్యత, అధిక జనాభా, నిరుద్యోగ సమస్యల కారణంగా పేదలకు న్యాయం సత్వరమే అందడం లేదని చరిత్ర చెబుతున్నది. దీనిని దృష్టిలో ఉంచుకొని అందరికీ న్యాయ సేవలు, సత్వరమే ఉచిత న్యాయం అందించే విధానపరమైన అంశాల్లో సామాన్య ప్రజానీకానికి అవగాహన కల్పించే సదుద్దేశంతో ప్రతియేటా 09 నవంబర్ రోజున "జాతీయ న్యాయ సేవల దినం (నేషనల్ లీగల్ సర్వీసెస్ డే)" పాటించడం జరుగుతోంది. 1995లో దేశ సుప్రీం కోర్టు ప్రారంభించిన జాతీయ న్యాయ సేవల దినం ద్వారా పేద, బడుగు, నిరక్షరాస్యులకు ఉచితంగా సివిల్, క్రిమినల్, రెవెన్యూ కోర్టులు, ట్రిబ్యునల్స్ ద్వారా న్యాయ సేవలు అందించే సదుపాయాలను ప్రచారం చేయడం జరుగుతుంది. నిరుపేదలకు ఉచిత న్యాయ సేవలు, న్యాయ సలహాలు, న్యాయ సేవల విస్తరణ, న్యాయ సేవల అవగాహన, లోక్ అదాలత్‌ల నిర్వహణ, దీర్ఘకాలిక సమస్యలకు సత్వర పరిష్కారం, హింసా బాధితులకు పరిహారం అందించుట వంటి లక్ష్యాలతో న్యాయ సేవల విస్తరణ జరుగుతోంది. ఉచిత న్యాయ సేవలు పొందేందుకు అర్హత కలిగిన వారిలో పేద మహిళలు, పిల్లలు, అంగ వైకల్యంతో బాధ పడేవారు, యస్‌సిలు, యస్‌టిలు,

## న్యాయం పొందడం అందరి జన్మ హక్కు..!

పారిశ్రామిక కార్మికులు, కస్టడీలో ఉన్నవారు, ప్రకృతి వైపరీత్యాల బాధితులు, కుల వివక్షకు గురైన వారు, భిక్షాటన చేసేవారు, మానవ అక్రమ రవాణా చేసే వారు, వార్షిక ఆదాయం ఒక లక్ష లోపు ఉన్నవారు వస్తారు. అన్ని వర్గాల ప్రజలకు ఉచిత న్యాయ సేవలు అందించే ప్రత్యామ్నాయ వివాద పరిష్కార సంస్థల్లో జాతీయ న్యాయ సేవా సంస్థ (నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ–నల్సా), రాష్ట్ర న్యాయ సేవా సంస్థ (స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ), జిల్లా న్యాయ సేవా సంస్థ (డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ), సబ్‌డివిజనల్ స్థాయి న్యాయ సేవా సంస్థ (సబ్‌డివిజనల్ లెవల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ)లు వివిధ స్థాయిల్లో అందుబాటులో ఉన్నాయి. వీటితో పాటుగా సుప్రీమ్ కోర్టు, హైకోర్ట్ న్యాయ సేవా కమిటీలు తమ విధులను నిర్వహిస్తూ ఉన్నాయి. నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ చట్టం, 1987 ద్వారా చట్టం చేయబడిన తరువాత 09 నవంబర్ 1995 నుంచి అమలు అవుతున్నది. నేషనల్ లీగల్ సర్వీసెస్ డే సందర్భంగా దేశవ్యాప్తంగా లోక్ అదాలత్‌ల నిర్వహణ, లీగల్ లిటరసీ క్యాంపులు, మధ్యవర్తిత్వం మరియు ఉచిత న్యాయ సలహాలు అందించే ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఆర్థిక, సామాజిక, లింగ వివక్షలు లేకుండా అందరికి న్యాయం అందించడం రాజ్యాంగం విధించిన భాధ్యతగా నల్సా ఏర్పాటు చేయబడింది. ఖరీదైన న్యాయ వ్యవస్థ దేశ నిరుపేదలకు, నిమ్నజాతులకు, బడుగు వర్గాలకు దూరంగా ఉండటంతో అందరికి న్యాయం అందడం లేదని నిరాశ పడే అభాగ్యులకు అండగా ఉంటూ, లీగల్ సర్వీసెస్ అథారిటీ స్వతంత్ర విభాగంగా, పేద ప్రజల ముంగిట్లో విధిగా సత్వర ఉచిత న్యాయాన్ని అందిస్తోంది.

సత్వరమే న్యాయం అందకపోతే, న్యాయం నిరాకరించబడినట్లే అని నమ్మిన న్యాయ సేవా సంస్థలు అందరికీ సమానంగా న్యాయాన్ని అందించే మహత్తర యజ్ఞంలో సఫలీకృతం కావాలని కోరుకుందాం.

# మోడీ మంత్రమే బిజెపి ఏకైక అస్త్రం

బి. వెంకటరమణ
94407 40015

- అన్ని ఎన్నికలలోనూ మోడీ నామస్మరణలో కమలనాధులు
- కాళ్లకు చక్రాలు కట్టుకుని దేశమంతా తిరగక తప్పని పరిస్థితి
- వస్తే గెలుపు తథ్యం అనే మైండ్ సెట్ నుంచి మారాలన్న ప్రధాని
- ప్రతి పనికి తన ఇమేజ్ పేరు వాడుకోవటంపై మోడీ అభ్యంతరం?
- ప్రస్తుత ఎన్నికలు అటు కాంగ్రెస్ కి ఇటు బిజెపికి విజయం చాలా కీలకం

మోడీ ఈమధ్య నేషనల్ ఎగ్జిక్యుటివే భేటీలో ఈ విషయంపై పార్టీ నేతలకు గట్టి వార్నింగ్ ఇచ్చారు. అన్నిటికీ మోడీ వస్తాడనుకోకండి.. మోడీ రావాల్సిందే.. మోడీ వస్తే గెలుపు తథ్యం అనే మైండ్ సెట్ నుంచి మారాలి అని సీరియస్ గా హితబోధ చేశారు మోడీ. ప్రతి చిన్నా, పెద్ద పనికి తన ఇమేజ్, తన పేరు వాడుకోవటంపై మోడీ గతంలోనూ పలుమార్లు అభ్యంతర పెట్టినట్టు వార్తలు వచ్చాయి. కానీ ఇక మోడీ అనే పేరు ఓ తారక మంత్రంగా మారింది. అయిన దానికి కాని దానికీ అన్నిటికీ ఒకటే మంత్రం ప్రయోగిస్తూ మోడీ నామ జపం చేయటం పార్టీకి అలవాటుగా మారింది.

క్రమంగా భారతీయ జనతా పార్టీలోనూ అంతర్గత ప్రజాస్వామ్యం పెరిగిపోతోంది. ప్రపంచంలో అతి పెద్ద రాజకీయ పార్టీ అంటే ఆమాత్రం అభిప్రాయ బేధాలు ఉండవంటారా? సంఘ్ పరివార్ బ్యాక్ గ్రౌండ్ నుంచి వచ్చిన పాత బీజేపీ నేతలకు బయటి నుంచి, ఇతర పార్టీల నుంచి బీజేపీలోకి దిగుమతి అయిన నేతల మధ్య సైద్ధాంతిక విభేదాలు చాలా ఉన్నాయి. ఈగో క్లాషెస్ కు లెక్కేలేదు. ఇంతకాలం బీజేపీ జెండా, అజెండా మోసిన తమను కాదని బయటి నుంచి వచ్చిన వారికి పార్టీలో ప్రాధాన్యత పెరగటం, వారికి అధికారం కట్టబెట్టడాన్ని ఓల్డ్ గార్డ్స్ ఎలాగూ భరించలేరు. ఇలాంటి సంఘటనలు ఇటు తెలంగాణలో అటు వెస్ట్ బెంగాల్ తోపాటు పలు రాష్ట్రాల్లో అంతర్గత కుమ్ములాటల రూపంలో బయటకు వస్తూనే ఉంది. మరి ఈ చిన్న చిన్న తగాదాలను కూడా మోడీ స్థాయి వ్యక్తి వచ్చి పరిష్కరించాలంటే అది ఎప్పటికీ సాధ్యమయ్యే పని కాదు. మరోవైపు వయసులో పెద్ద వారైన మోడీ దేశ వ్యవహారాలు చక్కబెడుతూనే పార్టీపై కర్ర పెత్తనం చేయాలంటే అది సాధ్యమయ్యే పని కానే కాదు.

ఇక 2024 పార్లమెంట్ ఎన్నికల్లో మోడీ ఇమేజ్ అనే ఏకైక ఆయుధంతో యుద్ధానికి బీజేపీ సిద్ధమవుతోంది. మోడీ వన్స్ ఎగైన్ అనే హ్యాష్ ట్యాగ్ తో మోడీ సైన్యం ఎన్నికల బరిలోకే దిగుతోంది. వరుసగా మూడవసారి అధికారం చేజిక్కించుకుని హ్యాట్రిక్ కొట్టే కసిలో ఉన్న మోడీ–షా. 72 ఏళ్ల మోడీ ఎలాగైనా మూడవ సారి అతి పెద్ద మెజార్టీతో ప్రధాని పదవిని దక్కించుకునే ప్రయత్నంలో ఉన్నారు. ప్రస్తుతం మోడీ ఎలాగైనా తన పేరు చరిత్రలో పదిలంగా, గొప్పగా ఉండాలని కోరుకుంటున్నట్టు ఉన్నారని రాజకీయ పండితులంతా అంచనా వేస్తున్నారు. నెహ్రూ, ఇందిరా, వాజ్ పేయి వంటి వారి సరసన తన పేరుండాలని మోడీ బలంగా కోరుకుంటున్నట్టు రాజకీయ విశ్లేషకులు చెబుతుండటంలో చాలా వరకు నిజం ఉందని కొందరు బీజేపీ నేతలు అంగీకరిస్తున్నారు కూడా. నెహ్రూ వరుసగా మూడుసార్లు దేశాన్ని ఏలినట్టు తన పేరు కూడా చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించేలా విశ్వ ప్రయత్నం చేస్తున్నారు.

ఇక సోషల్ మీడియా ప్రపంచంలో మోడీ రారాజు అంటే అతిశయోక్తి కాదు. మోడీ సోషల్ మీడియా హ్యాండ్లింగ్స్ అత్యద్భుతం అనటంలో సంకోచించాల్సిన పని లేనేలేదు. ఇక స్లోగన్స్ ఇవ్వటంలో మోడీ తరువాతే ఎవరైనా అన్నట్టు ఆయనకు ప్రసంగాలు రాసేవారు దొరికారు. అందుకే మోడీ తన మాటల వాగ్భాణాలను సరికొత్తగా, ఆలోచింప చేసేలా ఉండేలా జాగ్రత్త తీసుకుంటారు. ఇంగ్లీష్, హిందీల్లో ఆయన చేసే వ్యాఖ్యలు, ట్వీట్లు, ప్రసంగాలు అన్నీ నెక్స్ట్ లెవెల్ లో ఉండేలా అతి జాగ్రత్త తీసుకునే బలమైన బృందం మోడీ అసలు బలం. అందుకే సోషల్ మీడియాలో అత్యంత ప్రజాదరణ పొందిన నేతగా మోడీ ఎదిగారు.

ఎన్నికల్లో ఓటమెరుగని నేతగా మోడీకి అత్యంత బలమైన ట్రాక్ రికార్డ్ ఉంది. 2001 నుంచి గుజరాత్ లో ఆయన ఎన్నికల్లో పోటీ చేస్తూ, గెలుస్తూ వస్తున్నారు. మోడీకి ఎన్నికల్లో తిరుగు లేదంతే అనేలా ఇప్పటి వరకు ఆయన విజయ పరంపర సాగుతూ వస్తోంది. దీనికి కొనసాగింపుగా వచ్చే లోక్ సభ ఎన్నికల్లోనూ ఆయన విజయ శిఖరాలకు చేరి నవ భారత రాజకీయ చరిత్రలో తనకంటూ ఓ చాప్టర్ ను లిఖించటంలో నిమగ్నమై ఉన్నారు.

మోడీ పోటీలో ఉన్న ఏ ఎన్నికలైనా అంటే గుజరాత్ అసెంబ్లీ ఎన్నికలైనా, లోక్సభ ఎన్నికలైనా అవి ప్రెసిడెన్షియల్ ఎన్నికలను గుర్తు చేస్తాయి. ఇదే విషయాన్ని ఢిల్లీలో జరిగిన జాతీయ కార్యవర్గ సమావేశాల్లోనూ పార్టీ నొక్కి చెప్పింది. గెలుపు అనేది మోడీ ఇంటిపేరు, విజయచిహ్నం మోడీనే అంటూ రకరకాలుగా అభివర్ణించటంలో ఆయన ట్రాక్ రికార్డ్ దాగి ఉంది. బాల్ థాక్రే తరువాత 'హిందూ హృదయ సమ్రాట్' అనే పేరుతో మోడీని పిలవటం రొటీన్ గా మారింది కూడా. డెవలప్మెంట్ మ్యాన్ అంటూ మరో టైటిల్ కూడా మోడీకి ఉండగా తాజాగా 'గ్లోబల్ స్టేట్స్ మ్యాన్' అని కూడా ఆయన అభిమానులు పిలవటం మొదలుపెట్టారు. రష్యా–ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో రష్యాకు పెద్దన్నయ్యలా మోడీ హితబోధ చేశారు. "ఇది యుద్ధాల శకం కాదం"టూ మోడీ ప్రపంచ దేశాలకు బోధించటంతో గ్లోబల్ స్టేట్స్ మ్యాన్ అని పిలుస్తున్నారు.



మోడీ మోడీ మోడీ.. ఇదే 2024 బీజేపీ ఎన్నికల నినాదం. అందరూ ఊహించినట్లే బీజేపీ ఏకైక అస్త్రం మోడీ మాత్రమే. కాబట్టి ఎన్నికల్లో కూడా పోస్టర్ బాయ్ మోడీనే. మోడీ కోసం మోడీనే కాళ్లకు చక్రాలు కట్టుకుని దేశమంతా తిరగక తప్పని పరిస్థితి. అదేమంటే మోడీ తప్పితే ప్రస్తుతం బీజేపీలో ఇంత పెద్ద ఇమేజ్ ఉన్న నేత మరొక్కరు లేనేలేరు. ఇది నిర్వివాద అంశం అందుకే పార్టీని మించి ఎదిగిన మోడీ పెత్తనాన్ని ఆర్ఎస్ఎస్ భరించక తప్పటం లేదనే సన్నాయి నొక్కులు తరచూ ఆఫ్ ది రికార్డ్ గా వినిపిస్తుంటాయి. పార్టీ, ప్రభుత్వం అంతా వన్ మ్యాన్ షో అన్నట్టు సాగుతోంది

ఉత్తరాది పార్టీగా, అగ్రవర్ణ పార్టీగా, పట్టణ పార్టీగా, హిందూ పార్టీగా బీజేపీకి ఉన్న ముద్రను చెరిపేయాలని మోడీ స్వయంగా సర్వం ఒడ్డుతూ పార్టీ కార్యకర్తలను కూడా ఒళ్లొంచి పనిచేయమని నూరిపోస్తున్నారు. అందుకే చర్చిలు సందర్శించాలని, మైనారిటీ వర్గాల వారు ఓట్లు వేయాలని ఆశించకుండా సూఫీ నైట్స్ వంటివి ఏర్పాటు చేసి మైనారిటీలకు దగ్గరవ్వాలని మోడీ పదేపదే చెబుతున్నారు.

కీలకమైన రాష్ట్రాలలో ఎన్నికలు జరుగుతున్నాయి. అసెంబ్లీ ఎన్నికల్లో ముఖ్యమంత్రి అభ్యర్థి ఎవరు అనే విషయం పట్ల సామాన్య పౌరులు కూడా ఆరా తీయడం సహజం. ఇప్పుడు జరుగుతున్న ఐదు రాష్ట్రాల్లో మిజోరాంని మినహాయిస్తే మధ్యప్రదేశ్, చత్తీస్గడ్, రాజస్థాన్, తెలంగాణ.. ఈ నాలుగు రాష్ట్రాల్లో అటు కాంగ్రెస్ కి ఇటు బిజెపికి విజయం చాలా కీలకం. ఈ నాలుగు రాష్ట్రాల్లో ముఖ్యమంత్రుల అభ్యర్థుల విషయంలో కాంగ్రెస్ స్పష్టంగా ఉంది. మధ్యప్రదేశ్లో కమల్ నాథ్, చత్తీస్ గఢ్ లో అధికారంలో ఉన్న భూపేష్ బఘేల్, రాజస్థాన్లో అశోక్ గెహ్లాట్ కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి అభ్యర్థులుగా రంగంలో ఉన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రకటించకపోయినా ముఖ్యమంత్రి అభ్యర్థి రేవంత్ రెడ్డి అనే విషయం కూడా నలుగురూ అనుకుంటున్నదే. కానీ బిజెపి మాత్రం ఈ నాలుగు రాష్ట్రాల్లో ముఖ్యమంత్రి అభ్యర్థిని ప్రకటించలేదు. అయితే ఈ సారి బిజెపి తమ సిఎం బడుగుల నేతగా ఉంటారని తేల్చి చెప్పింది. ఈ రాష్ట్రాల్లో కూడా ప్రధాని నరేంద్ర మోడీ కార్డునే ప్రయోగించి బిజెపి నాయకులు ఎన్నికల బరిలో ముందుకు సాగుతున్నారు.

మధ్యప్రదేశ్లో బిజెపి అధికారంలో ఉంది. అక్కడ ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్. కానీ అక్కడ కూడా బిజెపి ముఖ్యమంత్రి అభ్యర్థిగా ఎవరు పేరూ ప్రకటించకపోవడం పలు సందేహాలకు దారితీస్తుంది.

అంతేకాదు మధ్యప్రదేశ్లో ఎన్నికల ప్రచారంలో బిజెపి నాయకులు మోడీ నినాదాన్నే అస్త్రంగా ప్రయోగిస్తున్నారు. 'మోడీకే మన్ మే బసే హై ఎంపి, ఎంపికే మన్ మే మోడీ' అనే నినాదాన్ని సర్వత్రా వినిపిస్తున్నారు. అంటే మధ్యప్రదేశ్ మనసులో మోడీ కొలువై ఉన్నారు, మోడీ మనసులో మధ్యప్రదేశ్ ఉంది అని అర్థం. ముఖ్యమంత్రిగా కొనసాగుతున్న వ్యక్తిని పక్కనపెట్టి ప్రధానమంత్రి నామ జపం చేయడం ఎంతవరకు ఆ పార్టీకి ఉపయోగపడుతుందో ప్రస్తుతానికి చెప్పలేం. ఇది ఈనాటి నినాదం కాదు. 2015 బీహార్ ఎన్నికల నుంచి ఇప్పటివరకు రాష్ట్రాల్లో ఎక్కడ ఎన్నికలు జరిగినా మోడీ ముడ చిత్రాన్నే ముందు పెట్టుకుని బిజెపి నాయకులు ఎన్నికల పోరాటం చేయడం ఒక సంప్రదాయంగా మారిపోయింది. ఈ 8 ఏళ్లుగా ఈ మంత్రం ఎక్కడ ఎలా ఎలాంటి ఫలితాలు ఇచ్చినా, ఇకముందు ఆ ఫలితాలు ఎలా ఉంటాయో ప్రస్తుత పరిస్థితుల్లో ఊహించడం కష్టంగా ఉంది. ఇటీవల జరిగిన కర్ణాటక ఎన్నికల్లో మోడీ కార్డు ఫలించలేదు. హిందుత్వ నినాదం కలిసి రాలేదు. అందుకే ఇప్పుడు జరుగుతున్న ఈ కీలక రాష్ట్రాల్లో మోడీ మంత్రం ఎంతవరకు ఫలిస్తుందో ఇటు రాజకీయ విశ్లేషకులలోనే కాదు అటు బిజెపి వర్గాల్లో కూడా కొంత సందేహం నెలకొని ఉంది.

మోడీ కూడా ప్రచారంలో తన మంత్రమే ఫలిస్తుందని గట్టిగా నమ్ముతున్నట్టున్నారు. అందుకే ఆయన ఓటర్లకు బహిరంగ లేఖలో 'సీధా సమర్థన్' అనే మాట వాడారు. అంటే తమ ప్రభుత్వానికే నేరుగా మద్దతునివ్వమని ఆయన ఉద్దేశం. రాజస్థాన్లో కూడా తన పార్టీ ముఖ్యమంత్రి అభ్యర్థిని ప్రకటించలేదు. వసుంధర రాజేని ముఖ్యమంత్రి అభ్యర్థిగా అక్టోబర్ రెండున జైపూర్ లో జరిగిన బహిరంగ సభలో ప్రకటిస్తారని అందరూ అనుకున్నారు. కానీ మోడీ ఈ సభలో కూడా ఇచ్చిన నినాదం వేరుగా ఉంది. 'ఇస్ చునావ్ మే కమల్ హమారా చెహరా హై' అని మోడీ ప్రజలకు సందేశాన్ని ఇచ్చారు. అంటే రాజస్థాన్లో ముఖ్యమంత్రి ముఖం కమలమే అని అశేష జనాల ముఖం మీద చెప్పేశారు. అక్కడే కాదు చత్తీస్గడ్ లో కూడా ముఖ్యమంత్రి అభ్యర్థిని ప్రకటించలేదు. అక్కడ పూర్వ ముఖ్యమంత్రి రమణ్ సింగ్, విజయ బఘేల్ పేర్లు బాగా వినిపిస్తున్నాయి. కానీ ఛత్తీస్ గఢ్ లో కూడా వీళ్ళ పేర్లు ఉసెత్తకుండా ప్రధాని నరేంద్ర మోడీ ఘన కీర్తిని పఠిస్తూ నాయకులు ప్రచారం సాగిస్తున్నారు. ఛత్తీస్ గఢ్ లో బిజెపి నాయకులు ముఖ్యమంత్రి అభ్యర్థి ప్రకటన కంటే ఈడీని దాడికి ఉసిగొల్పడంలోనే ఎక్కువ మక్కువ కనబరిచారు. తెలంగాణలో కూడా ఇదే తరహాలో ప్రచారం కొనసాగిస్తున్నారు. ఇక్కడ బీసీ కార్డును బయటకు తీశారు. కానీ కనీసం బండి సంజయ్ ని పార్టీ అధ్యక్ష పదవి నుంచి తొలగించి జరిగిన నష్టాన్ని పూడ్చుకోవడానికి అతన్ని ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించినా, పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం కనిపించేది. అదీ ఇక్కడ జరగలేదు. తెలంగాణలో కూడా మోడీ మ్యాజిక్ పనిచేస్తుందని బిజెపి వారి విశ్వాసం. ఇది ఎంతవరకు ఆచరణలో నిరూపితం అవుతుందో కాలమే చెప్పాలి. కాంగ్రెస్ మాత్రం 'కామ్ కియే దిల్ సే.. కాంగ్రెస్ ఫిర్ సే' అనే నినాదంతో ముందుకు కదులుతోంది. ఏ నినాదం ఓటర్ మదికి ప్రమోదం కలిగిస్తుందో లేచి చూడాల్సిందే.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com
SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

## ప్రమాణాల పాటింపుపై దృషి సారించాలి

వస్తువులన్నింటికీ నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా ఉండాలని నిబంధనలు ఉన్నా, సర్వం నాసిరకం అవుతున్న నేటి పరిస్థితులలో ప్రభుత్వాలు ప్రతి వస్తువు నాణ్యతా ప్రమాణాలు పాటించేలా ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం అనివార్యంగా ఉంది.

ప్రపంచ లేదా అంతర్జాతీయ నాణ్యతా ప్రమాణాల దినోత్సవం ప్రతి సంవత్సరం నవంబర్ 9న నిర్వహించ బడుతుంది. నవంబర్ 9, 1989 న ప్రపంచంలో మొదటి సారిగా ఈ దినం జరుపుకున్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అంతర్జాతీయ ప్రమాణ సంస్థలు తమతమ దేశాలలో ప్రమాణాలను నిర్ణయించిన సందర్భంగా ఈ దినోత్సవాన్ని జరుపు కుంటారు. అమెరికన్ సొసైటీ ఆఫ్ మెకానికల్ ఇంజనీర్స్ (ఏఎస్ఎంఈ), ఇంటర్నేషనల్ ఎలక్ట్రోటెక్నికల్ కమిషన్ (ఐఈసీ), ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ స్టాండర్డైజేషన్ (ఐఎస్ఓ), ఇంటర్నేషనల్ టెలి కమ్యూనికేషన్ యూనియన్ (ఐటీయు), ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీర్స్ (ఐఈఈఈ), ఇంటర్నెట్ ఇంజనీరింగ్ టాస్క్ ఫోర్స్ (ఐఈటీఎఫ్) వంటి ప్రమాణాల అభివృద్ధి సంస్థలలో వినియోగ దారులు, నియంత్రకాలు, పరిశ్రమలలో ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు నాణ్యతా ప్రామాణీకరణ యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన పెంచడం ఈ దిన ఉద్దేశ్యం. వేలాది మంది నిపుణుల కృషిని గుర్తు చేస్తూ జరుపు కుంటారు. 1946, అక్టోబరు 14న లండన్‌లో జరిగిన సమావేశంలో 25 దేశాల ప్రతినిధులు పాల్గొని వినియోగ దారులకు ప్రామాణికమైన, నాణ్యమైన వస్తు ఉత్పత్తులను అందించేందుకు అంతర్జాతీయ ప్రమాణిక సంస్థను ఏర్పాటు చేసుకోవాలని నిర్ణయించారు. ఒక సంవత్సరం తరువాత అంతర్జాతీయ ప్రమాణిక సంస్థ ఏర్పాటైంది. ప్రస్తుతం ఈ సంస్థలో 125 సభ్యదేశాలు ఉన్నాయి. ప్రామాణీకరణ యొక్క ప్రాముఖ్యత గురించి పరిశ్రమలు, వినియోగ దారులలో అవగాహన పెంచే కార్యక్రమాలు నిర్వహిస్తారు. ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాలలోని జాతీయ సంస్థలు వేరువేరు రోజుల్లో ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నాయి. 2014లో యునైటెడ్ స్టేట్స్ 2014, అక్టోబరు 23న ప్రపంచ ప్రమాణాల దినోత్సవాన్ని నిర్వహించింది.

కెనడా దేశపు జాతీయ అక్రెడిటేషన్ బాడీ అయిన స్టాండర్డ్స్ కౌన్సిల్ ఆఫ్ కెనడా (ఎస్.సి.సి) అంతర్జాతీయ సంస్థలతో కలిసి ప్రపంచ ప్రమాణాల దినోత్సవాన్ని జరుపుకుంటుంది. 2012లో స్టాండర్డ్స్ కౌన్సిల్ ఆఫ్ కెనడా అక్టోబరు 12 శుక్రవారం రోజున ప్రపంచ ప్రమాణాల దినోత్సవాన్ని జరుపుకుంది. 1947లో భారతదేశంలో బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్స్ చట్టాన్ని ఆమోదించి బ్యూరోను ఒక శాసన బద్ధమైనా సంస్థగా మార్చారు. అప్పటి నుంచే ఐ.ఎస్ .ఐ ముద్ర ప్రకటితమైంది. ఈ ముద్ర గల వస్తువులు నాణ్యత కలిగినది.

1947లో భారతీయ ప్రమాణాల సంస్థ మొదటి రెండు విభాగాలను ఏర్పాటు చేసింది. ఒకటి బట్టలకు, రెండవది ఇంజనీరింగ్‌కు సబంధించినది. ఈ సంస్థ నిర్ణయించిన తొలి ప్రమాణం ఏమిటో తెలుసా, మన జాతీయ పతాకం ఎంత పొడవు, వెడల్పు ఉండాలన్నది ఈ సంస్థ నిర్ణయించింది. 1951లో ఆనాటి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ సంస్థ కార్యాలయంలో స్వీకరించారు. అంతే కాదు మెట్రిక్ విధానాన్ని దేశంలో 1955లో ప్రవేశ పెట్టారు. తర్వాత తూనికలు, కొలతల పరిమాణాన్ని చట్టాన్ని ఆమోదించింది. కాలక్రమంలో టెలి కమ్యూని కేషన్స్ టీకాలు, నూనెగింజలు, త్రాగునీరు, పాడి పరిశ్రమ వంటివి కూడా ఈ సంస్థ పరిధిలోకి చేర్చారు. ఐఎస్ఐ మార్కు సంస్థ అనుమతి లేనిదే ఎవరూ వాడకూడదు. అన్ని సాంకేతిక పరీక్షలు, తనిఖీలు నిర్వహించిన దరిమిలా ఒక సంవత్సరానికి ఐఎస్ఐ లైసెన్స్ ఇస్తుంది. ప్రతీ సంవత్సరం రెన్యువల్ చేసుకోవాలి.

ప్రమాణాలు నిర్ణయించడానికి ప్రపంచ వ్యాప్తంగా అంతర్జాతీయ ప్రమాణ సంస్థలు ఈ రోజునే ప్రారంభించాయి.

రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

# ప్రపంచ శాంతి కాపాడటంలో ఐరాస విఫలం

ఎన్.సీతారామయ్య
9440972048

- సాధారణ జనాన్ని అణచివేస్తున్నా గుడ్లప్పగించి చూస్తున్న వైనం
- ఇజ్రాయెల్‌కు ఆత్మరక్షణ హక్కు ఉందన్న అమెరికా
- గాజాలో దాడులు నిలిపివేయాలని కోరే తీర్మానాలకు అడ్డు
- అమెరికా తెచ్చిన తీర్మానాన్ని వీటో చేసిన చైనా, రష్యా
- వివిధ దాడులలో చనిపోయిన 4,200మంది సైనికులు

౨. (నిన్నటి సంచిక తరువాయి)

ఇలా తాను చేసిన తీర్మానాలను అమలు జరిపేందుకు తరువాత తానే వెనక్కు తగ్గటం లేదా అసమర్థంగా ఉండటం, ఇతర అనేక అంశాల పరిష్కారంలో ఐరాస విఫలమైంది. వర్తమాన అంశం పాలస్తీనాలో జరుగుతున్నది కూడా అదే. ఆత్మరక్షణ పేరుతో గాజాలో సాధారణ పౌరుల మీద వైమానిక, టాంకులతో ఇజ్రాయెల్ సాగిస్తున్న హత్యాకాండ నివారణను అడఐర్డుకొనే వారే లేరా అన్న ప్రశ్నకు సమాధానం లేదు. ప్రతి రోజూ పిల్లలు, మహిళలతో సహా వందలాది మందిని చంపివేయటాన్ని ఆపాలని భద్రతా మండలిలో ప్రవేశపెట్టిన తీర్మానాలను అమెరికా ఇప్పటికే వీటో చేసి మరోసారి తానేమిటో ప్రపంచానికి వెల్లడించింది.

ఒక నిర్వాసిత శిబిరం, ఒక ఆసుపత్రి అని లేదు, జనం ఎక్కడ ఉంటే అక్కడ బాంబులు వేస్తూ మారణకాండ సాగిస్తున్నది. దానికి అమెరికా కూడా ప్రత్యక్షంగా పాల్గొని సాయం చేస్తున్నది. గాజా ప్రాంతం మీద దాడులు చేస్తున్న ఇజ్రాయెల్ మిలిటరీకి అవసరమైన సమాచారం అందించేందుకు గాజా ప్రాంతం మీద మానవరహిత డ్రోన్లను అమెరికా ఎగురవేస్తున్నది. హమస్ వద్ద బందీలుగా ఉన్న వారి కోసమే అలా చేస్తున్నట్లు అమెరికా రక్షణశాఖ పెంటగన్ నిర్ధారించింది. మానవతా పూర్వక చర్యగా కాల్పులను విరమించాలన్న తీర్మానాన్ని వీటో చేసిన అమెరికా ఏ అధికారంతో ఈ పని చేస్తున్నది. దానికి భద్రతా మండలి తీర్మానం లేదా మరొకటి లేదు. ఇది అడ్డగోలు వ్యవహారం తప్ప మరొకటి కాదు. బందీలను విడుదల చేయించాల్సిన బాధ్యతను తీసుకోవాల్సింది ఐరాస. రోజూ వందల మందిని హతమారుస్తుంటే అది తీసుకున్న చర్యలేమీ లేవు. బందీల ప్రాణాలెంత విలువైనవో పాలస్తీనా అమాయక పౌరుల ప్రాణాలు కూడా అంతే విలువైనవి కాదా ! డ్రోన్లతో ఇజ్రాయెల్‌కు మద్దతు ఇస్తే పరిస్థితి మరింత విషమిస్తుంది తప్ప మెరుగుపడుతుందా ?ఐరాస చేసిన తీర్మానం మేరకు ఏర్పడాల్సిన పాలస్తీనాను అడ్డుకోవటమే గడచిన ఏడున్నర దశాబ్దాలుగా అక్కడ సాగుతున్న అణచివేత–ప్రతిఘటనకు మూలం. దీనిపై భద్రతా మండలి ఏర్పడిన నాటి నుంచి ఇప్పటి వరకు శాంతి నెలకొనేందుకు, ఇజ్రాయెల్‌ను ఖండిస్తూ, పాలస్తీనాకు మద్దతుగా ప్రవేశపెట్టిన 42 తీర్మానాలను పాఅమెరికా వీటో చేసింది. ఇప్పటి వరకు భద్రతా మండలి చరిత్రలో అమెరికా చేసిన మొత్తం వీటోలే 83 కాగా సగానికి పైగా ఇజ్రాయెల్‌ను కాపాడేందుకు ప్రయోగించిందంటే అమెరికా దుర్మార్గం ఎలాంటిదో అర్థం చేసుకోవచ్చు. యూదు దు–



రహంకారులను సమర్థిస్తూ ప్రవేశపెట్టిన మరో రెండింటిని రష్యా, చైనా అడ్డుకున్నాయి.లెబనాన్‌పై దాడి, సిరియా గోలన్ గుట్టలను ఆక్రమించుకోవటంతో సహా ఇజ్రాయెల్ ప్రమేయం ఉన్న మొత్తం 46 తీర్మానాలను అమెరికా అడ్డుకున్నది. దుర్మార్గం ఏమంటే జరూసలెం నగరాన్ని తటస్థంగా ఉంచుతూ ఐరాస చేసిన నిర్ణయాన్ని ఉల్లంఘించి ఆక్రమించుకొని తమ రాజధాని అని ఇజ్రాయెల్ ప్రకటించుకుంది. దాన్ని అమెరికా 2017లో గుర్తించింది.ఐరాస తీర్మానాలకు అనుగుణంగా దాని భవిష్యత్ నిర్ణయం జరగాలని భద్రతా మండలిలో 14దేశాలు ఓటు వేస్తే అమెరికా వీటో చేసింది.1991 నుంచి 2011 కాలంలో అమెరికా 24 వీటోలు చేయగా వాటిలో 15 ఇజ్రాయెల్‌కు కాపు కాసేందుకే. పాలస్తీనా ప్రాంతాల్లో మారణకాండకు పాల్పడుతున్నది ఇజ్రాయెల్ మిలిటరీ, ఉగ్రవాదులు అయినప్పటికీ వారిని వెనుక ఉండి నడిపిస్తున్నది అమెరికా, ఇతర పశ్చిమ దేశాలు గనుక అక్కడ చిందే ప్రతి రక్తపు బొట్టుకూ బాధ్యతనుంచి తప్పించుకోలేవు.గతం, వర్తమాన పరిణామాలను చూస్తున్నపుడు ఐరాసను ఒక ప్రజాస్వామిక సంస్థగా మార్చేందుకు సమగ్ర సంస్కరణలు అవసరమన్నది స్పష్టం.లక్ష మంది జనాభా ఉన్న కరీబియన్ ప్రాంత దేశమైన సెయింట్ విన్సెంట్, నూటనలభై కోట్ల జనాభా ఉన్న భారత, చైనాలు ఐరాస సాధారణ అసెంబ్లీలో ఒక్కో ఓటును మాత్రమే కలిగి ఉంటాయి. అది ప్రజాస్వామ్య బద్ధమే అయినప్పటికీ అక్కడ చేసే తీర్మానాలకు ఎలాంటి విలువా ఉండదు. పదిహేను మంది ప్రతినిధులు ఉండే భద్రతా మండలిలో ఏదైనా ఒక తీర్మానాన్ని 14 మంది ఆమోదించినా ఐదు శాశ్వత సభ్య దేశాలలో ఏ ఒక్కటి కాదన్నా దానికీ అదే గతి పట్టటం పెద్ద లోపం.గాజాలో జరుపుతున్న దాడులను మానవతా పూర్వకంగా నిలిపివేయాలని సాధారణ అసెంబ్లీలో 121 దేశాలు అనుకూలంగా, 14 వ్యతిరేకంగా ఓటు చేయగా మనతో సహా 44 దేశాలు ఓటింగ్‌కు దూరంగా ఉన్నాయి.భద్రతా మండలిలో ప్రవేశ పెట్టిన నాలుగు తీర్మానాలను అమెరికా వీటో చేసింది. ఇజ్రాయెల్‌కు ఆత్మరక్షణ దాడులు చేసే హక్కుందని అమెరికా తెచ్చిన తీర్మానాన్ని రష్యా, చైనా అడ్డుకున్నాయి. మొదటి ప్రపంచ యుద్ధం ముగిసిన తరువాత ఏర్పడిన నానాజాతి సమితిలో భద్రతా మండలి మాదిరి వ్యవస్థలో ఉన్న 15 సభ్యదేశాలకూ వీటో హక్కు ఉండటంతో ఏ ఒక్క సమస్యనూ పరిష్కరించలేక అది ఘోరంగా విఫలం కావటమే కాదు, రెండవ ప్రపంచ యుద్ధాన్ని కూడా అడ్డుకోలేకపోయింది. రెండవ ప్రపంచ యుద్ధం ముగిసిన తరువాత విజేతలుగా ఉన్న దేశాల ప్రమేయంతో ఏర్పడిందే ఐరాస. 1945లో అది ఉనికిలోకి వచ్చినపుడు అమెరికా, సోవియట్‌యూనియన్,చైనా, బ్రిటన్, ఫ్రాన్సుల కు వీటో హక్కు కల్పించారు. తొలి రోజుల్లో ఐరాస సాధారణ అసెంబ్లీ, భద్రతా మండలిలో అమెరికా, పశ్చిమ దేశాల అనుకూలురే ఎక్కువ.దాంతో వారికి అనుకూలమైన తీర్మానాలను సోవియట్ అడ్డుకుంది. 2022 మే నెల వరకు సోవియట్ , తరువాత దాని వారసురాలిగా ఉన్న రష్యా 121సార్లు, అమెరికా 83, బ్రిటన్ 29, చైనా 17, ఫ్రాన్సు 16సార్లు వీటోను ప్రయోగించాయి. వీటో హక్కు ప్రజాస్వామ్య బద్ధం కాదన్నది నిజమే అయినప్పటికీ అది లేకపోతే తొలి రోజుల్లో తమ కూటమికి ఉన్న బలంతో మొత్తం ప్రపంచాన్ని అమెరికా తనపెత్తనం కిందకు తెచ్చుకొని ఉండేది. ఇప్పుడు మెజారిటీ దేశాలు దాన్ని వ్యతిరేకిస్తున్నందున ప్రజాస్వామిక అభిప్రాయాన్ని అడ్డుకొనేందుకు వీటోను ఆయుధంగా చేసుకుంటోంది. అందుకే పైకి ఏమి చెప్పినప్పటికీ ఆచరణలో ఐరాస సంస్కరణలకూ అది ససేమిరా అంటున్నది.



# కీర్తి రెడ్డి మన ఆడబిడ్డ

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కీర్తి రెడ్డి మన ఆడబిడ్డ ఆమెకు ఓటు వేస్తే నాకు ఓటు వేసినట్టేనని రాష్ట్ర బిజెపి ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్ ఈటెల రాజేందర్ అన్నారు.కెసిఆర్ ను ఓడించే సత్తా, శక్తి ఈటల రాజేందర్ కు ఉందని బీజేపీ అక్కడ నాకు టికెట్ ఇచ్చింది. నిన్న గజ్వేల్ లో నామినేషన్ వేశాను. గజ్వేల్ జన ప్రభంజనం అయింది. 40 వేలమంది వచ్చారు. అంత జనం వస్తారని నేను కూడా ఊహించలేదు పరేషాన్ అయ్యాను. వారంతా కెసిఆర్ బాధితులు.. నేను కూడా కేసీఆర్ భాదితున్నే.. వారికి నేను నాయకత్వం వహిస్తున్నాను. భూపాలపల్లి అసెంబ్లీ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి చందుపట్ల కీర్తిరెడ్డి తరవున ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఈటల రాజేందర్.అంబేద్కర్ గారికి దండవేసి నివాళులు అర్పించి, ఆంజనేయస్వామి దేవాలయంలో పూజలు చేసి భారీ ర్యాలీ నిర్వహించారు. కీర్తిరెడ్డినే కాదు పక్కనే ఉన్న నన్ను కూడా ఆశీర్వదించండి అని మీదగ్గరకి వచ్చిన. అరగంట పాటు మాట్లాడిన కీర్తిరెడ్డి మాటల్లో ఆవేదన ఉంది. ప్రజలు నమ్మితే ఆశీర్వదిస్తారు అనడానికి నేనే ప్రత్యక్ష ఉదాహరణ అని అన్నారు.ప్రజలకి సేవ చేయడానికి ఆరు ఫీట్లు అక్కరలేదు, రంగు అక్కరలేదు. మనసు ఉంటే చాలు. ప్రధాని నరేంద్ర మోదీ నిన్న ఒక హామీ ఇచ్చారు. బీసీనీ ముఖ్యమంత్రి చేస్తాం అని ప్రకటించారు. దుఃఖం, ఆకలి తెలిసినవాన్ని అని చెప్పారు. గ్రామాలలో జరుగుతున్న అభివృఎద్ధి మోదీ ఇచ్చిన డబ్బులతోనే కానీ అది కెసిఆర్ ప్రచారం చేసుకుంటున్నారు. లక్షా 20 వేల కోట్ల అప్పు తెచ్చి కాళేశ్వరం కట్టారు. మూడేళ్లలో కుంగిపోయింది. ఢిల్లీ నిపుణులు రిపేర్ చేయడం కూడా కష్టమే అని చెపున్నారు. తెలంగాణ ప్రజలకు మళ్లీ కరువే మిగిలింది. బీజేపీ వస్తే పుస్తెల తాళ్ళు డాక్టర్ల కాళ్ళమీద పెట్టి భర్తకు వైద్యం చేయమని అడిగే దుస్థితి లేకుండా ఉచిత వైద్యం అందిస్తాం అని అన్నారు. పేదలు చదువుకునే ప్రభుత్వ విశ్వవిద్యాలయాలను కతం పట్టించి పేదలకు ఉన్నత విద్యను దూరం చేసిన దుర్మార్గుడు కెసిఆర్. బీజేపీ వస్తె ఒస్మానియా నుండి అన్ని విశ్వవిద్యాలయాల్లో ప్రైవేట్ కంటే మంచి విద్య అందిస్తాం అని అన్నారు.

# బీఆర్ఎస్ పుట్టిందే తెలంగాణ కోసం



- 2004 ముందు తెలంగాణ ఇస్తామని కాంగ్రెస్ మోసం చేసింది
- ధరణితో దళారి వ్యవస్థ మటుమాయం ● త్వరలో గిరిజనులకు పోడు భూముల పట్టాలు పంపిణీ
- తెలంగాణ రాష్ట్రంలోనే ఆసిఫాబాద్ జిల్లా ఏర్పాటు ● సీఎం కేసీఆర్

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: త్వరలో జరగనున్న ఎన్నికల్లో ప్రజలు విచక్షణతో ఓటు వేయాలని భారాస అధినేత, సీఎం కేసీఆర్ అన్నారు. ఓటుకు చాలా విలువ ఉంటుందని.. ఆషామాషీగా వేయొద్దని సూచించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సిర్పూర్ కాగజ్నగర్లో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ మాట్లాడారు. ప్రజాస్వామ్య ప్రక్రియలో పరిణతి రావాలని.. సేవ చేసే వ్యక్తులకు ఓటు వేయాలని పిలువునిచ్చారు. మంచి చేసే పార్టీ ఏది? ఏ ప్రభుత్వం ఎలాంటి కార్యక్రమాలను చేపట్టింది? అనే అంశాలపై ఆలోచించి ఓటు వేయాలని కేసీఆర్ సూచించారు. 2004 ఎన్నికలకు ముందు తెలంగాణ ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. ఎన్నికలు అవగానే ఇచ్చిన హామీని ఆ పార్టీ విస్మరించింది. తెలంగాణ వచ్చుడో కేసీఆర్ సచ్చుడో అన్నట్లు నేను పోరాడాను. భారాస పోరాటానికి భయపడి కాంగ్రెస్ ప్రత్యేక తెలంగాణ ఇచ్చింది. ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణ ఏర్పడిన తర్వాత భూముల ధరలు పెరిగాయి. రాష్ట్రంలో తండాలకు సైతం శుద్ధమైన నీరు వస్తోంది. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో 24 గంటల కరెంటు ఇస్తున్నాం. రాష్ట్రంలో ఒక్కో విద్యార్థిపై రూ. 1.25లక్షలు ఖర్చు పెడుతున్నాం.

రైతులకు ఇబ్బంది ఉండకూడదనే ఉద్దేశంతో రైతుబంధు ఇస్తున్నాం. పోడుభూముల పట్టాల పంపిణీకి కేంద్రం అడ్డంకిగా మారింది. రైతుబంధు దుబారా అని కాంగ్రెస్ నేతలు అంటున్నారు. 24 గంటల కరెంట్ ఇవ్వడం వృఎథా అని రేవంతడ్డి అంటున్నారు. భూ వివాదాలు ఉండకూడదనే ధరణి పోర్టల్ తీసుకొచ్చాం. కాంగ్రెస్ హయాంలో లంచం ఇస్తేనే రిజిస్ట్రేషన్లు జరిగేవి. ప్రస్తుతం ఎలాంటి లంచాలు ఇవ్వకుండానే అర్ధగంటలో అవుతున్నాయి. రైతులకు ఇబ్బంది ఉండకూడదనే ఉద్దేశంతోనే రైతుబంధు ఇస్తున్నాం. ధరణిని బంగాళాఖాతంలో వేస్తామని కాంగ్రెస్ నేతలు అంటున్నారు. ధరణి తీసేస్తే రైతుబంధు, రైతుబీమా, ధాన్యం కొనుగోళ్ల డబ్బులు ఎలా వస్తాయి?ధరణి తీసేస్తే రైతులకు భూములపై ఉన్న హక్కులు పోతాయి. మళ్లీ దళారుల వ్యవస్థ వస్తుంది అని కేసీఆర్ అన్నారు.

**మొరాయించిన హెలికాప్టర్**

కాగజ్నగర్లో సీఎం కేసీఆర్ హెలికాప్టర్ మొరాయించింది. కాగజ్నగర్ సభ అనంతరం హెలికాప్టర్లో సీఎం ఆసిఫాబాద్కు వెళ్లాల్సి ఉండగా, టేకాఫ్ కాలేదు. దీంతో రోడ్డు మార్గంలో ఆయన ఆసిఫాబాద్ ప్రజా ఆశీర్వాద సభకు బయలుదేరి వెళ్లారు.

**గిరిజనేతరులకూ త్వరలో పోడు పట్టాలు**

భారాస పుట్టిందే తెలంగాణ ప్రజల కోసమని సీఎం కేసీఆర్ అన్నారు. బుధవారం ఆసిఫాబాద్లో నిర్వహించిన భారాస ప్రజా ఆశీర్వాద సభలో సీఎం పాల్గొని మాట్లాడారు. తెలంగాణ తెచ్చుకోబట్టే ఆసిఫాబాద్ జిల్లా అయ్యిందన్నారు. గతంలో వానాకాలం వచ్చిందంటే మంచం పట్టిన మన్యం అని పత్రికల్లో వచ్చేది. ఇప్పుడు ఆసిఫాబాద్లో మెడికల్ కాలేజీ, వంద పడకలతో ఆసుపత్రి వచ్చాయి. జల్, జంగల్, జమీన్ నినాదంతో పోరాడిన కుమురం భీం పేరు జిల్లాకు పెట్టుకున్నాం. గిరిజనులకు పోడు పట్టాలు ఇచ్చాం. గిరిజనేతరులకూ త్వరలో పట్టాలు ఇస్తాం అని సీఎం కేసీఆర్ హామీ ఇచ్చారు.

## అక్రమాస్తు కేసుల్లో జగన్‌కు

# తెలంగాణ హైకోర్టు నోటీసు జారీ



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: 2024 అసెంబ్లీ ఎన్నికల్లోవు జగన్ అక్రమాస్తుల కేసులను తేల్చేలా ఆదేశాలివ్వాలని తెలంగాణ హైకోర్టులో హరిరామ జోగయ్య దాఖలు చేసిన పిటిషన్ నువిచారణకు స్వీకరించింది. ప్రజాప్రయోజన వ్యాజ్యం కింద స్వీకరించేందుకు గతంలో రిజిస్ట్రి అభ్యంతరాలు వ్యక్తం చేయడంతో చీఫ్ జస్టిస్ ధర్మాసనం ముందు ప్రస్తావించారు. సీజే జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ ఎన్ వి శ్రావణ్ కుమార్ ధర్మాసనం విచారణ జరిపింది. పిల్ గా పరిగణించేందుకు రిజిస్ట్రీ పేర్కొన్న అభ్యంతరాలపై విచారణ జరిగింది. జోగయ్య తరఫు న్యాయవాది పోలిశెట్టి రాధాకృఎష్ణ వాదనలతో ఏకీభవించిన హైకోర్టు... ప్రజా ప్రయోజన వ్యాజ్యంగా పరిగణించేందుకు అంగీకరించింది. ల పిల్ లో సవరణలను పరిగణలోకి తీసుకున్న హైకోర్టు నెంబరు కేటాయించాలని రిజిస్ట్రీకి ఆదేశాలు ఇచ్చారు. ప్రతివాదులు జగన్, సీబీఐకి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. సీబీఐ కోర్టులో జగన్ కేసుల విచారణ వేగంగా పూర్తయ్యేలా ఆదేశించాలన్న హరిరామ జోగయ్య పిటిషన్ వేశారు. ఇలాంటి పిటిషన్ సుప్రీంకోర్టులో గత శుక్రవారం రఘురామకృఎష్ణరాజు దాఖలు చేశారు. శుక్రవారం జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ ఎస్వీఎన్ భట్టిల ధర్మాసనం విచారణ జరిపింది జగన్ అక్రమాస్తుల కేస్లులో విపరీతమైన జాప్యం ఎందుకు జరుగుతోందని ధర్మాసనం ప్రశ్నించింది. విచారణ ఎందుకు జాప్యం అవుతుందో కారణాలు చెప్పాలని సీబీఐని ఆదేశించింది. సీబీఐ సహా ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది. ఈ పిటిషన్పై తదుపరి విచారణ జనవరికి వాయిదా వేసింది.విపరీతమైన ఆలస్యం జరుగుతున్నందున సీఎం జగన్ ఆస్తుల కేసుల విచారణను వేరే రాష్ట్రానికి మార్చాలని ఎంపీ రఘురామ సుప్రీం కోర్టును ఆశ్రయించారు. తెలంగాణ సీబీఐ కోర్టులో జగన్ కేసులపై విపరీతమైన జాప్యం జరుగుతోందని.. 3071 సార్లు జగన్ కేసును సీబీఐ కోర్టు వాయిదా వేసినట్లు పిటిషన్లో ప్రధానంగా ప్రస్తావించారు. జగన్ ప్రత్యక్షంగా హాజరుకాకుండా సీబీఐ కోర్టు మినహాయింపు ఇచ్చిందని.. వందల కొద్ది డిశ్చార్జి పిటిషన్లు వేసినట్లు పేర్కొన్నారు. వైఎస్ జగన్పై సీబీఐ నమోదు చేసిన 11 కేసులు ఇప్పటివరకు 3,041 సార్లు వాయిదా పడ్డాయని పిటిషన్లో పేర్కొన్నారు. వీటి విచారణ త్వరగా జరిపి నిందితులను శిక్షించాలన్న ఉద్దేశం సీబీఐలో కనిపించట్లేదని.. ఇందులో ప్రధాన నిందితుడిగా ఉన్న జగన్కు ఇష్టానుసారం వాయిదాలు కోరే స్వేచ్ఛనిచ్చారని ప్రస్తావించారు. అందువల్ల ఈ కేసుల విచారణకు అంతు లేకుండా పోతోందని.. ప్రస్తుత పరిస్థితులను బట్టి చూస్తుంటే కేసుల విచారణ ప్రారంభమయ్యే పరిస్థితే కనిపించట్లేదు అంటూ పిటిషన్లో కోర్టుకు వివరించారు. అందువల్ల వెంటనే దేశ సర్వోన్నత న్యాయస్థానం జోక్యం చేసుకుని.. ఈకేసుల విచారణను మరో రాష్ట్రానికి బదిలీ చేయాలని రఘురామ పిటిషన్లో కోరారు. మరో వైపు జగన్, విజయసాయిరెడ్డి ఇద్దరూ బెయిల్ నిబంధనలు ఉల్లంఘిస్తున్నరారని .. బెదిరింపులకు పాల్పడుతూ అవినీతి చేస్తున్నరని .. తమ అక్రమాస్తుల కేసుల్లో సాక్షులను ప్రభావితం చేస్తున్నారని ఆరోపిస్తూ ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరి కూడా ఓ ఫిర్యాదును సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి పంపారు. వారి బెయిల్ రద్దు చేయాలని కోరారు. త్వరలో సీబీఐ కోర్టులో ఇదే విజ్ఞప్తితో పిటిషన్ దాఖలు చేసే ఆలోచనలో ఉన్నారు.

## దొరల తెలంగాణ కావాలో... ప్రజల తెలంగాణ కావాలో

# ప్రజలే తేల్చుకోవాలి



- బీసీ సీఎం అంటున్న బీజేపీ ముందు గుజరాత్‌లో బీసీని సీఎం చేయాలి ● టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: దొరల తెలంగాణ కావాలా.. ప్రజల తెలంగాణ కావాలో తేల్చుకోవాలని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ లో కోట్లు ఉన్నోళ్లకే టికెట్లు ఇస్తారని బీఆరెస్ సన్నాసులు ప్రచారం చేస్తున్నారు.. డబ్బులు లేకపోయినా బొజ్జుకు కాంగ్రెస్ టికెట్ ఇచ్చింది కనిపించడంలేదా అని ప్రశ్నించారు. బుధవారం ఖానాపూర్, ఆదిలాబాద్, రాజేంద్రనగర్ నియోజకవర్గాలలో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభల్లో రేవంత్ రెడ్డి ప్రసంగించారు. తెలంగాణలో బీసీని సీఎం చేస్తామని చెబుతున్న మోదీ... ముందు గుజరాత్ లో బీసీని సీఎం చేయాలి అని చురకలు అంటించారు. నాలుగు రాష్ట్రాల్లో కాంగ్రెస్ అధికారంలో ఉంటే ముగ్గురు బీసీలను సీఎం చేసింది..కానీ 10 రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న బీజేపీ ఒక్క బీసీని సీఎం చేసిందని ఎద్దేవా చేశారు. తెలంగాణలో బీజేపీ కి 100 స్థానాల్లో డిపాజిట్లు రావు అని వ్యాఖ్యానించారు.దళిత, గిరిజనులపై కాంగ్రెస్ కు ఉన్న ప్రేమ ఏ పార్టీకి ఉందదన్నారు రేవంత్ రెడ్డి. ఇందిరమ్మ కంటే ముందు దళితులు, ఆదివాసీలకు ఎవరైనా భూములు ఇచ్చారా..? లేదా అనే విషయాన్ని ఆలోచన చేయాలని కోరారు. కాంగ్రెస్ ఐటీడీఏ ప్రాజెక్టులు ప్రారంభించిందన్నారు. ధరణి పోర్టల్ తీసుకువచ్చి అసైన్డ్ భూములను రాష్ట్ర ప్రభుత్వం లాక్కుంటోందని ఆరోపించారు. బీఆర్ఎస్ దగ్గర నోట్లు ఉంటే.. తమ అభ్యర్థుల దగ్గర ఓట్లు ఉన్నాయని వ్యాఖ్యానించారు.కేసీఆర్, ఆయన తనయుడు కేటీఆర్ కు అబద్దాలు చెప్పడంలో ప్రైజ్ ఇవ్వాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ధరణి తీసేస్తారంటూ కేసీఆర్ తప్పుడు ప్రచారం చేస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. మతి ఉండే మాట్లాడుతున్నారా..? అని ప్రశ్నించారు. రైతుబంధును 2018లో ప్రవేశపెట్టారని, ధరణి పోర్టల్ ను మాత్రం 2020లో తీసుకొచ్చారని, మరి ఆ రెండేళ్లు లబ్ధిదారులకు రైతుబంధు ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. పేదల భూములను కంప్యూటరీకరణ చేయాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించిందన్నారు. ఈ దేశంలో కాంగ్రెస్ పార్టీనే కంప్యూటర్ తెచ్చిందన్నారు. ధరణి స్థానంలో మంచి పోర్టల్ తీసుకొస్తామన్నారు. ఎవరికీ నష్టం జరగకుండా చూస్తామని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ హయంలో ఇచ్చిన భూములకు పట్టాలు ఇస్తామని, వాటిని అమ్ముకునే సౌకర్యం కూడా కల్పిస్తామని చెప్పారు.ఎట్టిపరిస్థితుల్లోనూ ధరణి పోర్టల్ ని బంగాళాఖాతంలో కలుపుతామన్నారు. ధరణి ముసుగులో కేసీఆర్ కుటుంబం హైదరాబాద్ పరిసరాల్లో 10 వేల ఎకరాల భూములను కబ్జా చేసిందని ఆరోపించారు. తెలంగాణ వచ్చినా ఆదిలాబాద్ జిల్లా ప్రజలకు నీళ్లు రాలేదన్నారు. ప్రాణహిత చేవేళ్ల ప్రాజెక్ట్ నిర్మాణ ప్రదేశాన్ని మార్చి ఆదిలాబాద్ జిల్లాకు అన్యాయం చేశారన్నారు. కాంగ్రెస్ ప్రారంభించిన ప్రాణహిత ప్రాజెక్టును కేసీఆర్ దెబ్బ తీశారన్నారు. కాళేశ్వరం పేరిట లక్ష కోట్లు కేసీఆర్ దిగమింగారని ఆరోపించారు. కేసీఆర్ ధన దాహానికి ప్రాణహిత ప్రాజెక్టు బలైందన్నారు. కాంగ్రెస్ కట్టిన కడెం, సదర్మాట్ ప్రాజెక్టులను కేసీఆర్ పట్టించు కోలేదన్నారు. కేసీఆర్ సాధించిన అభివృఎద్ధి రాష్ట్రంలో బెల్టు షాపులను పెంచడమే అని ఎద్దేవా చేశారు.కాంగ్రెస్ వస్తే కరెంటు ఉండదనే తప్పుడు ప్రచారం చేస్తున్నారంటూ బీఆర్ఎస్ నాయకులపై మండిపడ్డారు. దేశంలో వ్యవసాయానికి ఉచిత విద్యుత్ ఆలోచన చేసిందే కాంగ్రెస్ పార్టీ అని వ్యాఖ్యానించారు. వైఎస్ హయంలో రుణమాఫీ చేశామని గుర్తు చేశారు. 24 గంటల కరెంట్ ఇచ్చినట్లు నిరూపిస్తే నామినేషన్ వెయ్యబోమన్నారు. ప్రభుత్వం ఉచిత కరెంట్ పేరుతో వేల కోట్లు దోచుకుందన్నారు. వీరిద్దరి మధ్య నెలకొల్పిన విభేదాలను వెంటనే తొలగిస్తామని తెలిపారు. కాంగ్రెస్ ఏమి చేసిందని కేసీఆర్, కేటీఆర్ మాట్లాడుతున్నారు. కానీ కాంగ్రెస్ తెలంగాణ ఇచ్చిందన్నారు. కాంగ్రెస్ తెలంగాణ ఇచ్చింది కాబట్టే కేసీఆర్, కేటీఆర్ పదవులు అనుభవిస్తున్నారని అన్నారు. తెలంగాణ ఇవ్వకుంటే అడుక్కుతినే వారని చురకలు అంటించారు. బీఆర్ఎస్ దోపిడి చేయలేని రంగమే లేదన్నారు. తెలంగాణ సీఎం చంద్రశేఖర్ రావు రూ.లక్ష కోట్లు దోచుకున్నారని ఆరోపించారు. చివరకు రాష్ట్రాన్ని సర్వనాశనం చేసి దేశాన్ని వదిలి పారిపోతారని అన్నారు.

# గోస పెట్టిన ప్రతిపక్షాలను పాతి పెడదాం



- ఆశీర్వదిస్తే అండగా ఉంటా? అభివృద్ధిలో ముందుంచుతా ● పాతాళ గంగకు పైకి తెచ్చిన ఘనత సీఎం కెసిఆర్‌దే ● రాయపర్తిలో సద్ది భోజనం తినిపించిన హరిజన మహిళా రైతు
- రాగన్న గూడెంలో కత్తి క్రాంతి అనే మహిళ రూ.116/- విరాళం ● ఆకట్టుకుంటున్న రేలారే రెలా ఫేమ్ గంగ, కనకవ్వల జానపద గీతాలు ● మంత్రి ఎర్రబెల్లికి ఘనంగా స్వాగతం

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: 50 ఏళ్లు దేశాన్ని, రాష్ట్రాన్ని పాలించిన కాంగ్రెస్, తాజా పరిపాలనలో బీజేపీ లు ప్రజలను గోస పెట్టాయని, ఆ ప్రతిపక్షాలను పాతాళంలో పాతి పెడదామని పాలకుర్తి నియోజకవర్గ బి అర్ ఎస్ అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రజలకు పిలువునిచ్చారు. ఆ గోడను ఎడబాపిన ఘనత తెలంగాణ సీఎం కెసిఆర్, తెలంగాణ ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు. వరంగల్ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం రాయపర్తి మండలంలోని రాగన్న గూడెం, గణేష్ కుంట తండా, జేతు రామ్ తండా, జింకు రామ్ తండా, కేశవాపురం, ఎర్రగుంట తండా, ఆరెగూడెం, కొలనుపల్లి, పోతిరెడ్డిపల్లి, జయరామ్ తండా, వాంకుడో త్ తండా, పణ్యా నాయక్ తండా లలో మంత్రి బుధవారం విస్తృఎతంగా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మంత్రికి ప్రజలు ఆయా గ్రామాల్లో, తండాల్లో ఘనంగా స్వాగతం పలికారు. రాయపర్తి లో హరిజన మహిళా రైతు సద్ది భోజనం తినిపించి తన ఆప్యాయతను పంచారు.రాజన్న గూడెం లో కత్తి క్రాంతి అనే మహిళ రూ. 116/- లను మంత్రి ఎర్రబెల్లి కి విరాళంగా అందచేశారు.రేలారే రెలా ఫేం గంగ, జానపద గీతాలు పాడే కనకవ్వ లు ప్రచారంలో పాటలు పాడుతూ, ప్రజలను ఉత్తేజ పరిచారు. ఆయా గ్రామాల్లో, తండాల్లో మంత్రి మాట్లాడుతూ, తెలంగాణను ముంచిందే కాంగ్రెస్, బీజేపీ లని ఆరోపించారు. వాళ్ళు పెట్టిన గోస అంతా ఇంతా కాదు. తెలంగాణ అట్టడుగు స్థాయికి దిగజారి, ప్రజలు అణ గారి పోయారన్నారు. కెసిఆర్ నాయకత్వం వహించి తెలంగాణ ఉద్యమాన్ని నడిపి, స్వరాష్ట్రం తెచ్చారని చెప్పారు. ఏళ్ల గోసను ఎడబాపారని చెప్పారు. ఇప్పుడు మళ్ళీ ప్రజల ముందుకు వస్తున్న, మనకు కష్టాలు తెచ్చిపెట్టిన కాంగ్రెస్ కావాలా? బాధలు తీర్చిన బి అర్ ఎస్ కావాలో ప్రజలు తేల్చుకోవాలని చెప్పారు. తాను పాలకుర్తి నియోజకవర్గం ను అద్దం లా తీర్చిదిద్దానని, గతంలో ఎన్నడూ లేనంతగా అభివృఎద్ధి చేశామని చెప్పారు. మోకాళ్ళ లోతు గుంటలను లేకుండా రోడ్లు వేశామని, డబుల్ రోడ్లు చేశామని, అనేక భవనాలు, చెక్ డ్యాములు కట్టి చెరువులు నింపామని, ప్రజలకు సంక్షేమ ఫలాలను అందించామని వివరించారు.

ఆశీర్వదిస్తే అండగా ఉంటా? అభివృఎద్ధిలో ముందుంచుతా!

ఇప్పటికే తాను 7 సార్లు గెలిచానన్న మంత్రి, ప్రజలు మరోసారి ఆశీర్వదిస్తే, సేవ చేసి, అండగా ఉంటామని చెప్పారు. అలాగే పాలకుర్తి నియోజకవర్గాన్ని అభివృఎద్ధిలో ముందుంచుతామని హామీ ఇచ్చారు. పాతాళ గంగకు పైకి తెచ్చిన ఘనత సీఎం కెసిఆర్ దే! అడుగంటిన భూగర్భ జలాలు, సాగు నీరు లేక తీవ్ర కరువు కాటకాలతో తెలంగాణ ప్రజలు విలవిల లాడారని, తెలంగాణ వచ్చాక సీఎం కెసిఆర్ అపర భగీరథుడు గా పాతాళ గంగ ను, భూమి పైకి తెచ్చి, కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి, పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేసి, చెరువులను నింపి, తెలంగాణ ను సీఎం కెసిఆర్ సస్యశ్యామలం చేశారని మంత్రి తెలిపారు.

ఈ ఎన్నికల్లో తనను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కెసిఆర్ నాయకత్వంలో బి అర్ ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృఎద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. అవన్నీ కొనసాగాలంటే తిరిగి బి అర్ ఎస్ ను అధికారంలోకి తేవాలని ఆయన చెప్పారు.మహిళలు మంత్రి బతుకమ్మలు, కోలాటాలు, డప్పులతో, నుదుట కుంకుమ దిద్ది సంప్రదాయ బద్ధంగా స్వాగతం పలికారు. ప్రజలతో మమేకమై, వారితో కలిసి మంత్రి ఉత్సాహంగా, విస్తృఎతంగా పర్యటించారు.ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత గ్రామాల పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అక్కడ అవార్డు ఇస్తారు

# ఇక్కడ అసత్య ప్రచారం




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కేసీఆర్ వచ్చాక మంచినీటి సమస్య తీర్చారని మంత్రి హరీష్ రావు పేర్కొన్నారు. నేడు ఆయన హైదరాబాద్లోని మల్లాపూర్లో మహిళా సమ్మేళనంలో మాట్లాడుతూ హైదరాబాద్ నీటి బిల్లులు కూడా లేవన్నారు. ఇంటింటికి మంచి నీళ్ళు అందించామన్నారు. మిషన్ భగీరథకు కేంద్రం అవార్డుల మీద అవార్డులు ఇచ్చిందన్నారు. కానీ ప్రధాని మోదీ వచ్చి పచ్చి అబద్ధాలు చెప్పారన్నారు.

**మోదీ ఢిల్లీలో అవార్డులు ఇస్తారని...**

హైదరాబాద్కు వచ్చి అసత్య ప్రచారాలు చేస్తున్నారని హరీష్ రావు విమర్శించారు. మన మిషన్ భగీరథ పథకాన్ని కేంద్రంలో ఉన్న బీజేపీ కాపీ కొట్టిందన్నారు. కాంగ్రెస్ హయాంలో గల్లికో పేకాట క్లబ్బులు ఉండేవన్నారు. పేకాట క్లబ్బు నుంచి కోట్ల రూపాయలు కాంగ్రెస్ నేతల జేబుకు వెళ్లేవన్నారు. కాంగ్రెస్ మళ్ళీ అధికారం లోకి వస్తే పేకాట క్లబ్బులు వస్తాయన్నారు. కేసీఆర్ వచ్చాక పేకాట క్లబ్బులను ఉక్కు పాదంతో తొక్కేశారని హరీష్ రావు పేర్కొన్నారు.

# సహాయకుడి వేలుకూ ఇకపై ఇంకు

## తెలంగాణ ఎన్నికల నేపథ్యంలో ఈసీ కీలక నిర్ణయం




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కమిషన్ కీలక నిర్ణయం తీసుకుంది. ఓటు వేయలేని వారికి సహాయకుడిగా వచ్చే వారి కుడి చేతి చూపుడు వేలుకు ఇకపై ఇంకు పెట్టాలని నిర్ణయించింది. సహాయంగా వచ్చే వ్యక్తి కూడా అదే బూత్కు చెందిన ఓటరై ఉండాలని, అతను ఓటు వేశాకే మరొకరికి సహాయకుడిగా వెళ్లాలని ఈసీ స్పష్టం చేసింది. ఓటు వేసేటప్పుడు ఎడమ చేయి చూపుడు వేలుకు ఇంకు పెడతారని వివరించింది. కాగా ఈసారి ఉదయం 5.30 గంటల నుంచే మాక్ పోలింగ్ ప్రారంభిస్తారని, పోలింగ్ ఏజెంట్లుగా సర్పంచ్, వార్డు సభ్యులు కూడా కూర్చోవచ్చునని ఎన్నికల కమిషన్ పేర్కొంది.

# న్యాయం, సత్యమే ఎప్పటికీ గెలిచేది



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: గత ఎన్నికల్లో కరీంనగర్ ప్రజల ఆశీర్వాదంతో గెలిచిన తనపై ప్రతిపక్షాలు చేసిన కుట్రలు వీగిపోయాయని, ప్రజల ఆశీర్వాదంతో నామినేషన్ వేసిన రోజే హైకోర్టు తీర్పు రావడం ఆ దేవుడు సైతం తనకు అండగా ఉన్నాడని భావిస్తున్నానని అన్నారు రాష్ట్ర మంత్రి కరీంనగర్ బిఆర్ఎస్ అభ్యర్థి గంగుల కమలాకర్.ఎన్నికల వ్యయం పెరిగిందని పొన్నం ప్రభాకర్ వేసిన కేసును నేడు హైకోర్టు కొట్టి వేసింది, గతంలో బండి సంజయ్ వేసిన కేసులోనూ హైకోర్టు అతనికి జరిమానా విధించి మొట్టికాయలు వేసిన విషయం విధితమే.ఈ సందర్భంగా కరీంనగర్లో నామినేషన్ వేసిన అనంతరం మంత్రి గంగుల మాట్లాడుతూ న్యాయమే దిక్సూచిగా ప్రజాసేవ కోసం పనిచేస్తున్న తనను కరీంనగర్ ప్రజలు ఇప్పటికే వరుసగా ఐదుసార్లు గెలిపించారని, కౌన్సిలర్ గా, కార్పోరేటర్ గా, మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలవడం వెనక ప్రజలతో తనకున్న సాన్నిహిత్యమే కారణమన్నారు. దీన్ని సహించలేని ప్రతిపక్షాలు కుట్రలతో కేసులు వేస్తే న్యాయం తన పక్షాన ఉంది కాబట్టే వీగిపోతున్నాయి అన్నారు, ఎన్నికల వ్యయమైన, మరేదైనా న్యాయాన్ని, చట్టాల్ని అత్యంత గౌరవించే వ్యక్తిగా ఎల్లప్పుడూ పాటిస్తానన్నారు మంత్రి గంగుల. ఈ తీర్పుతోనైనా ప్రతిపక్షాలు తమ కుత్సిత బుద్ధి వీడి ప్రజాక్షేత్రంలో ప్రజల మన్నన ఉన్న తనను విమర్శించడం మానుకోవాలన్నారు.రాబోయే ఎన్నికల్లోను ముఖ్యమంత్రి కేసీఆర్ సంక్షేమ అభివృఎద్ధి పథకాలే బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపిస్తాయని, కరీంనగర్ లో ప్రజా ప్రతినిధిగా గెలువుల్లో డబల్ హ్యాట్రిక్ కొట్టడం ఖాయమన్నారు.

## శభాష్ దాసు... బీసీల కోసం మీ పోరాటం

# అభినందనీయం

- బీసీల అభ్యున్నతి కోసం కలిసి నడుద్దాం
- బీసీ నాయకుల ఆత్మీయ సమావేశంలో ప్రధాని మోడీ



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణలో బీజేపీ బీసీ ముఖ్యమంత్రి ప్రకటనను స్వాగతిస్తున్నాం బీసీలకు చట్టసభల్లో కనీసం 27 శాతం రిజర్వేషన్లు కల్పించండి.. దాసు సురేశ్ , సానుకూలంగా స్పందించిన ప్రధాని మోదీ. బీసీల ఆత్మగౌరవ సభలో భాగంగా హైదరాబాద్ కి విచ్చేసిన భారత ప్రధాని గౌరవ నరేంద్ర మోడీ ఆత్మీయ ఆహ్వానం మేరకు బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేశ్ తమ ముఖ్య నాయకులతో భారత ప్రధాని మోదీతో అంతరంగిక సమావేశంలో పాల్గొన్నారు.. ఈ సమావేశంలో తెలుగు రాష్ట్రాలలోని బీసీల రాజకీయ సామాజిక ఆర్థిక స్థితి గతులపై ,బీసీల నాయకత్వంపై కొనసాగుతున్న వివక్షను, బీసీలు కోల్పోతున్న అవకాశాలను బీసీల సమగ్రాభివృఎద్ధికై చేపట్టాల్సిన కార్యాచరణను దాసు సురేష్ ప్రధానికి వివరించారు. 75 ఏళ్లుగా దేశంలో బీసీలకు రాజకీయంగా అన్యాయం జరుగుతుందని, చట్టసభల్లో ప్రాథమికంగా 27 శాతం రిజర్వేషన్లు కల్పించడం ద్వారానే బీసీల పట్ల కొనసాగుతున్న నష్టాన్ని నివారించగలమని అది ప్రధాని మోదీ తోనే సాధ్యమని తెలుపడంతో ప్రధాని సానుకూలంగా స్పందిస్తూ ఆ దిశగా ప్రయత్నాలు కొనసాగిస్తున్నామన్నారు.. తెలంగాణలో బీజేపీ బీసీ ముఖ్యమంత్రి ప్రకటనను తాము స్వాగతిస్తున్నామని దాసు సురేశ్ తెలిపారు. బీసీలకు చట్టసభలో రిజర్వేషన్లు, బీసీలకు ప్రత్యేకమైన బడ్జెట్ ( సబ్ ప్లాన్), ప్రభుత్వ బీసీ ఉద్యోగుల క్రీమీలేయర్ ను 8 లక్షల నుండి 15 లక్షలకు పెంపు ,బీసీలకు ప్రత్యేకమైన పారిశ్రామిక విధానం ,బీసీ మంత్రిత్వ శాఖ ,బీసీల కులగణన చేపట్టడం తదితర డిమాండ్లతో కూడిన నివేదికను ప్రధానికి దాసు సురేశ్ అందించారు. బీసీల రాజకీయ అభ్యున్నతి కోసం బీసీ రాజ్యాధికార సమితి చేస్తున్న ప్రయత్నాలను ప్రధాని ప్రత్యేకంగా అభినందించారు.

# సామాజిక సమీకరణలు చేయాలని మోడీ ఆదేశించారు

## ఓబీసీ మోర్చా సోషల్ మీడియా నేషనల్ మెంబర్ పెరిక సురేష్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బీసీ వర్గాలను సంఘటితం చేసి రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావాలని మోదీ ఆకాంక్షించారని, ఓబీసీ మోర్చా సోషల్ మీడియా నెషనల్ మెంబర్ పెరిక సురేష్ తెలిపారు. రాష్ట్రంలో బీసీల్లో సామాజిక వర్గాల వారిగా సమీకరణలు చేయాలని రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిష్ణనెడ్డి, ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ లక్ష్మణ్ను ఆదేశించినట్లు చెప్పారు. బీసీ ముఖ్యమంత్రి నినాదాన్ని ప్రజల్లోకి తీసుకొని వెళ్లాలని ఆదేశించినట్లు తెలిపారు. అత్యధిక జనాభా కలిగిన ముదిరాజ్, యాదవ, కురుమ, గౌడ్, మున్నూరు కావు, పద్మశాలిలతో పాటు గ్రామాల్లో అత్యంత ప్రభావం చూపే నాయి బ్రాహ్మణ, రజక, వడ్డెర, విశ్వకర్మ కులాల వివరాలను తాను ప్రధాని మోదీ దృఎష్టికి తీసుకువచ్చినట్లు చెప్పారు. గత జీహెచ్ఎంసీ ఎన్నికల్లో సామాజిక సమీకరణల ద్వారానే అత్యధిక సీట్లు సాధించగలిగామని తెలిపారు. ఇదే పంథాను ఈ ఎన్నికల్లో కొనసాగించి బీజేపీ అత్యధిక స్థానాలు గెలిచేలా కృఎషి చేయాలని మోదీ ఆదేశించినట్లు పెరిక సురేష్ వివరించారు.

సూర్య
హైదరాబాద్
గురువారం
9 నవంబర్ 2023


## కెసిఆర్, కేజ్రీవాల్ ప్రజలను దోచుకుంటున్నారు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కుమార్తె కల్వకుంట్ల కవిత జైలుకు వెళ్లడం ఖాయమని కేంద్ర మంత్రి అశ్విన్ కుమార్ చౌబే అన్నారు. మీడియా సమావేశంలో మాట్లాడుతూ కేసీఆర్ సర్కార్ లిక్కర్ స్కామ్, కరప్షన్ మీద పడిందన్నారు. ఆప్ తో కలిసి లిక్కర్ స్కామ్ చేస్తోంది. కేజ్రీవాల్, కేసీఆర్.. ఇద్దరూ కలిసి ప్రజలను దోచుకుంటున్నారు.లిక్కర్ స్కామ్ చేసి.. దోచుకుతింటున్నారు.రాష్ట్రాన్ని నరకప్రాయంగా మార్చారు.ముఖ్యమంత్రి కేసీఆర్ కూతురు కవిత లిక్కర్ స్కామ్ లో మునిగారన్నారు.త్వరలోనే శిక్షపడటం ఖాయం. ఆమె జైలుకు వెళ్లడాన్ని ఎవరూ ఆపలేరు. కవితను ఎవరూ కాపాడలేరు.రాష్ట్రంలో చీకటి రోజులు పోయే రోజులు దగ్గరపడ్డాయన్నారు. బీజేపీ అధికారంలోకి రావడం ఖాయం. ప్రధాని మోదీ బీసీ ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.. నెరవేరుస్తారు.గోవా ఎన్నికల్లో కేజ్రీవాల్ 100 కోట్ల అవకతవకలకు పాల్పడ్డారు. మిషన్ భగీరథ పథకంలో కూడా కమీషన్లు తీసుకున్నారు.24 గంటలు నీళ్లు వస్తాయని చెప్పారు.. 4 గంటలు కూడా రావడం లేదు. భాగ్యనగర్.. ను శరాబ్ నగర్ గా చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజలను మద్యానికి బానిసలుగా తయారుచేస్తున్నారు. గత తొమ్మిదిన్నరేళ్లలో.. రాష్ట్ర ప్రభుత్వం చేసిందేమీ లేదు. బీఆర్ఎస్ సర్కారు సింగరేణిని కూడా ఆగం చేశారు.దళితులకు దళిత బంధు ఇస్తామని.. బీఆర్ఎస్ మోసం చేసింది. కళ్యాణ్ లక్ష్మి, డబుల్ బెడ్రూం ఇండ్ల హామీ కూడా నెరవేర్చలేదు.ప్రతి స్కీమ్ లో 30 శాతం కమీషన్ తీసుకుంటున్నారు.ధరణి పోర్టల్ యోజన ద్వారా భూములు లాక్కుంటున్నారు.ధరణి పోర్టల్ కాదు.. ధరణిని దోచుకునే పోర్టల్.తెలంగాణలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ధరణిని రద్దు చేస్తాం.సర్వే చేసి అనంతరం డిజిటలైజేషన్ చేస్తాం.



# టాప్ 3 ఆర్థిక వ్యవస్థల్లో భారత్



● ప్రధానిగా నా మూడో హయాంలో సాధ్యం చేస్తా ● ప్రధాని మోడీ ● మధ్య ప్రదేశ్ దామోహ్ ఎన్నికల సభలో ప్రకటన ● సిగ్గులేని వ్యాఖ్యలు చేశారు.. ఇంకా ఎంత దిగజారుతారు ? ● మహిళల గురించి ఆలోచించే పద్ధతి ఇదేనా? ● అటువంటివారిని జనం గౌరవించాలా?
● నితీశ్ కుమార్‌పై ప్రధాని మోడీ ధ్వజం

భోపాల్ : ప్రధానిగా తన మూడవ హయాంలో దేశాన్ని ప్రపంచంలోని మూడు అగ్రశ్రేణి ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా చేస్తానని ప్రధాని నరేంద్ర మోడీ బుధవారం ప్రకటించారు. మధ్య ప్రదేశ్ శాసనసభకు ఈ నెల 17న ఎన్నికలు జరగనున్నాయి. మధ్య ప్రదేశ్‌లోని దామోహ్ పట్టణంలో ప్రధాని మోడీ ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూ, అవినీతిపై తన పోరును కొనసాగిస్తానని స్పష్టం చేశారు. ఛత్తీస్‌గఢ్. రాజస్థాన్ రాష్ట్రాలలో కాంగ్రెస్‌కు ప్రజలు అధికారం కట్టబెట్టారని, కాని అక్కడి ముఖ్యమంత్రులు 'సట్టా 'బెట్టింగ్'కు పాల్పడుతున్నారని, నల్ల ధనానికి ఆస్కారం కలిగిస్తున్నారని మోడీ ఆరోపించారు. 2014 తరువాత దేశ ఆర్థిక వ్యవస్థ పదవ స్థానం నుంచి ఐదవ స్థానానికి పురోగమించిందని, దేశాన్ని 200 ఏళ్లకు పైగా పాలించిన యునైటెడ్ కింగ్‌డమ్ (యుకె)ను ఆ క్రమంలో వెనుకకు నెట్టిందని మోడీ తెలిపారు.'2014లో మేము అధికారంలోకి వచ్చినప్పుడు దేశ ఆర్థిక వ్యవస్థ పదవ స్థానంలో ఉన్నది. అది క్రమంగా 9, 8, 7, 6 స్థానాలకు పురోగమించింది. కాని ఎవ్వరూ ఆ విషయం గురించి మాట్లాడడం లేదు. దేశ ఆర్థిక వ్యవస్థ ఐదవ స్థానం చేరుకుని, 200 ఏళ్లకు పైగా మన దేశాన్ని పాలించిన యుకెను వెనుకకు నెట్టినప్పుడు ప్రతి ఒక్కరూ విస్మితులై. భారతదేశం వైపు చూడసాగారు' అని ఆయన చెప్పారు. ప్రధానిగా తన మూడవ హయాంలో దేశ ఆర్థిక వ్యవస్థను ప్రపంచంలోని మూడు అగ్రశ్రేణి ఆర్థిక వ్యవస్థలలోకి చేరుస్తానని మోడీ వాగ్దానం చేశారు. లోక్‌సభ ఎన్నికలు వచ్చే ఏడాది జరగవలసి ఉన్న సంగతి విదితమే. పేద ప్రజలకు ఉచిత రేషన్ పథకాన్ని మరి ఐదు సంవత్సరాలు కొనసాగిస్తామన్న తన వాగ్దానంపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారని మోడీ తెలిపారు. 'వారిని ఆ పాపం చేయనివ్వండి. ప్రజలకు మంచి చేయడాన్ని నేను కొనసాగిస్తాను' అని మోడీ చెప్పారు.
బీహార్ సిఎం నితీశ్‌పై ప్రధాని మోడీ ధ్వజం
నితీశ్ కుమార్‌పై ప్రధాని మోడీ ధ్వజం
ఇది ఇలా ఉండగా, జనాభా నియంత్రణ అవసరంపై అసభ్యకర వ్యాఖ్యలు చేసి బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్‌పై ప్రధాని మోడీ విరుచుకుపడ్డారు. మహిళల గౌరవానికి భంగం కలిగేలా నితీశ్ అసభ్యకర వ్యాఖ్యలు చేశారు. మహిళలు చదువుకున్నవారైతే గర్భం రాకుండా శృంగారం ఎలా చేయాలో తెలుస్తుందని అసెంబ్లీ సాక్షిగా నితీశ్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. దీనితో ఆయనపై తార స్థాయిలో విమర్శలు వచ్చిపడుతున్నాయి. తాజాగా ప్రధాని నరేంద్ర మోడీ సైతం నితీశ్ కుమార్‌పై నిప్పులు చెరిగారు. బుధవారం మధ్య ప్రదేశ్‌లో నిర్వహించిన ప్రచార సభలో ప్రధాని మోడీ మాట్లాడుతూ, 'ఇండియా కూటమికి చెందిన ఒక ప్రముఖ నాయకుడు (నితీశ్ కుమార్‌ను ఉద్దేశిస్తూ) అసెంబ్లీలో సిగ్గు లేకుండా అసభ్య పదజాలం వాడారు. ఇండియా కూటమిలోని ఏ ఒక్క నాయకుడూ ఆ వ్యాఖ్యలను ఖండించలేదు. వాళ్లు ఇంకా ఎంత నీచంగా దిగజారిపోతారు. దేశాన్ని అవమానంపాలు చేస్తున్నారు. అసెంబ్లీలో తమ తల్లులు, చెల్లెళ్లు మధ్యే సిగ్గుమాలిన పదజాలం వాడారు. అసలు మహిళల గురించి ఆలోచించే పద్ధతి ఇదేనా? అటువంటి వాళ్లు దేశం కోసం పని చేయగలరా? అటువంటి వ్యక్తులను మీరు (ప్రజలు) గౌరవించాలా?' అని మండిపడ్డారు. అటు, బీజేపీ సైతం 2024 లోక్‌సభ ఎన్నికల సమయంలో వోటు వేసేటప్పుడు నితీశ్ కుమార్ చేసిన వ్యాఖ్యలను గుర్తు చేసుకోవాలని కోరింది.

### నితీశ్ స్పీచ్ వినలేక అసెంబ్లీ బయటికొచ్చి

## మహిళా ఎమ్మెల్యే కంట తడి



పాట్నా : నిండు సభలో బీహార్ ముఖ్యమంత్రి నోటి వెంట అటువంటి ప్రసంగం వినలేక పోయానని బీజేపీ ఎమ్మెల్యే నివేదితా సింగ్ చెప్పారు. తనతో పాటు ఏడెనిమిది మంది మహిళా సభ్యులు అప్పుడు అసెంబ్లీలో ఉన్నారని ఆమె తెలియజేశారు. 'తమ నేత ప్రసంగాన్ని వినాలని వారు అనుకోవచ్చు. దానికి నాకు ఏమీ అభ్యంతరం లేదు. కానీ ఆ మాటలు మాత్రం నేను వినలేక పోయా' అంటూ నివేదిత కన్నీటిపర్యంతమయ్యారు. మహిళలు అందరినీ ముఖ్యమంత్రి బహిరంగంగా, అసెంబ్లీ వేదికగా అవమానించారని ఆమె చెప్పారు. నితీశ్ ప్రసంగం సెక్స్ ఎడ్యుకేషన్ అంటూ ఉప ముఖ్యమంత్రి తేజస్వీ యాదవ్ సమర్థించడాన్ని నివేదిత తప్పు పట్టారు. 'మూసిన గది తలుపుల వెనుక ఏమి జరుగుతుందో ఈ రోజుల్లో అందరికీ తెలుసు. యువత స్మార్ట్ ఫోన్లు వాడుతున్నారు, యూట్యూబ్ చూస్తున్నారు. సెక్స్ ఎడ్యుకేషన్ తెలియంది ఎవరికి? ఆయన (నితీశ్) ఎవరు బోధించడానికి?' అని ఎమ్మెల్యే నివేదిత మీడియా ముందు తీవ్రంగా మండిపడ్డారు. మన వెంట ఉండే వారి ప్రభావం మనపై తప్పకుండా పడుతుందని ఎమ్మెల్యే చెప్పారు. ఇంజనీరింగ్ పూర్తి చేసిన నితీశ్ కుమార్ పదవ తరగతి కూడా పాస్ కాని తేజస్వీ యాదవ్ సహవాసంలో ఇలా తయారయ్యారని నివేదిత విమర్శించారు.

## పాలస్తీనా అధ్యక్షుడు మహ్మద్ అబ్బాస్ కాన్వాయ్‌పై దాడి

గాజా : పాలస్తీనా అధ్యక్షుడు మహ్మద్ అబ్బాస్ కాన్వాయ్‌పై వెస్ట్ బ్యాంక్‌లో దాడి జరిగింది. ఈ ఘటనలో ఆయన అంగరక్షకుల్లో ఒకరు మృతి చెందాడు. సన్స్ ఆఫ్ అబు జందాల్ అనే తిరుగుబాటు సంస్థ ఈ దాడికి బాధ్యత ప్రకటించింది. గాజాపై బాంబుల వర్షం కురిపిస్తున్న ఇజ్రాయెల్‌పై చర్యలు తీసుకోవాలని అబ్బాస్‌కు ఈ గ్రూప్ 24 గంటల సమయం ఇస్తూ అల్టిమేటం జారీ చేసింది. అది కాస్తా ముగియడంతో దాడికి పాల్పడింది. గాజాపై ఇజ్రాయెల్ దాడులకు సంబంధించి స్పష్టమైన ప్రణాళిక రూపొందించాలని, ఇజ్రాయెల్ ఆక్రమణపై పూర్తి స్థాయి యుద్ధం ప్రకటించాలని సన్స్ ఆఫ్ అబు జిందాల్ గ్రూప్ డిమాండ్ చేస్తూ అధ్యక్షుడు అబ్బాస్‌కు 24 గంటల సమయం ఇచ్చింది. ఆక్రమిత వెస్ట్ బ్యాంక్‌ను పాలిస్తున్న పాలస్తీనియన్ లిబరేషన్ ఆర్గనైజేషన్ (పీఎల్‌వో)కు అబ్బాస్ చైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. అమెరికా విదేశాంగ శాఖ మంత్రి ఆంటోనీ బ్లింకెన్‌తో వెస్ట్ బ్యాంక్‌లో అబ్బాస్ సమావేశమైన తరువాత ఈ దాడి జరగడం గమనార్హం. ఇజ్రాయెల్ దాడులు ఆపేలా చూడాలని ఈ సందర్భంగా బ్లింకెన్‌ను అబ్బాస్ కోరారు.

# బీహార్ సీఎం క్షమాపణలు



● ఆ వ్యాఖ్యలు వెనుకకు తీసుకుంటున్నట్లు వెల్లడి
● అసెంబ్లీలో సీఎం సెక్స్ ఎడ్యుకేషన్ స్పీచ్‌పై బీహార్‌లో రచ్చ ● సభలో స్పీకర్ పోడియం వద్ద బీజేపీ సభ్యుల ఆందోళన ● నితీశ్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్

పాట్నా : బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ మహిళలకు క్షమాపణ చెప్పారు. అసెంబ్లీలో తన స్పీచ్‌పై ఆయన బుధవారం మీడియా ముందు స్పందించారు. తన వ్యాఖ్యలను వెనుకకు తీసుకుంటున్నట్లు నితీశ్ తెలిపారు. ఎవరినీ కించపరచాలని అనుకోలేదని, సెక్స్ ఎడ్యుకేషన్ ప్రాముఖ్యాన్ని చెప్పే క్రమంలో అలా మాట్లాడానని ఆయన వివరించారు. ఏది ఏమైనా తన స్పీచ్‌తో బాధపడిన మహిళలకు క్షమాపణలు చెబుతున్నట్లు నితీశ్ తెలిపారు. అసెంబ్లీలో ముఖ్యమంత్రి నితీశ్ స్పీచ్‌పై ప్రతిపక్ష బీజేపీ సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు. బుధవారం స్పీకర్ పోడియం వద్దకు వెళ్లి ఆందోళన చేశారు. నితీశ్ వెంటనే ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రతిపక్ష సభ్యుల ఆందోళనపై నితీశ్ కుమార్ స్పందిస్తూ, ప్రతిపక్ష ఎమ్మెల్యేల అభ్యంతరాలపై మీడియా ముందే వివరణ ఇచ్చినట్లు తెలిపారు. నితీశ్ కుమార్ స్పీచ్ చూసి ఇటువంటి వ్యక్తి మన ముఖ్యమంత్రి అయినందుకు సిగ్గు పడుతున్నామని బీజేపీ నేతలు విమర్శించారు. అసెంబ్లీలో ఆయన మాటలు విన్న వారందరూ సిగ్గుతో తలదించుకోవలసిన పరిస్థితి తలెత్తిందని వారు మండిపడ్డారు. నితీశ్ మైండ్ పని చేయడం లేదని, ఆయన స్టేట్‌మెంట్ మరీ థర్డ్ గ్రేడ్‌గా ఉందని వారు విమర్శించారు. ముఖ్యమంత్రి స్పీచ్‌పై జాతీయ మహిళా కమిషన్ (ఎన్సీడబ్ల్యూ) కూడా స్పందించింది. ఆయన వ్యాఖ్యలు మహిళలను కించపరిచేలా ఉన్నాయని ఎన్సీడబ్ల్యూ చైర్‌పర్సన్ రేఖా శర్మ అన్నారు. సీ గ్రేడ్ సినిమాల్లో వాడే భాషను ముఖ్యమంత్రి అసెంబ్లీలో ఉపయోగించారని ఆమె విమర్శించారు. ముఖ్యమంత్రి నితీశ్ వ్యాఖ్యలను ఖండిస్తున్నామని, ఆయన వెంటనే మహిళలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని రేఖా శర్మ డిమాండ్ చేశారు.
జనాభా నియంత్రణపై బీహార్ సీఎం స్పీచ్ వల్గర్ : ప్రతిపక్షాలు
బీహార్ అసెంబ్లీలో దుమారం రేగింది. నిండు సభలో సాక్షాత్తు ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ వల్గర్‌గా మాట్లాడారని ప్రతిపక్ష నేతలు మండిపడుతున్నారు. జనాభా నియంత్రణపై ఆయన చేసిన ప్రసంగాన్ని తీవ్రంగా ఆక్షేపిస్తుండగా.. అదంతా సెక్స్ ఎడ్యుకేషన్ అని ఉప ముఖ్యమంత్రి తేజస్వీ యాదవ్ సమర్థించారు. బీహార్‌లో ప్రస్తుతం చర్చనీయంగా మారిందీ అంశం. ఇంతకీ ఏమి జరిగింది అంటే... అసెంబ్లీ సమావేశాలలో సీఎం నితీశ్ కుమార్ మాట్లాడుతూ జనాభా నియంత్రణ అంశాన్ని ప్రస్తావించారు. జనాభా నియంత్రణ విషయం విషయంలో మహిళలే చొరవ తీసుకోవాలని ఆయన సూచించారు. ఇక్కడి వరకు బాగానే ఉన్నా ఆ తరువాత నితీశ్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరంగా ఉన్నాయి. ముఖ్యమంత్రి ఇదంతా మాట్లాడుతుంటే అధికార పార్టీ ఎమ్మెల్యేలు నవ్వుతున్న వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. నితీశ్ వ్యాఖ్యలపై ఉప ముఖ్యమంత్రి తేజస్వీ యాదవ్ అసెంబ్లీ బయట మీడియాకు వివరణ ఇచ్చే ప్రయత్నం చేశారు. అదంతా సెక్స్ ఎడ్యుకేషన్ అని, ప్రస్తుతం స్కూలు విద్యార్థులు కూడా దానిని చదువుకుంటున్నారని తేజస్వీ చెప్పారు. ముఖ్యమంత్రి మాటలను తప్పుగా అర్థం చేసుకోవడం సరి కాదని తేజస్వీ అన్నారు.

## జనసేన అభ్యర్థులకు బీ ఫారాలు అందజేసిన పవన్ కళ్యాణ్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో జనసేన అభ్యర్థులకు జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ బుధవారం బీఫారాలు అందజేశారు. ఎన్డీయే లో భాగస్వామి అయిన జనసేన తెలంగాణ రాష్ట్రంలో బిజెపి జనసేన పొత్తుతో ఎన్నికలకు వెళ్తుంది. ఈ మేరకు జనసేన పార్టీ తరవున తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో పోటీ చేస్తున్న 8 మంది అభ్యర్థులకు బి ఫారాలు అందించారు. కూకట్ పల్లి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్, తాండూర్ వేమూరి శంకర్ గౌడ్, కోదాడ మేకల సతీష్ రెడ్డి, నాగర్ కర్నూల్ వంగ లక్ష్మణ్ గౌడ్, ఖమ్మం మిర్యాల రామకృష్ణ, కొత్తగూడెం లక్కినేని సురేందర్ రావు, వైరా (ఎస్టి) డాక్టర్ తేజావత్ సంపత్ నాయక్, అశ్వారావుపేట ఎస్సీ (ఎస్టీ) మూయబోయిన ఉమాదేవి లను అభ్యర్థులుగా నియమించారు.

# ఇండోనేషియాలో భూకంపం



● రిక్టర్ స్కేల్‌పై 6.9గా నమోదు ● జారీ కాని సునామీ హెచ్చరికలు ● ప్రాణ, అస్తి నష్టంపై సమాచారం లేదు

జకార్తా : ఇండోనేషియాను మరొక సారి భూకంపం వణికించింది. ఆగ్నేయ ఆసియా ద్వీప దేశమైన ఇండోనేషియాలో భూకంపం తీవ్రత రిక్టర్ స్కేలుపై 6.9గా నమోదు అయింది. ప్రాణ నష్టం లేదా ఆస్తి నష్టంపై ఎటువంటి సమాచారమూ లేదు. నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ ప్రకారం, ఇండోనేషియాలోని బాండా సముద్ర ప్రాంతంలో బుధవారం ఉదయం 10.23 గంటలకు 6.9 తీవ్రతతో భూకంపం సంభవించింది. యునైటెడ్ స్టేట్స్ జియోలాజికల్ సర్వే ప్రకారం ఎటువంటి సునామీ హెచ్చరికలూ జారీ చేయలేదు. భూకంపం ఇండోనేషియాలోని అంబన్‌కు ఆగ్నేయంగా 370 కిమీ (229.9 మైళ్ళు), యూరోపియన్ మెడిటరేనియన్ సీస్మోలాజికల్ సెంటర్ ప్రకారం, 146 కిమీ లోతులో అంచనా వేశారు. ఇండోనేషియా వాతావరణ శాఖ క్లైమాటోలాజికల్, జియోఫిజికల్ ఏజెన్సీ, లేదా బిఎంకెజి ప్రకారం, ద్వీపసమూహంలోని తానింబర్ దీవులలోని సౌమ్లాకి పట్టణంలో ఈ ప్రకంపనలు మధ్యస్తంగా కనిపించాయి. పసిఫిక్ రింగ్ ఆఫ్ ఫైర్ వెంబడి ఉన్న ఇండోనేషియా సాధారణ భూకంపాలను ఎదుర్కొంటుంది. ఈ భౌగోళిక దృగ్విషయం, జపాన్ నుంచి ఆగ్నేయాసియా మీదుగా, పసిఫిక్ బేసిన్ అంతటా విస్తరించి. దీనితో అక్కడ భూకంపాలు వస్తున్నాయి. 2022 నవంబర్‌లో ఇండోనేషియాలోని ప్రధాన ద్వీపమైన జావాలో ఉన్న అత్యధిక జనాభా కలిగిన పశ్చిమ జావా ప్రావిన్స్‌లో 5.6–తీవ్రతతో కూడిన శక్తిమంతమైన భూకంపం సంభవించింది. ఆ విధ్వంసకర ఘటనలో 602 మంది ప్రాణాలు కోల్పోయారు. 2004లో సుమత్రా తీరాన్ని 9.1 తీవ్రతతో భారీ భూకంపం తాకింది. అది విస్తృత వినాశనానికి కారణమైన సునామీని ప్రేరేపించింది. ఆ విపత్తు ఈ ప్రాంతంలో సుమారు 2.20 లక్షల మంది ప్రాణాలను బలిగొంది. ఒక్క ఇండోనేషియాలోనే 170,000 మంది మరణించారు. నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ ప్రకారం, ఇండోనేషియాలోని బాండా సముద్ర ప్రాంతంలో బుధవారం ఉదయం 10.23 గంటలకు 6.9 తీవ్రతతో భూకంపం సంభవించింది.

## కాంగ్రెస్ నాయకుల ఇళ్లపైనే ఐటీ సోదాలు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తనపైనా, తన కుటుంబం పైనా ఐటీ దాడులకు అవకాశముందని పాలేరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం ఖమ్మంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ నాయకుల ఇళ్లపై ఐటీ సోదాలు జరగవచ్చునని అనుమానం వ్యక్తం చేశారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ఒక్కటై తనపై ఐటీ దాడులకు ప్రయత్నిస్తున్నాయన్నారు. ఎన్నికల వరకు కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఇలాంటి ఇబ్బందులు తప్పవన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరడానికి ముందే ఈ పార్టీలో చేరితే బీజేపీ లేదా బీఆర్ఎస్ ఇబ్బంది పెడుతుందని ఉహించానన్నారు.కేసీఆర్ అవినీతి వల్లే కాళేశ్వరం ప్రాజెక్టు లీకులు వెంటాడుతున్నాయన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు, మేడిగడ్డ బ్యారేజీ వైఫల్యాల గురించి కేంద్ర సంస్థలు నివేదిక ఇచ్చినా చర్యలు తీసుకోలేదన్నారు. కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే బాధ్యులపై వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. కొందరు పోలీసులు, అధికారులు బీఆర్ఎస్ తొత్తులుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఎన్నికల తర్వాత కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

### బీసీ ముఖ్యమంత్రి పదవి కంటే

## ప్రజలకు బిసి బిల్లు ముఖ్యం



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తెలంగాణ రాష్ట్రానికి బీసీని ముఖ్యమంత్రి చేస్తామని ప్రకటించారు. తెలంగాణ బీసీ ప్రజలు బీసీ ముఖ్యమంత్రి పదవి కంటే – చట్టసభలలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు పెట్టి, పార్లమెంటులో బీసీ బిల్లు పెట్టాలని గత 30 సంవత్సరాలుగా ఉద్యమాలు చేస్తున్నారని రాజ్యసభ సభ్యులు, జాతీయ బి.సి సంక్షేమ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి లేఖ రాశారు. ఇటీవల మహిళ బిల్లు పార్లమెంటులో పెట్టినప్పుడు బీసీ మహిళలకు సబ్ కోటా పెట్టినప్పుడు బిఆర్ఎస్ – ఎస్ పి ఆర్ జె డి – డి ఎం కె వైఎస్ఆర్సిపి, అన్న డీఎంకే తో సహా రాజకీయ పార్టీలు బీసీల పక్షాన పార్లమెంటులో మద్దతుగా మాట్లాడారు. అన్ని రాజకీయ పార్టీలు బీసీ బిల్లుకు మద్దతు యున్నవి. అన్ని పార్టీలు బిసి బిల్లుకు మద్దతు తెలిపినప్పుడు బిజెపి పార్టీకి ఉన్న అవరోధం ఏమిటని ప్రశ్నించారు. బి.సి అభివృద్ధికి ఏజెండా ముఖ్యం. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం బీసీల అభివృద్ధి పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న కేంద్రంలో బీసీలకు ఒక ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలి. ఏటా రెండు లక్షల కోట్ల బడ్జెట్ కేటాయించి జాతీయ స్థాయిలో స్కాలర్ షిప్ పథకం, ఫీజు రీయంబర్స్ మెంట్ పథకం, గురుకుల పాఠశాలలు, హాస్టళ్ళు, స్టడీ సర్కిల్స్, బీసీలకు ప్రతి కుటుంబానికి 10 లక్షల బీసీ బంధు పథకం ప్రవేశపెట్టాలని ప్రధానమంత్రిని కోరారు. దేశంలోని అనేక రాష్ట్రాలలో బీసీ ముఖ్యమంత్రులు తమిళనాడులో స్టాలిన్, బిహార్ లో నితీష్ కుమార్, కర్ణాటకలో సిద్ధరామయ్య, మధ్యప్రదేశ్ లో శివరాజ్ సింగ్ చౌహన్, రాజస్థాన్ లో అశోక్ గెహ్లాట్, ఛత్తీస్ గడ్ లో భూపేష్ బెగెల్ తదితరులు. బీసీ వర్గానికి చెందిన వారు బిహార్, తమిళనాడు లో రిజర్వేషన్లు పెంచారు. కానీ ఫీజు రీయింబర్స్ మెంట్, గురుకుల పాఠశాలలో, హాస్టళ్ళు పెట్టడం లేదు. బీసీల విద్య, ఉద్యోగ, ఆరోగ్య, రాజకీయ అభివృద్ధికి ఎజెండాతో ముందుకు పోవాలని కోరారు.

# పారిశ్రామికవేత్తలు ఆలోచించండి



● తెలంగాణను అభివృద్ధి చేసింది ఎవరు? ● కర్నాటక డిప్యూటీ సీఎం తప్పు మాట్లాడుతున్నారు ● తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్నారు ● పారిశ్రామికవేత్తలు బీఆర్ఎస్ కు మద్దతు ఇవ్వండి మంత్రి కేటీఆర్

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి:పారిశ్రామికవేత్తలు మీరు కూడా సామాన్య పౌరుడిగా ఆలోచించాలని ఐతి వురపాలక శాఖ మంత్రి కేటీఆర్ అన్నారు.సోమాజిగూడలోని ది పార్క్ హోటల్ తెలంగాణ ఇండస్ట్రీలిస్ట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో పారిశ్రామికవేత్తలతో ఇంటరెక్టివ్ మీటింగ్ కి ఐటీ వురపాలక శాఖ మంత్రి కే తారక రామారావు హాజరయ్యారు. ఎన్నికల పిల్లలకు పరీక్షలు వచ్చినప్పుడు ఎలా ఉంటుందో తమకు అలాగే ఉంటుందని, తెలంగాణ ప్రభుత్వం తొమ్మిదిన్నర సంవత్సరాలు పని చేస్తూనే ఉందన్నారు.తొమ్మిదన్నర సంవత్సరాలు తెలంగాణ లో ఏమి జరిగింది, మాకు ఎందుకు ఓటు వేయాలో ఇక్కడికి పూర్తి రాజకీయ నాయకుడుగానే వచ్చిన, మీ మద్దతు కోసం పారిశ్రామికవేత్తలాగా కాకుండా ఒక్క పౌరిడిగా ఆలోచన చేయండని అన్నారు. తెలంగాణ వచ్చిన తరవాత కేసీఆర్ ను ఎంత మంది ఎన్ని మాటలు అన్నారో గుర్తు చేసుకోండి,పరిపాలన రాదు, కరెంట్ ఉండదు ఆంధ్ర వాళ్ళను వెల్లగొడతారు అని, గొడవలు జరుగుతాయి అని అన్నారు. భూములు విలువ పడిపోతుందని, కొంత మందికి అనుమానాలు, అపోహలు ఉండేవని అన్నారు. పరిశ్రమలకు టైం బాండ్ పర్మిషన్స్ ఇస్తున్నారా అని ఆనాడు సీఎం కేసీఆర్ గారు అధికారులును అడిగితె సరైన సమాధానం రాలేదన్నారు. రెండు రోజులు పాటు పవర్ హాలిడే ఉంటే కార్మికులు ఎలా బ్రతుకుతారు అని అన్నారు. పవర్ సమస్య ఎంత తీవ్రంగా ఉండే తెలంగాణ లో ఆనాడు 10 నిముషాలు కరెంట్ పోతే ఇప్పుడు తట్టుకోలేపోతున్నారు. కర్ణాటక డిప్యూటీ సీఎం వచ్చారు, పాపం అయినాకి స్క్రిప్ట్ ఇవ్వలేదు, కర్ణాటక లో 5 గంటలు కరెంట్ ఇస్తున్నాం అంటే కింద ఉన్న వారు నవ్వుతున్నారు.భారత దేశంలో అత్యధిక తలసరి ఆదాయం 3లక్షలు 17 వేలు దాకా ఉందని, 2014 కు ముందు నగర్ శివరాలు 14 రోజులకు ఒక్కసారి నీరు వచ్చేవి అని అన్నారు. ఇప్పుడు రోజు వస్తున్నాయ్. మా ఆలోచన లు ఇంకా ఉన్నాయి 24 గంటలు నీళ్లు ఇవ్వాలి అనేది ఆలోచన అని అన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి కూడా ఇక్కడకి పరిశ్రమల వస్తున్నాయ్ అంటే స్టేబుల్ గవర్నమెంట్ ఉండటం వలన ప్రభుత్వం స్థిరత్వం లేకపోతే ముందుగా దెబ్బ తినేది పరిశ్రమలేనన్నారు. అధికారంలోకి వేరే వాళ్ళు వస్తే వాళ్ళు ఢిల్లీకి వెళ్లి వాళ్ళ పర్మిషన్ తీసుకోవాలి, వాళ్ళని ఒప్పించాలన్నారు.అవినీతి లేకుండా తమ ప్రభుత్వం పరిశ్రమలకు ప్రోత్సహం అందించిందని, రెండు రోజులు పాటు పవర్ హాలిడే ఉంటే కార్మికులు ఎలా బ్రతుకు తారు అని అన్నారు.పవర్ సమస్య ఎంత తీవ్రంగా ఉండే తెలంగాణ లో ఆనాడు,10 నిముషాలు కరెంట్ పోతే ఇప్పుడు తట్టుకోలేపోతున్నారు. కర్ణాటక డిప్యూటీ సీఎం వచ్చారు, పాపం అయనకి స్క్రిప్ట్ ఇవ్వలేదు, కర్ణాటక లో 5 గంటలు కరెంట్ ఇస్తున్నాం అంటే కింద ఉన్న వారు నవ్వుతున్నారు.భారత దేశంలో అత్యధిక తలసరి ఆదాయం 3లక్షలు 17 వేలు దాకా ఉందనీ,2014 కు ముందు నగర్ శివా రాలు 14 రోజులకు ఒక్కసారి నీరు వచ్చేవన్నారు. మా ఆలోచన లు ఇంకా ఉన్నాయి 24 గంటలు నీళ్లు ఇవ్వాలి అనేది ఆలోచన,మీరు చూసింది ట్రైలర్ మాత్రేమే ఇంకా చాలా ఉందన్నారు.2014కు ముందు భూములు ధరలు ఎలా ఉన్నాయి, ఇప్పుడు ఎలా ఉన్నాయన్నారు.

## తిరుమల సమాచారం

### విశ్రాంతి మండపం పునర్నిర్మాణంపై

## పురావస్తు శాఖకు లేఖ రాశాం

### టీటీడీ ఈవో ఏవి ధర్మారెడ్డి



తిరుమల మేజర్ న్యూస్ : అలిపిరి నడకమార్గం ప్రారంభంలో పాదాల మండపం వద్ద ఉన్న ఒక విశ్రాంతి మండపం కూలిపోయే స్థితిలో ఉందని, మరమ్మతులు చేయడానికి వీలు లేకపోవడం వల్ల పునర్నిర్మాణం తప్పనిసరి అని సాంకేతిక నిపుణులు నివేదిక సమర్పించారని టీటీడీ ఈవో ఏవి.ధర్మారెడ్డి తెలిపారు. తిరుపతిలోని శ్రీ పద్మావతి చిన్నపిల్లల హృదయాలయంలో బుధవారం విలేఖరి అడిగిన ప్రశ్నకు ఈవో సమాధానమిస్తూ ఈ మండపం నిర్మాణం చేపట్టే సమయంలో కొందరు వ్యక్తులు పురావస్తు శాఖ అనుమతి తీసుకుని నిర్మించాలని వ్యక్తీకరించారని చెప్పారు. ఈ అంశాన్ని దృష్టిలో ఉంచుకుని ఆర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియాకు లేఖ రాశామని, పురావస్తు శాఖ అనుమతి అవసరమా లేదా తెలియజేయాలని కోరామని తెలియజేశారు. పురావస్తు శాఖ అనుమతి అవసరమైతే అనుమతులు ఇవ్వాలని, లేకపోతే టీటీడీనే పునర్నిర్మిస్తుందని లేఖలో తెలియజేశామన్నారు. పురావస్తు శాఖ అనుమతి ఇచ్చాక పురాతన విశ్రాంతి మండపంలోని రాతి స్తంభాలను, పైకప్పులో ఉన్న రాతిబండలను, ఉపయోగకరంగా ఉన్న మెటీరియల్ను తిరిగి ఉపయోగించడం జరుగుతుందన్నారు. ఉపయోగకరంగా లేని మెటీరియల్ స్థానంలో కొత్త వాటిని ఉపయోగించి యథాతథంగా మండపాన్ని పునర్నిర్మించాలని టీటీడీ నిర్ణయించిందని తెలిపారు. తిరుమలలోని పార్వేట మండపం, అలిపిరి పాదాల వద్దగల విశ్రాంతి మండపం పురావస్తు శాఖ పరిధిలో లేవని, పురావస్తు శాఖ జాబితాలో లేని వాటికి టీటీడీనే మరమ్మతులు చేపట్టి నిర్వహిస్తోందన్నారు. పార్వేట మండపం కూలిపోయే స్థితిలో ఉంటే రాతి మండపాన్ని పునర్నిర్మించామని, పాత మండపంలోని శిల్పాలను, కళాఖండాలను అదేరీతిలో కొత్త మండపంలో ఏర్పాటు చేశామని చెప్పారు. కొత్త మండపాన్ని కొద్దిగా ఎత్తు పెంచి స్వామివారు వేంచేపునకు, ఉత్సవాలు నిర్వహించేందుకు అనుకూలంగా ఉండేలా తయారు చేశామని వివరించారు. రాతి మండపాన్ని రాతి మండపంగానే పునర్నిర్మించడం జరిగిందని, పురావస్తు శాఖ నిబంధనలను పాటించామని తెలియజేశారు.

సూర్య
features@suryaa.com
కలర్స్
LIFE IS A RAINBOW
సూర్య
హైదరాబాద్
గురువారం
9 నవంబర్ 2023




# ఆ ముగ్గురిలో ఎవరు?

# బిసి సీఎం

## ప్రధాని నోట తెలంగాణ బిసీ సిఎం మాట

## రేసులో బండి, ఈటల, డా.లక్ష్మణ్

*కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా ఓబీసీ కార్డు ప్రయోగిస్తుంటే, బిజెపి తెలంగాణలోనే ఎక్కువగా సామాజిక న్యాయం, ఓబీసీ కోటా విషయాలను ప్రస్తావిస్తుంది. హైదరాబాదు లాల్ బహదూర్ స్టేడియంలో జరిగిన బీసీ ఆత్మగౌరవ సభలో ప్రధాని నరేంద్ర మోడీ ఉపన్యాసం మొత్తం బీసీ కోటా చుట్టూనే తిరిగింది. పదేళ్ల క్రితం దేశంలో తొలి బీసీ ప్రధానిగా తాను పదవీ బాధ్యతలు చేపట్టానని, కేంద్రంలోని తమ ప్రభుత్వంలో **27** మంది ఓబీసీ మంత్రులు, **85** మంది ఓబీసీ ఎంపీలు, బిజెపి పాలిత రాష్ట్రాల్లో **365** మంది ఓబీసీ ఎమ్మెల్యేలు, **65** ఓబిసి ఎమ్మెల్సీలు ఉన్నారని ప్రధాని మోడీ ఎంతో గర్వంగా చెప్పుకున్నారు. అంతేకాదు బీసీ నేషనల్ కమిషన్‌కు రాజ్యాంగ స్టేటస్‌ను కల్పిస్తున్నట్టు, దేశంలో బీసీలు గౌరవప్రదమైన, ఆత్మ నిర్భరతతో కూడిన జీవితాన్ని సాగించేందుకు తాము ప్రవేశపెట్టిన అనేక పథకాలను మోడీ ఏకరవు పెట్టారు. అన్నిటికంటే ముఖ్యంగా తెలంగాణలో బీసీ వ్యక్తిని ముఖ్యమంత్రిని చేయడానికి తమ పార్టీ కట్టుబడి ఉందని చెబుతూ, ఈ విషయంలో ప్రత్యర్థి పార్టీలకు ప్రధాని ఒక సవాలు కూడా విసిరారు.*

దేశవ్యాప్తంగా అగ్ర వర్ణాల అండదండలు ఎక్కువగా ఉన్న బిజెపికి ఇప్పుడు పఠిస్తున్న బీసీ మంత్రం నిజంగా అమలు చేసే చిత్తశుద్ధి ఉందా లేదా అనేది ముందు ముందు చూడా లి. తెలంగాణలో బిజెపి ప్రయోగిస్తున్న బీసీ అస్త్రం ఎంతవరకు వర్క్ అవుట్ అవుతుందో అప్పుడే చెప్పలేం.

ఎన్నికల ముందే సిఎం అభ్యర్థిని ఎన్నుకొని ప్రచారానికి వెళ్లలా ? లేదా ఎన్నికల్లో ఫలితాలను బట్టి సిఎం అభ్యర్థి విషయంలో ఆలోచించలా అనే కన్ఫ్యూజన్ ఆ పార్టీ అధిష్టానంలో నెలకొన్నట్లు తెలుస్తోంది.ప్రస్తుతం పార్టీ నుంచి ముగ్గురు నేతలు సిఎం అభ్యర్థి రేస్‌లో ఉన్నారు. మాజీ అధ్యక్షుడు బండి సంజయ్, ప్రచార కమిటీ చైర్మెన్ ఈటల రాజేందర్ , డా.కె. లక్ష్మణ్ కూడా రేస్‌లో ఉన్నారు. సిఎం అభ్యర్థి ఎవరనేది ఈ ముగ్గురి చుట్టే తిరుగుతోంది.

అయితే ఆ మధ్య బీసీ సామాజిక వర్గం నుంచి సిఎం అభ్యర్థిని ఎన్నుకుంటామని అమిత్ షా తో పాటు హైదరాబాద్ వేదికగా బిసీనే మా పార్టీ తరపున సిఎంగా చేస్తామంటూ ప్రధాని మోడీ తన ఎన్నిక ప్రచారంలో చెప్పడంతో ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన ఈటల రాజేందర్ సిఎం అభ్యర్థి రేస్‌లో ఉండే అవకాశాలు ఉన్నాయని చెబుతున్నారు విశ్లేషకులు. ఇకపోతే బండి సంజయ్ లేదా లక్ష్మణ్ ఇద్దరిలో ఎవరో ఒకరిని సిఎం అభ్యర్థి గా ఎన్నుకునే ఛాన్స్ ఉందట.

తమ పార్టీ అధికారంలోకి వస్తే తెలంగాణలో బీసీ ముఖ్యమంత్రి తన ప్రభుత్వానికి సారథి వహిస్తారని ఇప్పటికే బిజెపి నాయకులు చెబుతూ వస్తున్నారు. ఇప్పుడు ప్రధాని కూడా దాన్ని స్పష్టం చేశారు. కానీ ఎవరు ఆ బీసీ ముఖ్యమంత్రి అభ్యర్థి? ఈ ప్రశ్నకు బిజెపి నాయకుల వద్ద ఉన్న సమాధానం ఏమిటో మనకు తెలియదు. కేవలం ఊహాగానాల మీదే రాజకీయ విశ్లేషకులు, ఇతర పార్టీల నాయకులు ఆధారపడుతున్నారు. ముసుగులో గుద్దులాట లేకుండా ఫలానా నాయకుడు మా బీసీ ముఖ్యమంత్రి అభ్యర్థి అని స్పష్టంగా చెప్పవచ్చు. కానీ బిజెపి నాయకులు ఈ విషయంలో చాలా గోప్యాన్ని పాటిస్తున్నారు. కారణం పార్టీని రాష్ట్రమంతా బలోపేతం చేసి, అధికార బీఆర్ఎస్ పార్టీకి ఏకైక ప్రత్యర్థి పార్టీగా బిజెపిని నిర్మించిన బండి సంజయ్‌ను అధ్యక్ష పదవి నుంచి తొలగించి ఇప్పటికే చాలా అపవాదును మూటగట్టుకున్నారు. ఈ సమయంలో పార్టీని వదిలి వెళ్ళిపోతున్న కీలక నేతలను దృష్టిలో ఉంచుకొని ఈ విషయంలో అడుగు ముందుకు వేయాలని బిజెపి భావిస్తున్నట్టుగా కనిపిస్తుంది.

***విద్య వెంకట్***
***తెలంగాణ బ్యూరో***
***9391618181***

### కార్యకర్త నుండి బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి వరకు బండి సంజయ్ కుమార్




కార్పొరేటర్ నుండి ఎంపీ స్థాయి వరకు కార్యకర్త నుండి బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి స్థాయికి వెళ్లారు. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నుండి ప్రారంభమైన బండి సంజయ్ కుమార్ రాజకీయ నేపథ్యం అంచెలంచెలుగా ఎదిగి పార్లమెంట్ సభ్యులుగా కొనసాగుతూ బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి స్థాయికి ఎదిగారు. భారతీయ జనతా పార్టీకి వెన్నుముక అయినా ఆర్ఎస్ఎస్, స్వయంసేవక్ సంఘ్ తో సన్నిహిత సంబంధాలు ఉన్న బండి సంజయ్ కుమార్ కరీంనగర్ నగరపాలక సంస్థలో కార్పొరేటర్‌గా గెలుపొందిన శైలిలో రాజకీయ ప్రస్తానాన్ని కొనసాగించారు. కరీంనగర్ అసెంబ్లీ స్థానానికి పోటీ చేసి పరాజయం పాలైన పార్లమెంటు ఎన్నికల్లో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి ఎంపీగా గెలుపొందారు. అప్పటినుండి రాష్ట్ర ప్రభుత్వంపై విస్తృతంగా పోరాటం చేసిన బండి కు పార్టీ అధిష్టానం రాష్ట్ర అధ్యక్ష పదవిని కట్టబెట్టింది. బిజెపి రాష్ట్ర అధ్యక్షునిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పనితీరుపై యుద్ధం ప్రకటించి ప్రజాసంగ్రమయాత్ర పేరుతో పాదయాత్రకు శ్రీకారం చుట్టి భారతీయ జనతా పార్టీ పరిధిలోని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో విజయవంతం అయ్యారు. ఆ తదుపరి నేపథ్యంలో రాజకీయ కారణాల మధ్య బండి సంజయ్ కుమార్ ను బిజెపి అధిష్టానం జాతీయ ప్రధాన కార్యదర్శిగా నియమించింది. జాతీయ ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్న బండి సంజయ్ కుమార్ అటు పార్లమెంటులో ఇటు రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వ విధానాలను ఎండగడుతూ విశేషంగా కృషి చేస్తున్నారు. ప్రస్తుతం కరీంనగర్ శాసనసభస్థానం నుంచి పోటీ చేస్తున్న బండి సంజయ్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేసులో ఉండే అవకాశం ఉంది.

### అణగారిన వర్గాల అండగా దూసుకుపోతున్న ఈటల రాజేందర్



రాష్ట్ర వ్యాప్తంగా సింహభాగం ఓటర్ల సంఖ్య ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, నిరుపేద అణగారిన వర్గాల వారు మిగతా కులాల వారిచేత అణిచివేతకు గురవుతున్నారని, మన చేతిలో అధికారం ఉంటేనే మనం అన్ని రంగాల్లో ముందుంటామని గుర్తు చేసిన ఈటల బీజేపీ అధికారంలోకి వస్తే ఈ ప్రాంత మామిడి రైతుల మార్కెట్ సౌకర్యం కోసం తాను వెన్నంటే ఉంటానంటూ ప్రచారంలో దూసుకుపోతున్నారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ వల్లనే బీసీలకు సముచిత స్థానం గౌరవం దక్కుతుందని . తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగులకు ఉద్యోగం రాకపోగా. బీసీ బిడ్డలకు అధికారం ఇస్తే ప్రతి ఒక్కరికి నివాస గృహాలు ఏర్పాటు చేస్తామంటూ వరుస హామీలతో తన ప్రచారం ముమ్మరం చేయటంతో పాటు ప్రధానంగా సిఎం కేసీఆర్‌పై గజ్వేల్ నియోజకవర్గంలో ఢీ అంటే ఢీ అనే స్థాయిలో పోటీకి దిగటం ఇప్పుడు బిఆర్ఎస్ వర్గాలలో సైతం కలవరపాటుకు గురి చేస్తోంది. కెసిఆర్ ప్రజలకు అందుబాటులో ఉండకపోవడంతో ఈటెల దీనిని బాగా ఉపయోగించుకుంటు న్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో పేదల నుంచి భూములు లాక్కుని ప్రయివేటు వ్యక్తులకు అప్పజెప్పుతున్నారని ప్రచారం ముమ్మరం చేశారు. కేసీఆర్ ప్రభుత్వంలో వాళ్ల అడుగులకు మడుగులు ఒత్తిన వారికే సంక్షేమ పథకాలు ఇస్తున్నారన్నారు. ప్రజాస్వామ్య బద్ధంగా గజ్వేల్ ఎన్నికలు జరగాలన్నారు. బెదిరింపులు, ప్రలోభాలు, డబ్బు సంచులు ఇస్తే హుజురాబాద్‌లో జరిగిన సీనే రిపీట్ అవుతుందన్నారు. గజ్వేల్ ప్రజలు సీఎం కేసీఆర్‌ని కసితో ఓడిస్తారన్నారు. పొరపాటున సీఎం కేసీఆర్ గెలిస్తే ఒంటిపై ఉన్న బట్టలు కూడా మిగలవని వ్యాఖ్యానించారు. సర్వేకి అందని ఫలితం గజ్వేల్‌లో రాబోతుందని అంటున్నారు. దీనికి తోడు బిజెపి బిసీ సిఎం నినాదం ఎత్తుకోవటంతో ఈటల సైతం సిఎం రేసులో ఉన్నట్టు కథనాలు మీడియాలో ప్రచారం అవుతుండటంతో అందరి దృష్టి ఇప్పుడు ఈటల వైపు మరలిందనటంలో సందేహం లేదు.

### అంచెలంచెలుగా ఎదిగిన డాక్టర్ కే లక్ష్మణ్



నమ్మిన సిద్ధాంతాన్ని కట్టుబడి అంచలంచెలుగా ఎదిగిన డాక్టర్ కే లక్ష్మణ్ పార్లమెంటరీ బోర్డు సభ్యుని స్థాయికి ఎదిగారు. భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు, బిజెపి ఓబీసీ సెల్ జాతీయ కన్వీనర్ రాజ్యసభ సభ్యులు డాక్టర్ కే లక్ష్మణ్ బీసీ ముఖ్యమంత్రి రేసులో ఉన్నారు. కేంద్ర హోమ్ శాఖ మంత్రి ఆమిత్ షా సూర్యాపేట వేదికగా తెలంగాణలో అధికారంలోకి వస్తే తాము బీసీలు ముఖ్యమంత్రి చేస్తామన్న నేపథ్యంలో డాక్టర్ లక్ష్మణ్ పేరు తెరపైకి వచ్చే అవకాశం ఉంది. డాక్టర్ కే. లక్ష్మణ్ ఉన్నత విద్యనభ్యసించిన భారతీయ జనతా పార్టీలో అంచలంచెలుగా ఎదిగి శాసనసభ్యుడిగా, బిజెపి శాసనసభ పక్ష నాయకుడిగా పనిచేసిన అనుభవం ఉంది. రెండు పర్యాయాలు రాష్ట్ర బిజెపి అధ్యక్షుడిగా పని చేసిన డాక్టర్ కే లక్ష్మణ్ పార్లమెంట్ స్టాండింగ్ కమిటీ కన్వీనర్ గా ఉన్నారు. ఓబీసీ సెల్ జాతీయ కన్వీనర్ గా కొనసాగుతున్న డాక్టర్ కె లక్ష్మణ్ పలు రాష్ట్రాల్లో పర్యటిస్తూ ఓబీసీలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వానికి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. అదేవిధంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ ఇటీవల బీసీ లకు తలపెట్టిన చట్టబద్ధత కార్పొరేషన్ ఏర్పాటులో కీలక పాత్ర పోషించారని చెప్పాలి. అన్ని వర్గాలతో స్నేహంగా ఉండే డాక్టర్ కే లక్ష్మణ్ తన కప్పగించిన పదవులకు దయచేసి పార్టీకి లాయల్‌గా ఉండే పేరు సంపాదించుకున్నారు. విశేష అనుభవాన్ని గడించిన డాక్టర్ కే లక్ష్మణ్ సీఎం రేసులో ఉండే అవకాశం ఉంది.






# భయపెట్టిన టైమ్డ్ ఔట్ : క్రిస్ వోక్స్ తీరు వైరల్

పుణె : 2023 వన్డే ప్రపంచ కప్ టోర్నమెంట్‌లో భాగంగా శ్రీలంక, బంగ్లాదేశ్ మ్యాచ్‌లో జరిగిన టైమ్డ్ ఔట్ వివాదం ప్రపంచ క్రికెట్‌లో ఎంత సంచలనం రేకెత్తించిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఈ గొడవ కారణంగా క్రికెట్ వర్గాలు రెండుగా విడిపోయి మరీ వాదనలకు దిగాయి. అలాగే క్రీడాస్ఫూర్తి వ్యవహారం కూడా చర్చలోకి వచ్చింది. ఈ ఘటన ప్లేయర్లపై ఎంతగా ప్రభావం చూపించిందంటే దెబ్బకు క్రికెటర్లు హడలిపోతున్నారు. అటువంటి ఘటనే పుణె వేదికగా ఇంగ్లండ్, నెదర్లాండ్స్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో చోటు చేసుకుంది. ప్రపంచ కప్ టోర్నమెంట్‌లో భాగంగా ఇంగ్లండ్, నెదర్లాండ్స్ జట్ల మధ్య పుణె వేదికగా బుధవారం మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఇంగ్లండ్ తొలుత బ్యాటింగ్ ఎంచుకుంది. అయితే, ఇంగ్లండ్ బ్యాటింగ్ చేస్తున్న సమయంలో ఆసక్తికర ఘటన ఒకటి జరిగింది. ఏంజెలో మ్యాథ్యూస్ టైమ్డ్ ఔట్ వివాదం టాక్ ఆఫ్ ద టోర్నమెంట్ అయిన నేపథ్యంలో ఇంగ్లండ్ ప్లేయర్ క్రిస్ వోక్స్ కాస్త అప్రమత్తతతో వ్యవహరించాడు. తన హెల్మెట్ సరిగా లేదని మార్చుకొని వస్తానని అంపైర్‌ను కోరాడు. ఆ ఫోటోలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇంగ్లండ్ ఇన్నింగ్స్ సందర్భంగా 36వ ఓవర్‌లో ఆ ఘటన జరిగింది. మొయిన్ అలీ ఔటైన తరువాత క్రిస్ వోక్స్ బ్యాటింగ్‌కు వచ్చాడు. అయితే, గ్రౌండ్‌లోకి వచ్చిన తర్వాత హెల్మెట్ సరిగా లేదనే విషయాన్ని క్రిస్ వోక్స్ గుర్తించాడు. దీనితో హెల్మెట్ మార్చుకోవాలని భావించిన క్రిస్ వోక్స్‌కు ఏంజెలో మ్యాథ్యూస్ టైమ్డ్ ఔట్ విషయం గుర్తు వచ్చింది. దీనితో నెదర్లాండ్స్ క్రికెటర్లు టైమ్డ్ ఔట్ అప్పీలు చేసే వీలు లేకుండా హెల్మెట్ సరిగా లేదనే విషయాన్ని అంపైర్‌కు తెలియజేశాడు. ఆ తరువాత మరొక హెల్మెట్‌తో బరిలోకి దిగాడు. ఇదంతా కాస్త సరదాగానే జరిగినప్పటికీ టైమ్డ్ ఔట్ కారణంగా క్రికెటర్ల పరిస్థితి ఎలా మారిందనే దానికి ఉదాహరణ నిలుస్తోంది.

# ఐసీసీ ర్యాంకింగ్స్‌లో అదరగొట్టిన గిల్





- సచిన్ రికార్డు బ్రేక్
- ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్‌లో టీమిండియా హవా
- నంబర్ వన్ బ్యాటర్‌గా గిల్, బౌలర్‌గా సిరాజ్
- సచిన్ రికార్డును బ్రేక్ చేసిన శుభ్‌మన్ గిల్

దుబాయి : 2023 వన్డే ప్రపంచ కప్ టోర్నమెంట్‌లో దుమ్ము రేపుతున్న భారత క్రికెటర్లు ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్‌లోనూ అదరగొట్టేశారు. బ్యాటింగ్, బౌలింగ్ రెండు విభాగాల్లోనూ టీమిండియా ప్లేయర్లు నంబర్ వన్ స్థానానికి చేరుకున్నారు. ఐసీసీ పురుషుల వన్డే ర్యాంకింగ్స్ బ్యాటర్ల విభాగంలో టీమిండియా యువ కెరటం, ప్రిన్స్ శుభ్‌మన్ గిల్ తొలిసారిగా అగ్ర స్థానానికి చేరుకున్నాడు. హైదరాబాదీ మహ్మద్ సిరాజ్ బౌలర్లలో నంబర్ వన్ స్థానం దక్కించుకున్నాడు. పాకిస్తాన్ స్టార్ బ్యాటర్ బాబర్ ఆజమ్‌ను వెనుకకు నెడుతూ గిల్ అగ్ర స్థానానికి చేరాడు. ఈ క్రమంలోనే గిల్ అనేక కొత్త రికార్డులు నెలకొల్పాడు. వన్డే ర్యాంకింగ్స్‌లో సుమారు 950 రోజుల తరువాత బాబర్ ఆజమ్ నంబర్ వన్ స్థానం కోల్పోయాడు. 830 పాయింట్లతో గిల్ తొలి స్థానాన్ని ఆక్రమించగా, 824 పాయింట్లతో బాబర్ ఆజమ్ రెండవ స్థానంలో ఉన్నాడు. వరల్డ్ కప్ 2023 టోర్నమెంట్‌లో సెంచరీల మోత మోగిస్తున్న క్వింటన్ డికాక్ మూడవ స్థానంలో ఉండగా, కింగ్ విరాట్ కోహ్లి నాలుగవ స్థానానికి చేరుకున్నాడు. రోహిత్ శర్మ ఆరవ స్థానంలో ఉన్నాడు. ఈ క్రమంలోనే క్రికెట్ గాడ్ సచిన్ టెండూల్కర్ రికార్డును శుభ్‌మన్ గిల్ బ్రేక్ చేశాడు. ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్‌లో అతిపిన్న వయసులోనే నంబర్ వన్ స్థానానికి చేరుకున్న తొలి ఇండియన్ బ్యాటర్‌గా సచిన్ రికార్డును గిల్ అధిగమించాడు.. సచిన్ టెండూల్కర్ తన 25వ ఏట వన్డే మ్యాచ్‌లలో నంబర్ వన్ బ్యాటర్‌గా అవతరిస్తే, శుభ్‌మన్ గిల్ 24 ఏళ్లకే అగ్ర పీఠం కైవసం చేసుకుని సచిన్ రికార్డు బ్రేక్ చేశాడు. అదే విధంగా అతి తక్కువ ఇన్నింగ్స్‌లలోనే నంబర్ వన్ స్థానానికి చేరుకున్న రెండవ ఇండియన్ బ్యాటర్‌గా గిల్ రికార్డు సృష్టించాడు. టీమిండియా మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనికి వన్డేలలో నంబర్ వన్ స్థానానికి చేరుకోవడానికి 38 ఇన్నింగ్స్‌లు అవసరం కాగా, శుభ్‌మన్ గిల్‌కు 41 ఇన్నింగ్సులు అవసరమయ్యాయి. మరొక వైపు ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్‌లో నంబర్ వన్ స్థానానికి చేరిన నాలుగవ ఇండియన్ బ్యాటర్‌గా గిల్ నిలిచాడు. ఇంతకుముందు సచిన్, ఎంఎస్ ధోనీ, విరాట్ కోహ్లి వన్డే మ్యాచ్‌లలో నంబర్ వన్ స్థానానికి చేరుకున్నారు. శ్రీలంకతో జరిగిన మ్యాచ్‌కు ముందు రెండవ స్థానంలో ఉన్న శుభ్‌మన్ గిల్ ఆ మ్యాచ్‌లో సూపర్ ఇన్నింగ్స్ ఆడాడు. 92 పరుగులతో గిల్ సత్తా చాటడంతో టీమిండియా 257 పరుగుల భారీ స్కోరు సాధించింది. అనంతరం లంకను 302 పరుగుల తేడాతో చిత్తు చేసింది. ఈ ఏడాది 26 వన్డే మ్యాచ్‌లు ఆడిన గిల్ 1149 పరుగులు చేశాడు. వాటిలో ఆరు సెంచరీలు కూడా ఉన్నాయి. 2023 వన్డే ప్రపంచ కప్ టోర్నమెంట్‌లో ఇప్పటి వరకు ఆరు మ్యాచ్‌లు ఆడిన గిల్ 219 పరుగులు చేశాడు.

### నా జీవితంలో నేను చూసిన

# అత్యుత్తమ ప్రదర్శన ఇదే

**ఆఫ్ఘనిస్తాన్‌పై మ్యాక్స్‌వెల్ చరిత్రాత్మక ఇన్నింగ్స్‌పై ప్రశంసల వర్షం**



ముంబయి : తన జట్టు ఓటమి అంచున సంక్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడు అత్యద్భుత బ్యాటింగ్‌తో డబుల్ సెంచరీ సాధించి ఆఫ్ఘనిస్తాన్‌పై ఆస్ట్రేలియాను గెలిపించిన గ్లెన్ మ్యాక్స్‌వెల్‌పై ప్రశంసల జల్లు కురుస్తోంది. మాజీ దిగ్గజాలు సైతం అతని ఇన్నింగ్స్‌ను మెచ్చుకుంటున్నారు. 'నా జీవితంలో నేను చూసిన అత్యుత్తమ వన్డే ప్రదర్శన ఇదే' అని క్రికెట్ గాడ్ సచిన్ టెండూల్కర్ అభినందించాడు. తీవ్రమైన ఒత్తిడిలో మ్యాక్స్‌వెల్ నుంచి అత్యుత్తమ ప్రదర్శన వచ్చిందని 'ఎక్స్' వేదికగా టెండూల్కర్ వ్యాఖ్యానించాడు. ఆఫ్ఘనిస్తాన్ నిర్దేశించిన 292 పరుగుల లక్ష్య ఛేదనలో ఆస్ట్రేలియా 91 పరుగులకే 7 వికెట్లు కోల్పోయిన తరుణంలో మ్యాక్స్‌వెల్ అద్భుతం చేసిన విషయం విదితమే. అతను ఏకంగా 201 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. ఈ విజయంతో ఆస్ట్రేలియా సెమీఫైనల్‌కు అధికారికంగా అర్హత సాధించింది. ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ మైఖేల్ వాన్ స్పందిస్తూ, క్రికెట్ మైదానంలో అత్యుత్తమ వ్యక్తిగత ప్రదర్శనలలో అది ఒకటి అని ప్రశంసించాడు. గతంలో ఎప్పుడూ చూడని గొప్ప ఇన్నింగ్స్‌లలో ఒకటిగా నిలిచిపోతుందని, నెవర్ గివ్ అప్ సందేశానికి గొప్ప పాఠమని వాన్ వ్యాఖ్యానించాడు. అసలు నమ్మశక్యం కాని ఇన్నింగ్స్ అని మైఖేల్ వాన్ ఎక్స్ వేదికగా స్పందించాడు. ఇక ఇంగ్లండ్ క్రికెటర్ బెన్ స్టోక్స్ స్పందిస్తూ, 'మై గుడ్‌నెస్ మ్యాక్సీ' అని ఎక్స్ వేదికగా స్పందించాడు. షాక్ ఫేస్ ఎమోజీలను జోడించాడు. కాగా, వరల్డ్ కప్ మ్యాచ్‌లలో డబుల్ సెంచరీ కొట్టిన మూడవ బ్యాట్స్‌మన్‌గా మ్యాక్స్‌వెల్ రికార్డ్ సాధించాడు. అంతకు ముందు న్యూజిలాండ్ ఆటగాడు మార్టిన్ గప్టిల్, వెస్టిండీస్ దిగ్గజం క్రిస్ గేల్ డబుల్ సెంచరీలు కొట్టారు. వారిద్దరూ 2015 ఎడిషన్ టోర్నీలో ఆ ఫీట్ సాధించారు.

## వరల్డ్ కప్ ఫైనల్స్ లో ఆడే రెండు టీమ్‌లు ఇవే

- చేతన్ శర్మ
- ఇప్పటికే సెమీస్‌కు చేరిన ఇండియా, దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా
- నాలుగో సెమీఫైనలిస్ట్ న్యూజిలాండ్ కావచ్చన్న చేతన్ శర్మ
- ఇండియా - ఆస్ట్రేలియా ఫైనల్స్‌లో ఆడతాయని అంచనా



న్యూఢిల్లీ : 2023 వన్డే ప్రపంచ కప్ టోర్నమెంట్‌లో లీగ్ ఫేజ్ చివరి దశకు చేరుకుంది. సెమీ ఫైనల్స్ రేసు హీట్ పెంచుతోంది. ఇప్పటికే ఇండియా, సౌతాఫ్రికా, ఆస్ట్రేలియా సెమీస్‌కు చేరుకున్నాయి. నాలుగవ సెమీ ఫైనలిస్టు స్థానం కోసం న్యూజిలాండ్, పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్ జట్లు పోటీ పడుతున్నాయి. మరొక వైపుఈ వరల్డ్ కప్ ఫైనల్‌లో ఎవరెవరు తలపడతారనే విషయాన్ని టీమిండియా మాజీ ఆటగాడు, మాజీ చీఫ్ సెలక్టర్ చేతన్ శర్మ అంచనా వేశారు. ఈ నెల 19న అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియంలో జరిగే ఫైనల్‌లో ఇండియా - ఆస్ట్రేలియా తలపడతాయని ఆయన సూచించారు. నాలుగవ సెమీ ఫైనలిస్టుగా న్యూజిలాండ్ వచ్చే అవకాశం ఉందని చేతన్ శర్మ అంచనా వేశారు.

# గుడ్‌న్యూస్ చెప్పిన రిషభ్ పంత్

- ట్రెడ్‌మిల్‌పై నడుస్తున్న వీడియో విడుదల
- 'షార్ట్ కట్‌లు లేవు. పూర్తి హార్డ్ వర్క్' అని పంత్ వ్యాఖ్య



బెంగళూరు : గత సంవత్సరం జరిగిన ఘోర ప్రమాదంలో చావు అంచుల వరకు వెళ్లి వచ్చి మృత్యుంజయుడిగా నిలిచిన టీమిండియా వికెట్‌కీపర్ రిషభ్ పంత్ గ్రౌండ్‌లోకి రీ ఎంట్రీ ఇచ్చే దిశగా వేగంగా కోలుకుంటున్నాడు. గత డిసెంబర్ 30న కారు ప్రమాదంలో పంత్ తీవ్రంగా గాయపడ్డాడు. తరువాత అతను దాదాపు మూడు సర్జరీలు చేయించుకుని కోలుకుంటున్నాడు. వాస్తవానికి పంత్ గాయాల తీవ్రత చూస్తే కనీసం రెండు మూడు ఏళ్ల వరకు మైదానంలో దిగడేమో అనుకున్నారు. కానీ తన ఆటతోనూ అందరిని ఆశ్చర్యపరిచిన పంత్ రికవరీలోనూ అదే పంథా కొనసాగిస్తున్నాడు. ఇప్పటికే తన హెల్త్ అప్‌డేట్‌కు సంబంధించి ఎన్నో వీడియోలు పంచుకున్న పంత్ తాజాగా మరొక వీడియో పోస్టు చేశాడు. ప్రస్తుతం బెంగళూరులోని నేషనల్ క్రికెట్ అకాడమీలో శిక్షణ పొందుతున్న పంత్ ట్రైనింగ్ సెషన్‌లో కఠోరంగా సాధన చేస్తున్నాడు. ఇందుకు సంబంధించిన వీడియోను పంత్ షేర్ చేసుకున్నాడు. ఈ వీడియోలో పంత్ యాంటీ గ్రావిటీ ట్రెడ్‌మిల్‌పై సాధన చేస్తూ కనిపించాడు. దీనికి క్రేజీ క్యాప్షన్ కూడా ఇచ్చాడు. 'షార్ట్ కట్‌లు లేవు. పూర్తి హార్డ్ వర్క్' అని అతను కామెంట్ చేశాడు. పంత్ సాధన చేస్తున్న ట్రెడ్ మిల్ అంతర్జాతీయ అథ్లెట్ల పునరావాసంలో ఉపయోగిస్తారని తెలుస్తోంది. ఈ ట్రెడ్ మిల్ ధర దాదాపు రూ. 4 కోట్ల నుంచి రూ. 7 కోట్ల వరకు ఉంటుందని సమాచారం. పంత్ ట్రెడ్ మిల్‌పై నడుస్తున్న వీడియోనూ చూస్తున్న నెటిజన్లు 'త్వరగా గ్రౌండ్‌లోకి వచ్చేయ్ చాంప్' అంటూ కామెంట్లు చేస్తున్నారు. రోడ్డు ప్రమాదం కారణంగా దాదాపుగా 11 నెలల నుంచి పంత్ మైదానానికి దూరమయ్యాడు. అయితే, వచ్చే ఏడాది ప్రారంభంలో స్వదేశంలో ఇంగ్లాండ్‌తో జరిగే టెస్ట్ సిరీస్ సమయానికి అతను అందుబాటులో ఉండే అవకాశాలు కొంత మేర ఉన్నాయి. 2024 ఐపీఎల్‌లో పంత్ ఆడతాడని సమాచారం. ఇక ఐపీఎల్‌లో సత్తా చాటితే వచ్చే ఏడాది జరిగే టీ20 వరల్డ్ కప్ టోర్నమెంట్‌లో పంత్ బరిలోకి దిగే అవకాశం ఉంది.

# దిగ్గజాల ప్రదర్శన చేశాడు

- మ్యాక్స్‌వెల్ అజేయ డబుల్ సెంచరీపై వసీం అక్రమ్ ప్రశంస
- మ్యాక్స్‌వెల్ నమ్మశక్యంకాని ఇన్నింగ్స్ ఆడాడని ప్రశంసల జల్లు
- 40 ఏళ్ల క్రికెట్‌లో అలాంటి ఇన్నింగ్స్ చూడలేదని వ్యాఖ్య



లాహోర్ : ఆఫ్ఘనిస్తాన్‌పై అజేయ డబుల్ సెంచరీతో తన జట్టుకు చిరస్మరణీయ విజయాన్ని అందించిన ఆస్ట్రేలియా స్టార్ బ్యాట్స్‌మన్ గ్లెన్ మ్యాక్స్‌వెల్‌పై ప్రశంసల జల్లు కురుస్తోంది. తాజాగా పాకిస్తాన్ మాజీ దిగ్గజం వసీం అక్రమ్ స్పందించాడు. ఏమాత్రం నమ్మశక్యం కాని ఇన్నింగ్స్ అది అని అక్రమ్ వ్యాఖ్యానించాడు. వన్ మ్యాన్ షో చేశాడని, దిగ్గజాల ఆట ఆడాడని అక్రమ్ పొగిడాడు. పాకిస్తాన్ స్పోర్ట్స్ చానెల్ ఏ స్పోర్ట్స్‌తో మాట్లాడుతూ అక్రమ్ ఈ వ్యాఖ్యలు చేశాడు. ఒకే వ్యక్తి మ్యాచ్ గెలిపించడం కష్టమనే సామెత ఉందని, అది అబద్ధమని తేలిపోయిందని అతను వ్యాఖ్యానించాడు. నమ్మలేని పరిస్థితి నుంచి ఒక వ్యక్తి మ్యాచ్‌ను గెలిపించగలడని చూశామని మ్యాక్స్‌వెల్‌పై అక్రమ్ ప్రశంసల జల్లు కురిపించాడు. జట్టు సంక్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడు ఆడాలనే గొప్ప సంకల్పం ఉండాలని, ఆ పరిస్థితి ఎంత కఠినంగా ఉంటుందో దిగ్గజాలను అడిగితే తెలుస్తుందని వసీం అక్రమ్ వ్యాఖ్యానించాడు. మ్యాక్స్‌వెల్‌కు అవగాహనతో చక్కటి భాగస్వామ్యం అందించిన ఆసీస్ కెప్టెన్ పాట్ కమ్మిన్స్‌ను కూడా మెచ్చుకోవాలని అక్రమ్ అన్నాడు. 68 బంతులను ఎదుర్కొన్నాడని, మ్యాక్స్‌వెల్‌కు స్ట్రయికింగ్ ఇచ్చి సహకరించాడని అతను చెప్పాడు. తన 40 ఏళ్ల క్రికెట్‌లో అటువంటి ఇన్నింగ్స్‌ను ఎప్పుడూ చూడలేదని వసీం అక్రమ్ చెప్పాడు. కాగా మంగళవారం ముంబయి వాంఖడే స్టేడియంలో 292 పరుగుల రికార్డును ఛేదించే క్రమంలో ఆస్ట్రేలియా 91 పరుగులకు 7 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో కూరుకుపోయింది. ఈ సమయంలో బ్యాటింగ్‌కు వచ్చిన గ్లెన్ మాక్స్‌వెల్ డబుల్ సెంచరీ కొట్టి జట్టును గెలిపించిన విషయం విదితమే.

## వరల్డ్ కప్ టోర్నీలో అదరగొడుతున్న షమీ

- మాజీ భార్య హసీన్ స్పందన
- షమీ బాగా ఆడితే బాగా సంపాదిస్తాడన్న హసీన్
- అతను సంపాదిస్తే తమకు సురక్షితంగా ఉంటుందని వ్యాఖ్య
- షమీ బాగా ఆడాలని ఆకాంక్ష



న్యూఢిల్లీ : వన్డే ప్రపంచ కప్ టోర్నమెంట్‌లో టీమిండియా ఫాస్ట్ బౌలర్ మొహమ్మద్ షమీ చెలరేగిపోతున్న సంగతి విదితమే. ఈ వరల్డ్ కప్ టోర్నమెంట్ తొలి మ్యాచ్‌లలో షమీకి స్థానం దక్కలేదు. అయితే, హార్దిక్ పాండ్యా గాయపడడంతో అతని స్థానంలో షమీకి చోటు దక్కింది. ఇప్పటి వరకు నాలుగు మ్యాచ్‌లు ఆడిన షమీ 16 వికెట్లు పడగొట్టాడు. ప్రపంచ కప్ టోర్నమెంట్‌లో షమీ ప్రదర్శనపై ఆయన మాజీ భార్య హసీన్ జహాన్ స్పందించింది. ఒక హిందీ చానల్ చర్చ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నది. ఈ సందర్భంగా షమీ గురించి అభిప్రాయం చెప్పాలని అడగగా ఆమె ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. షమీ బాగా ఆడితే భారత జట్టులోనే ఉంటాడని, బాగా సంపాదిస్తాడని, అతను సంపాదిస్తే తమకు కూడా సురక్షితంగా ఉంటుందని హసీన్ వ్యాఖ్యానించింది. షమీ బాగా ఆడాలని ఆకాంక్షించింది. అభిప్రాయ భేదాల కారణంగా షమీ, హసీన్ ఇద్దరూ విడిపోయిన సంగతి విదితమే. కోర్టు ఆదేశాల ప్రకారం హసీన్‌కు షమీ ప్రతి నెల రూ. 1.3 లక్షలు భరణంగా చెల్లిస్తున్నాడు.

# ఇదేమన్నా మీ గల్లీ క్రికెట్ అనుకున్నావా?



న్యూఢిల్లీ : 2023 వన్డే ప్రపంచ కప్ టోర్నమెంట్‌లో టీమిండియా వరుస విజయాలతో దూసుకువెళుతోంది. ఆడిన అన్ని మ్యాచ్‌లలో గెలిచిన టీమిండియా సెమీస్ చేరిన తొలి జట్టుగా నిలిచింది. ఇదే సమయంలో ప్రత్యర్థి ఎవరనేది లెక్క లేకుండా ఎదురు వచ్చిన ప్రతి టీమ్‌ను చిత్తు చేస్తూ జైత్రయాత్ర సాగిస్తోంది. అయితే, టీమిండియా ఆట తీరుపై కుళ్లుతో పాకిస్తాన్ మాజీ క్రికెటర్ హసన్ రజా ఇటీవల తీవ్ర ఆరోపణలు చేశాడు. శ్రీలంకతో జరిగిన మ్యాచ్‌లో టీమిండియా బౌలర్ల అద్భుత ప్రదర్శనతో లంకేయులు 55 పరుగులకే కుప్పకూలారు. ఫలితంగా 302 పరుగుల తేడాతో పరాజయం పాలయ్యారు. ఈ మ్యాచ్‌లో టీమిండియా బౌలర్ల ప్రదర్శన చూసిన తరువాత హసన్ రజా వారి ప్రతిభను కించపరిచేలా వ్యాఖ్యలు చేశాడు. బీసీసీఐ, ఐసీసీ, థర్డ్ అంపైర్ కలసి భారత బౌలర్లకు ప్రత్యేక బంతులు ఇస్తున్నారన్న హసన్ రజా అందువల్లే టీమిండియా బౌలర్లు వికెట్లు పడగొడుతున్నారని ఆరోపించాడు. దీనిపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశాడు. హసన్ రజా ఆరోపణలను చాలా మంది మాజీ క్రికెటర్లు తప్పు పట్టారు. పాకిస్తాన్ దిగ్గజం వసీమ్ అక్రమ్ సైతం ఆ వ్యాఖ్యలను ఖండించాడు. అటువంటి వ్యాఖ్యలు చేసి పాకిస్తాన్ పరువు తీయవద్దంటూ కాస్త ఘాటుగానే మండిపడ్డాడు. అయితే, హసన్ రజా ఆరోపణలపై టీమిండియా సెన్సేషన్ మహ్మద్ షమీ తాజాగా స్పందించాడు. హసన్ రజా వ్యాఖ్యలకు కౌంటర్ అన్నట్లుగా ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేశాడు మహ్మద్ షమీ. ప్రస్తుతం ఈ పోస్టు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. 'కాస్త అయినా సిగ్గుపడండి.

## మ్యాచ్ మధ్యలో వార్నర్, రషీద్ ఖాన్ మధ్య వాగ్వాదం

- ఒకరిపైకి ఒకరు దూసుకెళ్లిన రషీద్, వార్నర్
- సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఫోటోలు
- ఐపీఎల్‌లో ఇద్దరూ ఎస్ఆర్‌హెచ్‌కు ప్రాతినిధ్యం



ముంబయి : ప్రపంచ కప్ 2023 టోర్నమెంట్‌లో భాగంగా మంగళవారం ఆఫ్ఘనిస్తాన్, ఆస్ట్రేలియా మధ్య థ్రిల్లింగ్ మ్యాచ్ జరిగింది. తొలుత ఆఫ్ఘనిస్తాన్ చేతుల్లోకి వెళ్లిపోయిన మ్యాచ్‌ను మ్యాక్స్‌వెల్ మైదానంలో విధ్వంసం సృష్టించి లాగేసుకున్నాడు. మ్యాక్సీ వన్‌మ్యాన్ షోగా మారిపోయిన ఈ మ్యాచ్‌లో ఆసీస్ ఓపెనర్ డేవిడ్ వార్నర్, ఆఫ్ఘనిస్తాన్ స్టార్ బౌలర్ రషీద్ ఖాన్ మధ్య మైదానంలో వాగ్వాదం జరిగింది. ఇంతకు ముందు సన్‌రైజర్స్ హైదరాబాద్ టీమ్‌మేట్స్ అయిన ఇద్దరూ గొడవకు దిగారు. ఇద్దరూ అరుచుకోవడంతో ఏమి జరుగుతోందోనని అభిమానులు కంగారు పడ్డారు. కానీ, ఆ తరువాత వారిద్దరూ ఎవరి దారిన వారు వెళ్లిపోవడంతో స్టేడియంలోని ప్రేక్షకులు ఊపిరి పీల్చుకున్నారు. ఇందుకు సంబంధించిన వీడియోలు, ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

# భారత్ - పాక్ సెమీఫైనల్?

- దాయాదికి కలసి వస్తున్న అదృష్టం
- వరల్డ్ కప్ సెమీస్ రేసులో పాకిస్తాన్
- చివరి బెర్త్ కోసం న్యూజిలాండ్‌తో పోటీ
- లక్ కలసి వస్తే భారత్‌తో సెమీస్‌లో తలపడే ఛాన్స్

న్యూఢిల్లీ : వరల్డ్ కప్ 2023 టోర్నమెంట్‌లో భారత్, సౌతాఫ్రికా, ఆస్ట్రేలియా జట్లు సెమీఫైనల్ బెర్త్‌లు ఖరారు చేసుకున్నాయి. ఇక మిగిలిన ఒక్క బెర్త్ కోసం న్యూజిలాండ్, పాకిస్తాన్, అఫ్ఘానిస్తాన్ పోటీలో ఉన్నాయి. ఆ మూడు జట్ల ఖాతాలో 8 చొప్పున పాయింట్లు ఉండగా, ఆ మూడు జట్లూ చివరి లీగ్ మ్యాచ్ ఆడవలసి ఉంది. దీనితో సెమీస్‌లో చోటు దక్కించుకునే నాలుగవ జట్టు ఏది అనేది ఆసక్తికరంగా మారింది. పాయింట్ల పట్టికలో అగ్ర స్థానంలో నిలిచిన జట్టు నాలుగవ స్థానంలోని జట్టుతో సెమీస్ ఆడనున్నది. ఈ నేపథ్యంలో అఫ్ఘానిస్తాన్‌పై ఆస్ట్రేలియా గెలిచిన తరువాత భారత్, పాకిస్తాన్ మధ్య సెమీఫైనల్ జరిగే అవకాశం ఉందని ఇంగ్లాండ్ మాజీ క్రికెటర్ మైకెల్ వాన్ అంచనా వేస్తున్నారు. సెమీస్ చేరే క్రమంలో ప్రకృతి తమకు సహకరిస్తుందనేలా పాకిస్తాన్ ఫ్యాన్స్ 'ఖుద్రత్ కా నిజామ్' అనే పదాన్ని సోషల్ మీడియాలో ట్రెండ్ చేస్తున్నారు. అక్టోబర్ 29న జరిగిన ఇండియా, ఇంగ్లాండ్ మ్యాచ్ నుంచి ఇప్పటి వరకు జరిగిన ప్రతి మ్యాచ్ కూడా పాకిస్తాన్ సెమీస్ దిశగా ముందడుగు వేయడానికి ఉపయోగపడేలా ఉండగం గమనార్హం. 2022 టీ20 వరల్డ్ కప్ టోర్నమెంట్‌లో జింబాబ్వే చేతిలో ఓడిన తరువాత ఇలాగే అనూహ్య రీతిలో సెమీస్ చేరిన పాక్ అటు పిమ్మట ఫైనల్‌కు చేరిన సంగతి విదితమే.

**పాక్ సెమీస్ చేరాలంటే ?**

పాకిస్తాన్ సెమీఫైనల్ చేరాలంటే, ఈ నెల 11న జరిగే మ్యాచ్‌లో ఇంగ్లాండ్‌పై బాబర్ సేన ఘన విజయం సాధించాలి. అయితే, అంతకు ముందే గురువారం జరిగే మ్యాచ్‌లో న్యూజిలాండ్‌ను శ్రీలంక ఓడించాలి. అప్పుడు పది పాయింట్లతో పాక్ సెమీస్ చేరుతుంది. ఒకవేళ శ్రీలంకను కివీస్ ఓడిస్తే మాత్రం పాక్ సెమీఫైనల్ అవకాశాలు క్లిష్టం అవుతాయి. శ్రీలంకపై న్యూజిలాండ్ ఒక్క పరుగు తేడాతో గెలిస్తే ఇంగ్లాండ్‌పై పాక్ 130 పరుగుల తేడాతో గెలవాలి. న్యూజిలాండ్ గెలుపు మార్జిన్ ఎంత పెరిగితే పాక్ గెలవవలసిన మార్జిన్ కూడా పెరుగుతుంది. లేకపోతే పాకిస్తాన్ కంటే మెరుగైన రన్‌రేట్ ఉన్న న్యూజిలాండ్ సెమీస్ చివరి బెర్త్‌ను ఖరారు చేసుకుంటుంది. ఇక్కడ న్యూజిలాండ్ బ్యాడ్ లక్ ఏమిటంటే, గురువారం బెంగళూరులో వర్షం పడే అవకాశం ఉండడం. వర్షం కారణంగా ఇదే వేదికపై పాక్‌తో జరిగిన మ్యాచ్‌లో 401 పరుగులు చేసినప్పటికీ కివీస్ ఓడిన సంగతి విదితమే.

**అఫ్ఘానిస్తాన్**

ఇక అఫ్ఘానిస్తాన్‌కు కూడా సెమీస్ చేరే అవకాశాలు ఉన్నాయి. ఆసీస్, సౌతాఫ్రికాపై గెలిస్తే అఫ్ఘానిస్తాన్ ఎటువంటి సమీకరణలతోను సంబంధం లేకుండా 12 పాయింట్లతో ఆ జట్టు సెమీస్ చేరేది. కానీ ఆస్ట్రేలియాపై గెలిచే స్థితిలో ఉండి కూడా ఓడడం అఫ్ఘాన్‌కు ప్రతికూలం కానున్నది. గురువారం



(10న) జరిగే మ్యాచ్‌లో సౌతాఫ్రికాపై అఫ్ఘాన్ గెలవడంతో పాటు న్యూజిలాండ్, పాకిస్తాన్ తమ చివరి మ్యాచ్‌లలో ఓడిపోవాలి. అప్పుడే అఫ్ఘానిస్తాన్ తదుపరి దశకు అర్హత సాధిస్తుంది. లేకపోతే టోర్నీ నుంచి నిష్క్రమిస్తుంది.

**న్యూజిలాండ్‌ను వెంటాడుతున్న బ్యాడ్ లక్**

ఈ వరల్డ్ కప్ టోర్నమెంట్‌లో వరుసగా నాలుగు విజయాలు సాధించి, మంచి ఊపు మీద కనిపించిన న్యూజిలాండ్ జట్టు భారత్ చేతిలో ఓడిన తరువాత వరుసగా నాలుగు మ్యాచ్‌లలో ఓడడంతో సెమీస్ చేరేందుకు శ్రమిస్తోంది. ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్‌లో 389 పరుగుల లక్ష్య ఛేధనలో ఐదు పరుగుల తేడాతో న్యూజిలాండ్ ఓడింది. తరువాత సౌతాఫ్రికా చేతిలో ఘోరంగా ఓడింది. ఎలా అయినా సెమీస్ చేరాలనే లక్ష్యంతో పాకిస్తాన్‌తో జరిగిన మ్యాచ్‌లో కివీస్ 401 పరుగుల భారీ స్కోరు చేసింది. కానీ వర్షం కారణంగా డక్‌వర్త్ లూయిస్ విధానంలో ఆ జట్టుకు ప్రతికూల ఫలితం వచ్చింది. ఫకర్ జమాన్ మెరుపు సెంచరీ బాదడంతో. 25.3 ఓవర్లలో ఒక్క వికెట్ నష్టానికి 200 పరుగులు చేసిన పాక్‌ను విజేతగా ప్రకటించారు. పాక్‌పై గెలిచి ఉండి ఉంటే కివీస్ పరిస్థితి మెరుగ్గా ఉండేది.

# బాలయ్య 109 చిత్రీకరణ ప్రారంభం

నటసింహం నందమూరి బాలకృష్ణ తన అద్భుతమైన 46 ఏళ్ళ సినీ ప్రయాణంలో యాక్షన్ ఎంటర్‌టైనర్లు మరియు భారీ బ్లాక్‌బస్టర్ విజయాలకు పర్యాయపదంగా మారారు. తనదైన విలక్షణ శైలితో ఎన్నో గుర్తుండిపోయే అత్యంత శక్తివంతమైన పాత్రలకు ప్రాణం పోశారు. నందమూరి బాలకృష్ణ తెరపై గర్జించినప్పుడల్లా, చిరకాలం నిలిచిపోయే బాక్సాఫీస్ రికార్డులు ఆయన సొంతమయ్యాయి. ఇప్పుడు బాలకృష్ణ, బ్లాక్ బస్టర్ డైరెక్టర్ బాబీ కొల్లి దర్శకత్వంలో మరో భారీ యాక్షన్ చిత్రంతో రాబోతున్నారు.

ఇటీవల సంవత్సరాలలో తెలుగు సినీ పరిశ్రమలో వరుస సినిమాలు నిర్మిస్తూ, దూసుకుపోతున్న విజయవంతమైన నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్మెంట్స్ ఈ యాక్షన్ చిత్రాన్ని భారీ స్థాయిలో నిర్మించాలని నిర్ణయించుకుంది. బాబీ కొల్లి తన అద్భుతమైన విజువల్స్ మరియు ప్రధాన నటుల గొప్ప ప్రదర్శనకు ప్రసిద్ధి చెందారు. ఇప్పుడు నందమూరి బాలకృష్ణతో రక్త పాతానికి హామీ ఇస్తున్నారు. ఎన్‌బికె109 చిత్రీకరణ నుంచి ప్రారంభ మైనట్లు తెలుపుతూ మేకర్స్ ఒక పోస్టర్ను వదిలారు. ఆ పోస్టర్ ఎంతో సజనాత్మకంగా ఉంది. పదునైన గొడ్డలి, ఆంజనేయ స్వామి తాయెత్తును పోస్టర్‌లో చూడవచ్చు. ఇక గొడ్డలిపై ఉంచిన కళ్ళద్దాలలో అసురులపై నరసింహ స్వామి ఉగ్రరూపం చూపుతున్న ప్రతిబింబాన్ని గమనించవచ్చు.




# జపాన్ టచ్చింగ్ సాంగ్

హీరో కార్తి తన 25వ చిత్రం జపాన్ తో ప్రేక్షకులని అలరించేందుకు సిద్ధంగా వున్నారు. జోకర్ ఫేమ్ రాజు మురుగన్ దర్శకత్వం వహించిన ఈ హీస్ట్ థ్రిల్లర్ ని డ్రీమ్ వారియర్ పిక్చర్స్ పతాకంపై ఎస్ ఆర్ ప్రకాష్ బాబు, ఎస్ ఆర్ ప్రభు నిర్మించారు. ఇప్పటికే విడుదలైన ఈ చిత్ర టీజర్, ట్రైలర్ కు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. జివి ప్రకాష్ కుమార్ జపాన్ కోసం చార్ట్ బస్టర్ ఆల్బమ్ ని కంపోజ్ చేశారు. ఇప్పటికే విడుదలైన పాటలకు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. తాజాగా మేకర్స్ ఈ చిత్రం నుంచి టచ్చింగ్ టచ్చింగ్ పూర్తి వీడియో సాంగ్ ని విడుదల చేశారు మేకర్స్. జీవీ ప్రకాష్ కుమార్ కంపోజ్ చేసిన ఈ పెప్పీ అండ్ క్యాచి మ్యాసీ నెంబర్ ని ఇంద్రావతి చౌహాన్ కలిసి స్వయంగా కార్తి ఆలపించారు. కార్తి వాయిస్ ఈ పాటకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అలాగే భాస్కరభట్ల అందించిన లిరిక్స్ మాస్ అప్పీలింగ్ గా వున్నాయి. ఈ పాటలో కార్తి, అను ఇమ్మాన్యుయేల్ కెమిస్ట్రీ ఫ్యాషనేటింగ్ అండ్ కలర్ ఫుల్‌గా వుంది. కార్తి, అను ఇమ్మాన్యుయేల్ డ్యాన్స్ మూమెంట్స్ మెస్మరైజ్ చేశాయి. విజువల్స్ చాలా ఎట్రాక్టివ్ గా వున్నాయి. ముఖ్యంగా కార్తి జపాన్ గెటప్, మ్యానరిజం ఎక్స్ ట్రార్డినరీ గా వుంది.



# అలా నిన్ను చేరి విజయవంతం చేయాలి



దినేష్ తేజ్, హెబ్బా పటేల్, పాయల్ రాధాకృష్ణలు ప్రధాన పాత్రల్లో తెరకెక్కించిన ఫీల్ గుడ్ ప్రేమ కథా చిత్రం అలా నిన్ను చేరి. ఈ మూవీని విజన్ మూవీ మేకర్స్ బ్యానర్పై కొమ్మాలపాటి శ్రీధర్ సమర్పిస్తున్నారు. అన్ని రకాల అంశాలను జోడించి ఈ మూవీని మారేష్ శివన్ తెరకెక్కించగా కొమ్మాలపాటి సాయి సుధాకర్ నిర్మించారు. ఆస్కార్ గ్రహీత చంద్రబోస్ పాటలు రాయగా.. సుభాష్ ఆనంద్ సంగీతాన్ని అందించారు. కోటగిరి వెంకటేశ్వరరావు ఎడిటింగ్ బాధ్యతలు చేపట్టారు. ఈ చిత్రానికి ఆంధ్రూ కెమెరామెన్.. కింగ్ సోలమన్, రామ కిషన్ యాక్షన్ కొరయోగ్రాఫర్స్. నవంబర్ 10న ఈ చిత్రం విడుదల కాబో తోంది. ఈ క్రమంలో ప్రీ రిలీజ్ ఈవెంట్ను నిర్వహించారు. ఈ వేడుకకు సాయి రాజేష్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. సాయి రాజేష్ మాట్లాడుతూ.. సాయి సుధాకర్, శ్రీధర్ వంటి నిర్మాత దొరకడం డైరెక్టర్ మారేష్ అదృష్టం. మొదటి సినిమాకే ఇంత మంచి టీం దొరికింది. దినేష్ చాలా మంచి వ్యక్తి. మంచి నటుడు. అతనికి సరైన బ్రేక్ రావాలి. బేబితో మా జీవితాలు మారిపోయాయి. ఈ చిత్రంతో దినేష్ లైఫ్ మారిపోవాలి. పాయల్‌గారు తెలుగు చక్కగా మాట్లాడుతున్నారు. ఆర్జీవీకి శ్రీదేవి ఎలానో నేను హెబ్బా పటేల్కు పెద్ద ఫ్యాన్ని. ఈ మూవీ టీజర్, ట్రైలర్, మ్యూజిక్ అందరినీ ఆకట్టుకున్నాయి. నవంబర్ 10న ఈ చిత్రం రాబోతోంది. అందరూ చూసి సక్సెస్ చేయండి అని అన్నారు. నిర్మాత కొమ్మాలపాటి సాయి సుధాకర్ మాట్లాడుతూ.. ప్రీ రిలీజ్ ఈవెంట్కు ముఖ్య అతిథిగా విచ్చేసిన సాయి రాజేష్ గారికి థాంక్స్. అలా నిన్ను చేరి సినిమాకు పని చేసిన ప్రతీ ఒక్కరికీ ఆల్ ది బెస్ట్. మా నాన్న గారే ఈ కథను ఎంచుకున్నారు. ఆ తరువాత నేను కూడా కథలోకి ఇన్వాల్వ్ అయ్యాను. ప్రతీ ఒక్కరికీ కనెక్ట్ అయ్యే కథ అని అన్నారు.

# కాళోజీ బయోపిక్ పాట విడుదల



జైనీ క్రియేషన్స్ పతాకంపై మూలవిరాట్, పద్మ,రాజ్ కుమార్, స్వప్న నటీనటులుగా అమ్మ నీకు వందనం, క్యాంపస్ అంపశయ్య', ప్రణయ వీధుల్లో', వంటి ప్రయోజనాత్మక ' సినిమాలు తీసిన ప్రభాకర్ జైనీ దర్శకత్వంలో శ్రీమతి విజయలక్ష్మి జైనీ నిర్మించిన చిత్రం 'ప్రజాకవి కాళోజీ' బయోపిక్!. సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకొని విడుదలకు సిద్దమైన సందర్భంగా ఈ చిత్రంలోని అలుపెరుగని అవిశ్రాంత కలం యోధుడా! అను పాటను ప్రముఖ నిర్మాత డి.సురేష్ బాబు ఆవిష్కరించారు. అనంతరం... డి.సురేష్ బాబు మాట్లాడుతూ... తెలంగాణ ఉద్యమ కారుడు ప్రజా కవి కాళోజీ పై చిత్రీకరించిన అలుపెరుగని అవిశ్రాంత కలం యోధుడా! పాట చాలా బాగుంది. ఇలాంటి వీరుల కథను సెలెక్ట్ చేసుకోని తీసిన శ్రీమతి విజయలక్ష్మి జైనీ కు, దర్శకుడు ప్రభాకర్ జైనీ కు,మంచి పాటలు అందించిన బిక్కి కృష్ణ కు టోటల్ టీం కు అల్ ద బెస్ట్. త్వరలో ప్రేక్షకుల ముందుకు వస్తున్న ఈ సినిమా బిగ్ హిట్ అవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు. చిత్ర దర్శకుడు ప్రభాకర్ జైనీ మాట్లాడుతూ.. మేము అడిగిన వెంటనే మా ప్రజా కవి కాళోజీ బయోపిక్ సినిమాలోని పాటను విడుదల చేసిన సురేష్ బాబు గారికి మా యూనిట్ తరువున ధన్యవాదములు తెలువుతున్నాము అన్నారు.

# కెప్టెన్ మిల్లర్ 2024 సంక్రాంతికి విడుదల

ధనుష్, అరుణ్ మాథేశ్వరన్, టి.జి. త్యాగరాజన్, సత్యజ్యోతి ఫిల్మ్స్ మోస్ట్ అవైటెడ్ పాన్ ఇండియా మూవీ నేషనల్ అవార్డ్ విన్నర్, సూపర్ స్టార్ ధనుష్ హై-బడ్జెట్ పీరియడ్ ఫిల్మ్ 'కెప్టెన్ మిల్లర్'. అరుణ్ మాథేశ్వరన్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం ధనుష్ కెరీర్ లోనే అత్యంత భారీ బడ్జెట్ చిత్రం. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా టీజర్ నేషనల్ వైడ్‌గా ట్రెండ్ అయ్యింది. ప్రేక్షకులు ఎంతగానో ఎదురు చూస్తున్న ఈ పాన్ ఇండియా చిత్రాన్ని 2024 సంక్రాంతికి విడుదల చేస్తున్నట్లు మేకర్స్ తాజాగా అనౌన్స్ చేశారు. అనౌన్స్‌మెంట్ పోస్టర్ లో గుబురు గడ్డం, మ్యాసీ హెయిర్, షేడ్స్ తో టెర్రిఫిక్ గా కనిపించారు ధనుష్. 1930-40 బ్యాక్ డ్రాఫ్ లో హ్యాజ్ బడ్జెట్ తో ఈ చిత్రం రూపొందుతోంది



డాక్టర్ శివ రాజ్ కుమార్, సందీప్ కిషన్ పవర్ ఫుల్ రోల్స్ లో నటిస్తున్న ఈ పీరియడ్ ఫిల్మ్ లో ప్రియాంకా అరుళ్ మోహన్ కథానాయిగా నటిస్తోంది. టి.జి. త్యాగరాజన్ సత్యజ్యోతి ఫిల్మ్స్, సెంథిల్ త్యాగరాజన్, అర్జున్ త్యాగరాజన్ నిర్మిస్తున్నారు. జి. శరవణన్, సాయి సిద్ధార్థ్ సహ నిర్మాతలు. ఈ చిత్రం ప్రముఖ సాంకేతిక నిపుణులు పని చేస్తున్నారు. స్టార్ కంపోజర్ జివి ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రానికి, సిద్ధార్థ నుని డీవోపీ గా పని చేస్తున్నారు.

# న్యూజిలాండ్‌లో కన్నప్ప చిత్రీకరణ

డైనమిక్ స్టార్ విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ కన్నప్ప షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుగుతోంది. న్యూజిలాండ్లోని అందమైన లొకేషన్లలో ఈ మూవీ షూటింగ్ జరుగుతోంది. ఈ మూవీ షూటింగ్ 80 శాతం న్యూజిలాండ్లోనే జరగనుంది. అక్కడి ప్రకృతి, వాతావరణం, అందమైన ప్రదేశాలను



అద్భుతంగా చూపించబోతున్నారు. ఇలాంటి భారీ చిత్రానికి న్యూజిలాండ్ వాతావరణం సరిగ్గా సెట్ అవుతుంది. లార్డ్ ఆఫ్ ది రింగ్స్ వంటి చిత్రాలను ఇక్కడే షూట్ చేశారు. ప్రేక్షకులకు మరిచిపోలేని అనుభూతిని ఇచ్చేందుకు కన్నప్ప టీం ప్రయత్నిస్తోంది. దేవుడు సృష్టిలో న్యూజిలాండ్ అనేది అందమైన పెయింటింగ్ లాంటిది.. కన్నప్ప సినిమాకు న్యూజిలాండ్ అనేది పర్ఫెక్ట్ లొకేషన్. సినిమాలోని యాక్షన్ సీక్వెన్స్, కన్నప్పలోని ఎమోషన్ను న్యూజిలాండ్లోని లొకేషన్లు ఇంకా ఎలివేట్ చేస్తాయి అని మంచు విష్ణు తెలిపారు. ఈ మూవీని శ్రీకాళహస్తి గుడిలో ప్రారంభించారు. అక్కడే కన్నప్ప తన రెండు కళ్లను ఆ శివుడికి అర్పించేందుకు సిద్దపడతారు. న్యూజిలాండ్లోని ప్రకృతి దృశ్యాలను, అత్యాధునిక సినిమాటిక్ టెక్నాలజీని ఉపయోగించుకుని ఈ కన్నప్ప సినిమాతో ప్రేక్షకులపై శాశ్వత ప్రభావాన్ని చూపే దృశ్యకావ్యంగా రూపొందించాలని మంచు విష్ణు భావిస్తున్నారు.

# కాలింగ్ సహస్రతో థియేటర్స్‌లో సందడి



బుల్లి తెర ప్రేక్షకులను అలరించి తిరుగులేని ఇమేజ్ను సంపాదించుకున్న సుడిగాలి సుధీర్ ఇప్పుడు సిల్వర్ స్క్రీన్పై కూడా ఆడియెన్స్ను మెప్పిస్తున్నారు. గాలోడు చిత్రంతో బ్లాక్ బస్టర్ సాధించిన సుధీర్ కథానాయకుడిగా నటించిన తాజా చిత్రం కాలింగ్ సహస్ర. షాడో మీడియా ప్రొడక్షన్స్, రాధా ఆర్ట్స్ పతాకాలపై అరుణ్ విక్కిరాలా దర్శకత్వంలో విజేష్ తయాల్, చిరంజీవి పమిడి, వెంకటేశ్వర్లు కాటూరి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. సుధీర్ సరసన డాలీషా హీరోయిన్గా నటిస్తోంది. టీవీ షోస్లో నవ్వించిన సుధీర్ , గాలోడు చిత్రంలో మాస్ హీరోగా ఆకట్టుకున్నారు. అయితే ఈసారి మరో డిఫరెంట్ అటెంప్ట్ చేస్తున్నారు. తాజాగా ఈ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలను పూర్తి చేసుకుంది. మంగళవారం ఈ సినిమా నుంచి కనుల నీరు రాలదే. అనే లిరికల్ సాంగ్ను మేకర్స్ విడుదల చేశారు. ఈ సందర్భంగా...

నిర్మాత వెంకటేశ్వర్లు కాటూరి మాట్లాడుతూ సినిమాను సక్సెస్ఫుల్గా పూర్తి చేశాం. మాకు బిజినెస్లో సపోర్ట్ నిలుస్తున్నందుకు బెక్కం వేణుగోపాల్గారికి, రామచంద్రగారికి థాంక్స్. సుధీర్గారి అభిమానుల కారణంగా మూవీ నుంచి రెండో పాటను కూడా గ్రాండ్గా రిలీజ్ చేశాం. తప్పకుండా పాట, సినిమా అందరికీ నచ్చుతుందని భావిస్తున్నాం.

# 12 యాక్షన్ సీక్వెన్స్‌లతో టైగర్3



బాలీవుడ్ సూపర్ స్టార్ సల్మాన్ ఖాన్, కత్రినా కైఫ్ హీరో హీరోయిన్లుగా ప్రముఖ నిర్మాణ సంస్థ యష్ రాజ్ ఫిలిమ్స్ బ్యానర్పై ఆదిత్య చోప్రా నిర్మిస్తోన్న భారీ చిత్రం టైగర్ 3. మనీష్ శర్మ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ చిత్రం అత్యధిక యాక్షన్ సీక్వెన్సులున్న చిత్రంగా సరికొత్త రికార్డు క్రియేట్ చేసింది.

ఈ సందర్భంగా చిత్ర దర్శకుడు మనీష్ శర్మ మాట్లాడుతూ టైగర్ 3లో ఇండియన్ సిల్వర్ స్క్రీన్ బిగ్గెస్ట్ యాక్షన్ పెయిర్ టైగర్ పాత్రలో సల్మాన్ ఖాన్, జోయా పాత్రలో కత్రినా కైఫ్ నటించారు. ఇది వారిద్దరి కథ. వారిద్దరూ కలిసినప్పుడు సంఘర్షణ ఉంటూనే వస్తుంది. వారి మధ్య బంధం పెరిగే కొద్ది ఈ సంఘర్షణ పెరిగిందే కానీ తగ్గలేదు. టైగర్ 3లో ఈ సంఘర్షణ ఇంకా బలంగా కనిపించనుంది. అందుకు తగినట్లు యాక్షన్ సన్నివేశాలు మెప్పించనున్నాయి. హాలీవుడ్ యాక్షన్ సినిమాలకు ధీటుగా టైగర్ 3లో సన్నివేశాలు మెప్పించనున్నాయి. సినిమాలో సల్మాన్, కత్రినా పాత్రలు ఎదుర్కొనే సమస్యల్లో ఉండే తీవ్రత వల్ల సినిమా చాలా వేగవంతంగా సాగుతుంది. ఈ మూవీలో 12 అద్భుతమైన యాక్షన్ సన్నివేశాలున్నాయి. ఇవి ప్రేక్షకులు సీట్ ఎడ్జ్లో కూర్చొనిపెట్టి చూసేలా చేస్తాయి. ఇక అద్భుతమైన క్లైమాక్స్ ఉంటుంది. టైగర్, జోయా ఫ్యాన్స్కైతే ఇదొక ట్రీట్లా ఉంటుంది. ఐమ్యాక్స్లో ఈ యాక్షన్ సీన్స్ అబ్బురపరుస్తాయి అన్నారు.

యష్ రాజ్ ఫిలిమ్స్ స్పై యూనివర్స్లో భాగంగా రూపొందుతోన్న టైగర్ 3.. నవంబర్ 12న ప్రపంచ వ్యాప్తంగా హిందీ, తెలుగు, తమిళ భాషల్లో గ్రాండ్ రిలీజ్ అవుతుంది.

# అందాల చిచ్చుబుడ్డి



అతిలోక సుందరి శ్రీదేవి నట వారసురాలిగా జాన్వీ కపూర్ ఇండస్ట్రీలో అడుగు పెట్టిన విషయం తెల్సిందే. తల్లికి తగ్గ కూతురు అనిపించుకునేందుకు జాన్వీ కపూర్ చాలానే ప్రయత్నాలు చేస్తోంది. హీరోయిన్ గా బాలీవుడ్ లో ఇప్పటికే చాలా సినిమాల్లో నటించింది. కానీ ఒక్క సినిమాతో కూడా కమర్షియల్ గా హిట్ ను సొంతం చేసుకోలేదు. వెబ్ సిరీస్ లతో కూడా ఈమె మెప్పించలేక పోయింది. అక్కడ ఎన్ని ఫ్లాప్స్ పడ్డా కూడా జాన్వీ కపూర్ కి ఇక్కడ శ్రీదేవి కూతురు అవ్వడం వల్ల మంచి క్రేజ్ ఉంది. అందుకే ఏకంగా ఎన్టీఆర్ తో కొరటాల శివ దర్శకత్వంలో క్రేజీ మూవీ 'దేవర' లో నటించే అవకాశం దక్కించుకుంది. జాన్వీ కపూర్ కి దేవర తో మొదటి కమర్షియల్ బ్రేక్ దక్కబోతుంది అంటూ శ్రీదేవి అభిమానులతో పాటు అంతా కూడా బలంగా నమ్ముతున్నారు. సినిమాల విషయం పక్కన పెడితే సోషల్ మీడియాలో జాన్వీ కపూర్ లేడీ సూపర్ స్టార్ అనడంలో సందేహం లేదు. ఆమె సినిమాల్లో హిట్ లేకున్నా కూడా కేవలం సోషల్ మీడియా హాట్ ఫోటోల కారణంగానే ఈ రేంజ్ లో గుర్తింపు, క్రేజ్ ను సొంతం చేసుకుంది. తాజాగా మరోసారి ఈఅమ్మడు సోషల్ మీడియాలో హాట్ అందాల షో తో వైరల్ అయ్యింది. ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్ అయిన మనీష్ మల్హోత్రా ఇచ్చిన దీపావళి పార్టీ లో ఎంతో మంది బాలీవుడ్ స్టార్స్ తో పాటు పాన్ ఇండియా సెలబ్రిటీ లు పాల్గొన్నారు. ఆ దీపావళి పార్టీ లో ముద్దుగుమ్మ జాన్వీ కపూర్ కూడా పాల్గొంది. ఈ ఔట్ ఫిట్ లో అందాల ఆరబోత చేస్తూ కవ్విస్తూ అందరి దృష్టిని ఆకర్షించింది. ఇలాంటి పార్టీలకు సాధారణంగానే హాట్ బ్యూటీ లు హాట్ షో లు చేస్తూ ఔట్ ఫిట్ లో సందడి చేస్తూ ఉంటారు. అందుకు తగ్గట్లుగానే దీపావళి చిచ్చుబుడ్డి మాదిరిగా జాన్వీ కపూర్ హాట్ హాట్ లుక్ లో కనిపించి సందడి చేసింది. జాన్వీ కపూర్ ఈ హాట్ ఫోటోలతో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.